RNI.No.TELTEL/2013/52694

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam




# ఉదయం




Simultaneously published from Adilabad, Hyderabad, Khammam, Karimnagar,Guntur & Warangal

సంపుటి : 12 | సంచిక : 307 | ఆదిలాబాద్ | శుక్రవారం, మే 02, 2025 | VOODAYAM Telugu Daily | వెల : రూ. 3.00 | పేజీలు : 12



# తొందర పడకండి.. సమ్మెలోకి వెళ్లకండి...

- మీతో చర్చించటానికి మేం రెడీ
- ఆర్టీసీ కార్మికులకు సీఎం రేవంత్ విజ్ఞప్తి
- రవీంద్రభారతిలో మేడే వేడుకల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి

హైదరాబాద్ : ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. అందువల్ల తొందరపడి సమ్మెలోకి వెళ్లొద్దని ఆయన వారికి విజ్ఞప్తి చేశారు. కార్మికుల సమస్యలపై చర్చించటానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రూ.8.15 లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి నెట్టారని, ఆ డబ్బంతా ఎక్కడకి పోయిందో కూడా తెలియడం లేదని సీఎం రేవంత్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జరిగిన మే డే వేడుకల్లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు చెల్లించడానికే తమ ప్రభుత్వం కొత్తగా రూ.1.58 లక్షల కోట్లు రుణం తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణ పాటించకుండా విచ్చలవిడిగా అప్పులు చేసిందని ఆరోపించారు. సుమారు లక్ష కోట్ల రూపాయలకు పైగా ఖర్చు చేసి నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లకే కూలిపోయిందని, ఇది గత ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చాక ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు గ్యాస్ సిలిండర్‌ను రూ.500కే అందిస్తున్నామని, తొలి ఏడాదిలోనే 60 వేల ప్రభుత్వ ఉ ద్యోగాలు భర్తీ చేశామని రేవంత్ రెడ్డి మరో సారి గుర్తు చేశారు.

# కులగణనకు తెలంగాణ మోడల్‌ను తీసుకోండి

- అన్ని రాష్ట్రాలకూ నిపుణుల కమిటీని పంపండి
- కేంద్రానికి సీఎం రేవంత్ విజ్ఞప్తి

హైదరాబాద్ : జన గణనలో కులగణన చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడం అభినందనీయమని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కులగణన కోరుతూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వేల కిలోమీటర్లు పాదయాత్ర చేశారని గుర్తుచేశారు. ఈ విషయంలో మొదటిగా ఆయనకు అభినందనలు చెప్పాలన్నారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రేవంత్‌రెడ్డి మాట్లాడారు. "కులగణనపై నిర్ణయం తీసుకున్న కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు. ఈ విషయంలో దేశానికి మార్గదర్శకంగా నిలిచాం. దేశంలో అనేక పార్టీలు కులగణన కోరుతున్నాయి. దీనిపై ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ధర్నా చేపట్టాం. కులగణన విషయంలో కేంద్రమంత్రుల కమిటీ ఏర్పాటు చేయాలి. అందులో కేంద్రమంత్రులు, సీనియర్ అధికారులను నియమించాలి. తెలంగాణలో బీసీలుగా ఉన్న బోయలు.. కర్ణాటకలో మరో వర్గంలో ఉన్నారు. రాష్ట్రంలో 8వేల పేజీల్లో 57 ప్రశ్నల ద్వారా మేం వివరాలు సేకరించాం.

కులగణన విషయంలో తెలంగాణ అనుభవం కేంద్రానికి ఉపయోగపడుతుంది. ఎన్యుమరేటర్ నుంచి సీఎస్ వరకు పలుమార్లు సమీక్ష



నిర్వహించాం. అనేక సలహాలు, సూచనలు వచ్చాయి. టోల్‌ఫ్రీ నంబర్ ఇవ్వడంతో పాటు ఆన్‌లైన్‌లో నమోదుకు అవకాశం కల్పించాం. రాజకీయ పార్టీల ప్రమేయం లేకుండా కులగణన చేపట్టాం. తెలంగాణ మోడల్ తీసుకోవాలని కేంద్రానికి విజ్ఞప్తి చేస్తున్నాం. అన్ని రాష్ట్రాలకు నిపుణుల కమిటీని పంపాలి. ప్రతి రాష్ట్రంతో మాట్లాడి ఆయా ప్రభుత్వాల సూచనలు తీసుకోవాలి. ఈ విషయంలో కేంద్రం, రాష్ట్రాలు కలిసి పనిచేయాలి. స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించాలి. కులగణన పూర్తయ్యాక ఏం చేస్తారో స్పష్టంగా చెప్పాలి" అని కేంద్ర ప్రభుత్వానికి రేవంత్ సూచించారు.

# సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యాలయం ఎంబీ భవన్ వద్ద మేడే వేడుకలు

హైదరాబాద్ : మేడే స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను నిర్మిస్తామని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ పిలుపునిచ్చారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం జనగణనతోపాటు కులగణనను చేపడతామంటూ ప్రకటించిందనీ, దానికి నిర్దిష్ట కాలపరిమితిని విధించాలని డిమాండ్ చేశారు. గురువారం హైదరాబాద్‌లోని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యాలయం ఎంబీ భవన్‌లో మేడే వేడుకలను నిర్వహించారు.




అరుణపతాకాన్ని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ ఆవిష్కరించారు. 'మేడే వర్ధిల్లాలి, ఎర్రజెండా వర్ధిల్లాలి, వర్ధిల్లాలి కార్మికవర్గ పోరాటాలు, ప్రపంచ కార్మికులారా ఏకంకండి'అని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు ఎనిమిది గంటల పనివిధానం కోసం కార్మికులు పోరాడితే కేంద్రంలోని మోడీ ప్రభుత్వం 12 గంటల పనివిధానాన్ని అమలు చేస్తున్నదని విమర్శించారు. కనీస వేతనాలు అమలు కావడం లేదన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాస్తున్నదని చెప్పారు. సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేసే హక్కు లేకుండా లేబర్ కోడ్‌లను తెస్తున్నదని అన్నారు. పెట్టుబడిదారులు దోపిడీ చేసేందుకు అనుకూలంగా చట్టాలను తెస్తున్నదని విమర్శించారు. రైతాంగం కనీస మద్దతు ధర కోసం ఉద్యమిస్తే భూమి నుంచి వారిని దూరం చేసి కార్పొరేట్లకు అప్పగించే కుట్ర చేస్తున్నదని చెప్పారు. రైతులు అప్పులపాల్కె ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక లక్షకుపైగా రైతులు ఆత్మహత్య చేసుకున్నారని వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కూలీల ఉపాధి హామీ పనికి రూ.2.50 లక్షల కోట్లు కావాలని అడిగితే రూ.86 వేల కోట్లు మాత్రమే బడ్జెట్‌లో కేంద్రం కేటాయించిందని విమర్శించారు. ఉపాధి హామీ పనులను కల్పించే బాధ్యత నుంచి కేంద్రం తప్పుకుంటున్నదని అన్నారు. శ్రామికులు, రైతులు, వ్యవసాయ కూలీలకు వ్యతిరేకంగా పాలన సాగిస్తున్నదని చెప్పారు. దేశ సంపదను కార్పొరేట్లకు దోచిపెడుతున్నదని విమర్శించారు. ఒక శాతం సంపన్నుల వద్ద 40 శాతం సంపద పోగయ్యిందన్నారు. 50 శాతం ప్రజల వద్ద మూడు శాతం సంపద ఉ ందని వివరించారు. ఆర్థిక అసమానతలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పనిచేసే హక్కు లేదనీ, ఉపాధి అవకాశాలు తగ్గాయని అన్నారు. నిరుదోగ్య సమస్య తీవ్రమవుతున్నదని చెప్పారు. ధరలు పెరుగుతున్నాయని వివరించారు. రేషన్ కార్డు మీద 14 రకాల సరుకులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కానీ ప్రభుత్వాలు దాన్ని పట్టించుకోవడం లేదన్నారు. పేదలకు నిలువ నీడ లేదని చెప్పారు. గుడిసెలు వేసుకుంటామంటే తొలగిస్తున్నారని అన్నారు. ఇంటి స్థలాలను కేటాయించి ఇండ్లను నిర్మించాలని డిమాండ్ చేశారు. విద్యావైద్యం వ్యాపారంగా మారాయని విమర్శించారు. పెట్టుబడిదారులు, ధనికులు దోపిడీ చేస్తున్నారని చెప్పారు. ప్రభుత్వరంగంలోనే అందరికీ ఉచితంగా నాణ్యమైన విద్యను అందించాలని డిమాండ్ చేశారు. సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా సామాజిక న్యాయం కోసం పోరాడాల్సిన అవసరముందన్నారు. స్త్రీ, పురుష అసమానతలు, సామాజిక అసమానతలు, ఆర్థిక అసమానతలు, దోపిడీకి వ్యతిరేకంగా పోరాటం చేయాలని జాన్‌వెస్లీ పిలుపునిచ్చారు. పెట్టుబడిదారీ వ్యవస్థకు వ్యతిరేకంగా సోషలిస్టు వ్యవస్థకు అనుకూలంగా పోరాటాలు చేయాలనీ, అదే నిజమైన ప్రత్యామ్నాయమని అన్నారు. సోషలిస్టు వ్యవస్థ కోసం శ్రామికులంతా ఐక్యంగా పోరాడాలన్నారు. అప్పుడే సమస్యలన్నీ పరిష్కారమవుతాయని చెప్పారు. ఈనెల 20న కార్మిక సంఘాలు తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెకు మద్దతు ప్రకటించారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో గ్రామాలు, బస్తీల్లో సమ్మెకు మద్దతుగా కార్యక్రమాలను చేపడతామని అన్నారు. ఈనెల ఎనిమిదో తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా సభలు, సమావేశాలు, ప్రదర్శనలను నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. మేడే స్ఫూర్తితో శ్రామికవర్గ పోరాటాలను ముందుకు తీసుకెళ్తామని అన్నారు. కర్రెగుట్ట అటవీ ప్రాంతంలోని ఖనిజ సంపదను, వనరులను కార్పొరేట్లకు కట్టబెట్టేందుకే ఆపరేషన్ కగార్‌ను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేపట్టిందని విమర్శించారు. మావోయిస్టులతో శాంతి చర్చలను జరపాలనీ, ఆపరేషన్ కగార్‌ను ఆపాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం అవినీతికి సంబంధించి అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఎన్‌డీఎస్‌ఏ నివేదిక వివరాలను అఖిలపక్షం ముందుంచాలని సూచించారు. ఆరు గ్యారంటీల అమలుకు చర్యలు తీసుకుంటున్నామంటూ సీఎం రేవంత్‌రెడ్డి అంటున్నారనీ, ఆచరణలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తప్ప ఇతర పథకాలేవీ సంపూర్ణంగా అమలు కావడం లేదన్నారు. మిగతా గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

**కార్మికుల హక్కులపై బీజేపీ దాడి : అరుణజ్యోతి**

కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దాడి చేస్తున్నదని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు అరుణజ్యోతి విమర్శించారు. కార్మిక చట్టాలను సవరించి నాలుగు లేబర్ కోడ్‌లుగా తెస్తున్నదని అన్నారు. వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీ పనులను కల్పించకుండా పనిదినాలను తగ్గించిందన్నారు. కార్మికులకు ఎనిమిది గంటల పనివిధానం అమలు చేయకుండా 12 గంటలు, 14 గంటలు పనిచేసేలా నిర్ణయాలు చేస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వడం లేదన్నారు. హక్కుల సాధన కోసం ఐక్యంగా ఉద్యమించాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు టి సాగర్, బండారు రవికుమార్, సీనియర్ నాయకులు సారంపల్లి మల్లారెడ్డి, నంద్యాల నర్సింహారెడ్డి, బి చంద్రారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు పి ఆశయ్య, ఆర్ వెంకట్రాములు, జె బాబురావు, అఖిలభార వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# సరుకు రవాణాలో ఏప్రిల్ లో

## 12.363 మిలియన్ టన్నులను నమోదుచేసిన దక్షిణ మధ్య రైల్వే

ఇది గతంతో పోల్చితే అత్యధికం



హైదరాబాద్ :గత సంవత్సరంతో పోలిస్తే అన్ని వస్తువులలో 6 శాతం పెరుగుదలను నమోదుచేసిన దక్షిణ మధ్య రైల్వే దక్షిణ-మధ్య రైల్వే సరుకు రవాణా రంగంలో అత్యుత్తమ పనితీరును తదుపరి స్థాయికి చేరుస్తూ , 2025 ఏప్రిల్ మాసంలో 12.363 మిలియన్ టన్నులను నమోదు చేసింది. ఇది గడచిన ఏ సంవత్సరంలోనైనా ఏప్రిల్ నెలలో నమోదుచేసిన సరకు రవాణాలో అత్యధికం. ఇంతకు మునుపు అత్యుత్తమ సరకు రవాణా 11.640 మిలియన్ టన్నుల ఒరిజినేటింగ్ లోడింగ్ ఏప్రిల్ 2024లో నమోదుచేయబడింది. గత సంవత్సరంతో పోలిస్తే సరుకు రవాణా లోడింగ్ 6 శాతం వృద్ధిని సాధించింది. ఇనుప ఖనిజం మరియు సిమెంట్ వస్తువుల లోడింగ్‌లో గణనీయమైన పెరుగుదల కారణంగా పెరుగుతున్న లోడింగ్ ప్రధానంగా సాధ్యమైంది. సిమెంట్ లోడింగ్ 3.243 మిలియన్ టన్నులుగా నమోదైంది, ఇది గత సంవత్సరం నమోదైన 2.740 మిలియన్ టన్నులతో పోలిస్తే 18% ఎక్కువ. అదేవిధంగా, ఇనుప ఖనిజ లోడింగ్ 0.765 మిలియన్ టన్నులుగా నమోదైంది. ఇది గత సంవత్సరం నమోదైన 0.550 మిలియన్ టన్నులతో పోలిస్తే 39% ఎక్కువ. జోన్ యొక్క ప్రధాన లోడింగ్ వస్తువు అయిన బొగ్గు ఈ నెలలో 6.100 మిలియన్ టన్నుల లోడింగ్‌తో అత్యుత్తమంగా దోహదపడింది (గత సంవత్సరం ఏప్రిల్ నెలలో 6.150 మిలియన్ టన్నులు). దక్షిణ మధ్య రైల్వే మొత్తం సరుకు రవాణాలో దోహదపడిన ఇతర ముఖ్యమైన వస్తువులు:

ఆహార ధాన్యాలు 0.502 మిలియన్ టన్నులు (గత సంవత్సరం ఏప్రిల్ నెలలో 0.420 మిలియన్ టన్నులు)

ఎరువులు 0.507 మిలియన్ టన్నులు (గత సంవత్సరం ఏప్రిల్ నెలలో 0.560 మిలియన్ టన్నులు )

ఉక్కు కర్మాగారాలకు ముడి పదార్థాలు 0.430 మిలియన్ టన్నులు (గత సంవత్సరం ఏప్రిల్ నెలలో 0.410 మిలియన్ టన్నులు ) కంటైనర్లు 0.185 మిలియన్ టన్నులు (గత సంవత్సరం ఏప్రిల్ నెలలో 0.210 మిలియన్ టన్నులు ) మరియు ఇతర వస్తువులు 0.631 మిలియన్ టన్నులు (గత సంవత్సరం ఏప్రిల్ నెలలో 0.600 మిలియన్ టన్నులు) విస్తృత శ్రేణి చొరవలు మరియు ప్రత్యేక చర్యలను అమలు చేయడం ద్వారా జోన్ తన సరుకు రవాణాను బలోపేతం చేయడానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోంది. వ్యాగన్ల సరఫరాను క్రమబద్ధీకరించడానికి, సరుకు రవాణా రైళ్ల కదలికను పర్యవేక్షించడానికి జోన్ చురుకైన రీతిలో ముందుకు సాగుతోంది. ఈ అద్భుతమైన విజయానికి అన్ని విభాగాలు చేసిన అద్భుతమైన సమన్వయ కృషిని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ ప్రశంసించారు.

జోన్ ప్రధాన మౌలిక సదుపాయాల పనులు నిర్వహిస్తున్నప్పటికీ, ప్రత్యేక రైళ్లను నడుపుతున్నప్పటికీ, ప్రయాణీకుల మరియు సరుకు రవాణా కార్యకలాపాలను జాగ్రత్తగా ప్రణాళిక వేయడం వల్లే ఈ అద్భుతమైన విజయం సాధించామని ఆయన పేర్కొన్నారు. ఈ ముఖ్యమైన విజయానికి దోహదపడిన బృంద సభ్యులందరి కృషిని ఆయన ప్రశంసించారు మరియు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో సరుకు రవాణా విభాగంలో రికార్డు వార్షిక పనితీరును సాధించడానికి అదే వేగాన్ని కొనసాగించాలని సూచించారు.

# కార్మికుల పోరాట పటిమకు తార్కాణం మే డే

- వారి త్యాగం వెల కట్టలేనిది
- సిరిసిల్లలో టెక్స్ టైల్స్ పార్క్ ఏర్పాటు చేయాలి
- కార్మికుల సంక్షేమం కోసం ' సెస్ ' నిధులు ఖర్చు చేయాలి
- మాజీ ఎం.పీ శ్రీ బోయినపల్లి వినోద్ కుమార్

హైదరాబాద్ : కార్మికుల పోరాట పటిమకు తార్కాణం మే డే అని, తమ హక్కుల సాధన కోసం పోరాటం చేసి కార్మికులు అసువులు బాసిన రోజే మే డే అని మాజీ ఎంపీ, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు.గురువారం మే డే సందర్భంగా సిరిసిల్ల పట్టణంలో నిర్వహించిన కార్మికుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా కార్మికుల త్యాగం వెల కట్టలేనిది అని అన్నారు. 1826 లో అమెరికా దేశం చికాగోలో కార్మికులు నిర్వహించిన ఊరేగింపుపై పాలకులు జరిపిన




దాడిలో రక్తంతో షర్ట్ ఎరుపెక్కగా.. ఆ ఎరుపు షర్ట్ ను కార్మికులు జెండా గా ఎగుర వేశారని, అప్పటి నుంచి ఎరుపు రంగు మే డే రోజు ప్రదర్శన చేస్తారని గుర్తు చేశారు.సిరిసిల్లలో టెక్స్ టైల్స్ పార్క్ ఏర్పాటు చేయాలని,కార్మికుల సంక్షేమం కోసం వారి నుంచి వసూలు చేస్తున్న ' సెస్ ' నిధులు కార్మికుల కోసం ఖర్చు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు.

# నేడు కాళేశ్వరం: వాస్తవాలు - వక్రీకరణలపై పుస్తకావిష్కరణ

-ముఖ్య అతిథులుగా పాల్గొననున్న మాజీ మంత్రులు హరీష్ రావు, నిరంజన్ రెడ్డి

హైదరాబాద్ :తెలంగాణ సాగునీటి రంగ నిపుణులు శ్రీధర్ దేశ్ పాండే రచించిన "కాళేశ్వరం ప్రాజెక్టు : ప్రశ్నలు - విమర్శలు - వక్రీకరణలు - వివరణలు" " సాగునీటి రంగంలో తెలంగాణ పదేండ్ల ప్రస్థానం" పుస్తకాలను తెలంగాణ వికాస సమితి ఆధ్వర్యంలో ఆవిష్కరించనున్నట్లు సమితి ప్రధాన కార్యదర్శి ఎర్రోజు శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ నాంపల్లిలోని తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో ఈనెల 2వ తేదీ శుక్రవారం 5 గంటలకు ఈ కార్యక్రమం ఉంటుందని వారు పేర్కొన్నారు. ఈ పుస్తకావిష్కరణ సభకు ముఖ్య అతిథిగా మాజీమంత్రి టి.హరీశ్ రావు, గౌరవ అతిథిగా మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రావు హాజరవుతుండగా, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ సభాధ్యక్షత వహిస్తారని వారు వివరించారు.విశిష్ట అతిథులుగా జలవనరుల అభివృద్ధి సంస్థ మాజీ ఛైర్మన్ వి.ప్రకాశ్, అంబేద్కర్ వర్సిటీ మాజీ విసీ కె.సీతారామారావు, టీఎన్జీవో మాజీ అధ్యక్షులు జి.దేవీ ప్రసాదరావు, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ ఆయాచితం శ్రీధర్, రిటైర్డు ఇంజనీర్ల సంఘం ప్రధాన కార్యదర్శి టి.వెంకటేశం, సీనియర్ జర్నలిస్టు పి. వేణుగోపాల స్వామి పాల్గొంటారని వారు తెలిపారు విజయానంద్, సందీప్, పవన్ ఉమాపతి ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలుంటాయన్నారు.

తెలంగాణ సాగునీటిరంగంలో పదేండ్ల ప్రస్థానంలో సాధించిన విజయాలను వివరిస్తూ, కాళేశ్వరం ప్రాజెక్టుపై జరుగుతున్న దుష్ప్రచారాలను తిప్పికొట్టాల్సిన తప్పనిసరి అవసరం, సందర్భం ఉన్నందునే తెలంగాణ వికాస సమితి బాధ్యతగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నదన్నారు. సాహితీ వేత్తలు, కవులు, కళాకారులు, వివిధ రంగాల నిపుణులు, తెలంగాణ ఉద్యమకారులందరూ ఈ పుస్తకావిష్కరణ సభకు హాజరై విజయవంతం చేయాలని ఎర్రోజు శ్రీనివాస్ కోరారు.

# సంపాదకీయం

## ఫోన్‌కు దూరమైతే ప్రశాంతతకు చేరువ

ఇటీవల భారత్‌లో విడుదలైన సివిల్స్ ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వ్యక్తుల ఇంటర్వ్యూలను వార్తా పత్రికలలో చూసినపుడు చాలా మంది కూడా నా ఈ అత్యుత్తమ ర్యాంక్ రావడానికి ప్రధాన కారణం మొబైల్ ఫోన్ వాడలేదు అందుకే సాధించగలిగాను అనే వాక్యాలు నిజంగానే మొబైల్ ఫోన్ వాడితే అంత నష్టం జరుగుతుందా.. యువతను ఆలోచనలో పడేసినట్లు అయ్యింది. నేటి డిజిటల్ యుగంలో మొబైల్ ఫోన్ అనేది మన జీవనశైలిలో తప్పనిసరిగా మారిపోయింది. సమాచారాన్ని సులభంగా పొందడానికి, ప్రపంచంతో అనుసంధానం కోసం, మన వృత్తిపరమైన పనులు నిర్వహించడానికి కూడా ఇది అవసరమైన సాధనమైంది. కానీ, అదే మొ బైల్ ఫోన్ మన మానసిక స్థిరత్వాన్ని, ఏకాగ్రతను, భావోద్వేగ నియంత్రణను మెల్లగా దెబ్బతీస్తోంది. నేటి ఆధునిక ప్రపంచంలో మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కూడా విజయం సాధించడంలో ఒక ముఖ్యమైన అంశం.మొబైల్ ఫోన్‌ను నియంత్రించడం ద్వారా మనం మన స్వీయ నియంత్రణను మెరుగుపరుచుకోవచ్చు. ఇది కేవలం చదువులకే కాదు, జీవితం మొత్తానికి కూడా మంచి మార్గనిర్దేశం అవుతుంది. ఏ రోజు కూడా మొబైల్ ఫోన్ వాడలేదు అందుకే సివిల్స్ లో మంచి ర్యాంక్ అనే వాక్యం, మానసిక స్థిరత్వం మరియు దీర్ఘకాలిక లక్ష్య సాధనానికి ఎంతటి ప్రాధాన్యం ఉన్నదీ స్పష్టం చేస్తుంది.సివిల్స్ పరీక్షలు వంటి అత్యంత ప్రతిష్ఠాత్మకమైన పోటీ పరీక్షలకు సిద్ధం కావాలంటే ఏకాగ్రత, పట్టుదల, నిర్ణయం తీసుకోవడంలో మెళకువలు చాలా అవసరం. విజయం సాధించడానికి సహనం మరియు నిబద్ధత చాలా ముఖ్యం. అలాంటి సందర్భంలో వరంగల్ కి చెందిన సాయి శివాని మొబైల్ ఫోన్ వాడకుండా సివిల్స్ లో మంచి ర్యాంక్ సాధించారు. సివిల్ సర్వీసుల పరీక్షకు సిద్ధం అవ్వడానికి సమయం కేటాయించడం చాలా ముఖ్యం.ఫోన్ వాడకపోవడం వల్ల సమయం ఆదా అవుతుంది, ఆ సమయాన్ని చదవడానికి మరియు అభ్యసించడానికి ఉపయోగించవచ్చు. సాయి శివాని మొబైల్ ఫోన్ వాడకపోవడం వల్ల తనలో ఉన్న మానసిక స్థితిని ఎంతగానో బలోపేతం చేసిందని చెప్పవచ్చు. మానసిక శాస్త్ర పరంగా, మొబైల్ ఫోన్ వాడకం ఎక్కువైతే డిజిటల్ డిపెండెన్సీ పెరిగి, ఏకాగ్రత లోపం ఏర్పడే అవకాశం ఉంటుంది. ఇంటర్నెట్ నోటిఫికేషన్లు, సోషల్ మీడియా అప్డేట్లు మనలో ఓ నిరంతర అస్థిరతను, మనసులో వ్యాకులత ను పుట్టిస్తాయి. ఫలితంగా, దీర్ఘకాలికంగా చదువుపై సమగ్ర దృష్టి పెట్టడం కష్టమవుతుంది.కాగ్నిటివ్ సైకాలజీలో చెప్పినట్టు, మన మెదడు ఒక సమయంలో పరిమిత సమాచారం మాత్రమే ప్రాసెస్ చేయగలదు.మొబైల్ ఫోన్ వాడకం వల్ల మెసేజ్ లు, సోషల్ మీడియా ద్వారా మన లో ఉన్న ఏకాగ్రతను తగ్గిస్తుంది. ఇది వర్కింగ్ మెమొరీ లో గందరగోళాన్ని కలిగిస్తుంది, ఎక్కువ కాలం నేర్చుకోవాలనే ఆసక్తిని తగ్గిస్తుంది. మొబైల్ వాడకంతో చదివేటప్పుడు మధ్య మధ్యలో పదే పదే అటెన్షన్ కోల్పోవడం జరుగుతుంది. దీనినే మనం అటెన్షన్ రెసిడ్యూ అని పిలుస్తారు. ఒక పని నుండి మరొక పనికి మారినపుడు, మన మెదడు పూర్తిగా కొత్త పనిలో మునిగిపోవడానికి కొంత సమయం పడుతుంది. ఈ వరుస మధ్యలో మొబైల్ చూసి తిరిగి చదువుకు వస్తే, కాన్సెంట్రేషన్ పెరుగడానికి ఎక్కువ సమయం పడుతుంది.ఎక్కువగా మొబైల్ వాడడం వల్ల మానసిక ఆందోళన, నిద్ర సరిగా రాకపోవడం, డిప్రెషన్ వంటి మానసిక సమస్యలు పెరుగుతున్నాయని, ఎక్కువ స్క్రీన్ టైం వాడే యువతలో మానసిక అసంతృప్తి స్థాయి ఎక్కువగా ఉన్నట్లు పరిశోధనలు సూచిస్తున్నాయి.టైమ్ మేనేజ్మెంట్ లో అసమర్థత, ముఖ్యంగా నిర్దిష్ట లక్ష్యాలపై పనిచేసే సమయంలో మొబైల్ వాడకం వల్ల అనుకున్న సమయానికి లక్ష్యాన్ని చేరుకోకపోవడం జరుగుతుంది. చదువుకునే సమయానికి పూర్తిగా మొబైల్ దూరంగా ఉంచుకోవడం ద్వారా, అభ్యర్థి మనస్సు పూర్తిగా ఒకే పనిపై దృష్టిని పెట్టె సామర్థ్యాన్ని పొందుతాడు. ఇది నెమ్మదిగా ఫ్లో స్టేట్ లోకి ప్రవేశించేందుకు దోహదం చేస్తుంది. ఫ్లో స్టేట్ అనేది అత్యధిక శక్తి ఉత్పాదకతను, సృజనాత్మకతను మెదడుకు అందిస్తుంది.మొబైల్ వాడకాన్ని నియంత్రించడం (సెల్ఫ్ కంట్రోల్) వల్ల అ భ్యర్థి తన తాత్కాలిక సంతోషాన్ని నియంత్రించి, దీర్ఘ కాలిక లక్ష్యాలపై దృష్టిపెట్టే శక్తిని పెంపొందించుకుంటారు.ఇది శాశ్వత సంతోషాన్ని అందిస్తుంది అనే భావనకు సంబంధించినది మెరుగుపరచుకోవడం ద్వారా మాత్రమే సాధ్యం అవుతుంది.మొబైల్ డిస్ట్రాక్షన్ల నుం చి దూరంగా ఉండడం, రోజువారీ పాఠ్యాంశాలను పూర్తి చేయడం ద్వారా అభ్యర్థిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. నేను నా లక్ష్యాన్ని చేరుకోగలను అనే భావన పెరుగుతుంది. ఫోన్ వాడకం లేకుండా మానసికంగా ప్రశాంతంగా ఉండ టం వల్ల ఒత్తిడి మరియు ఆందోళన తగ్గి ప్రత్యేకించి పరీక్షల సమయం లో పరీక్ష ఆందోళన తగ్గించడానికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. మానసిక ఆరోగ్య పరంగా, తక్కువ మొబైల్ వాడకం మానసిక ప్రశాంతతను, భావోద్వేగ నియంత్రణను పెంచుతుంది. ఇది పరీక్ష స మయాల్లో ఒత్తిడిని తగ్గించి, ఉత్తమ ప్రతిభను ప్రదర్శించడానికి దో హదం చేస్తుంది.

# సమాజ సేవలో మమేకమైన పద్మజా నాయుడు

పద్మజా నాయుడు (నవంబర్ 17, 1900 మే 2, 1975) స్వాతంత్ర్య సమర యోధురాలు, కవయిత్రి, సుదీర్ఘ కాలం పాటు గవర్నర్ గా పని చేసిన మహిళ. ఆమె హైదరాబాద్‌లో జరిగిన ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ సంయుక్త వ్యవస్థాపకురాలు. పురుషుల ఆధిపత్య ప్రజా రంగంలో, సామాజిక సేవకురాలిగా, రాజకీయ నాయకురాలిగా, పాలకురాలిగా ప్రత్యేక గుర్తింపు పొందారు.పద్మజా నాయుడు 1900 నవంబర్ 17న హైదరాబాద్‌లో జన్మించారు. ఆమె (బెంగాలీ) తల్లి ప్రఖ్యాత కవి, భారత స్వాతంత్ర్య సమర యోధురాలు సరోజిని నాయుడు. ఆమె (తెలుగు) తండ్రి ముత్యాల గోవిందరాజులు నాయుడు వైద్యుడు. ఆమెకు జైసూర్య, లీలమణి, ఆదిత్య, రణధీర అనే నలుగురు తోబుట్టువులు.పద్మజా నాయుడు పెద్దగా చదువుకోలేదు. చిన్ననాడు చేరిన మహబూబియా బాలికల ఉన్నత పాఠశాలలో నాలుగేళ్ళు మాత్రమే చదివారు. బాల్యంలో తరుచుగా అనారోగ్యానికి గురికావడంతో ఆమె చదువు సరిగా సాగలేక పోయింది. ఆమె నేర్చుకున్న విద్య, సంస్కారం అంతా తన తల్లి నివాసమైన గోల్డెన్ థ్రెషోల్డ్‌కు వచ్చి పోయే వారి మధ్యే సాగి పోయింది.ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ వర్క్ శాఖను ఏర్పాటు చేసి ఆమె పలు సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టారు. ప్రజారోగ్య పరిరక్షణకై ఆమె ఎంతో మంది ముస్లిం స్త్రీలను సభ్యులుగా చేర్చుకొని ప్లేగు రిలీఫ్ కమిటీని ఏర్పాటు చేశారు. పౌరుల స్వేచ్ఛ కొరకు, జాగిర్దారీ వ్యవస్థకు వ్యతిరేకంగా స్థాపించ బడిన స్వదేశీ లీగ్ అనే సంస్థకు అధ్యక్షురాలిగా పనిచేశారు. ఆ సంస్థ ఆధ్వర్యంలోనే, ఆమె తన సంపాదకత్వంలో 'వన్ వరల్డ్' అనే పత్రికను నడిపారు. రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో సామ్యవాద సిద్ధాంతానికి ప్రభావితులైన కొందరు ఉస్మానియా విద్యార్థులు కామ్రేడ్స్ అసోసియేషన్ స్థాపించగా, సంస్థకు పద్మజా నాయుడు సహకారాన్ని అందించారు. 1935లో ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక సంక్షోభం ఏర్పడి నప్పుడు, రైతుల దుర్భర పరిస్థితులను ప్రభుత్వం దృష్టికి తీసుకు రావడానికి ఏర్పడిన హైదరాబాద్ సహాయక సంఘానికి



ఆమె అధ్యక్షురాలుగా వ్యవహరించారు. అనేక ప్రాంతాలు పర్యటించి, భాధితులకు తక్షణ సహాయం అందేలా ఏర్పాట్లు చేశారు. 1942లో జరిగిన క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని జైలుకు వెళ్ళారు. అప్పటికి మహిళలకు ప్రత్యేకమైన జైళ్ళు లేకపోవడం, పలుకుబడి కలిగిన కుటుంబానికి చెందిన వారు కావడం మూలాన ఆమెను హయత్ నగర్ లోని బేగం గారి దేవిడిలో సకల సౌకర్యాలు కలిగిన రాజభవనంలో నిర్బంధించారు. దానికి ఆమె సంతోషించక తనతో పాటు అరెస్ట్ అయిన తక్కిన మహిళలకు ఎందుకు ఆ వసతులు కల్పించలేదని ప్రశ్నించారు. చైనా యుద్ధ సమయంలో ఆమె తనకున్న విలువైన బంగారు ఆభరణాలను నేషనల్ డిఫెన్స్ ఫౌండేషన్ కు సమర్పించారు. భారతదేశం నుండి " క్రమబద్ధమైన బ్రిటీష్ ఉపసంహరణ" కోరుతూ మహాత్మా గాంధీ ప్రారంభించిన క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారు. ఖాదీ గురించి గాంధీ సందేశాన్ని విస్తృతంగా వ్యాప్తి చేసేందుకు, విదేశీ వస్తువులను బహిష్కరించడానికి కృషి సల్పారు.పద్మజా నాయుడు భారత రాజ్యంగ సభకు 1950 లో ఎన్నికై రెండేళ్ళు ఆ పదవిలో కొనసాగారు. ఆ తరువాత ఆమె 1956 నుండి 1967 వరకు పశ్చిమ బెంగాల్ గవర్నరుగా పనిచేశారు. స్వాతంత్ర్యోద్యమంలో చురుకుగా తల్లితో పాటు పనిచేసిన పద్మజ, 21 యేళ్ల వయసులోనే హైదరాబాదులో భారత జాతీయ కాంగ్రెస్ సహ వ్యవస్థాపకురాలు అయ్యారు. స్వాతంత్ర్యానంతరం పద్మజా నాయుడు పార్లమెంటుకు ఎన్నికైనారు. కానీ అనారోగ్యం వల్ల రాజీనామా చేయాల్సి వచ్చింది. ఆ తరువాత పశ్చిమ బెంగాల్ గవర్నరుగా పని చేశారు. అర్ధ శతాబ్దానికి పైగా ఉన్న ఆమె ప్రజా జీవితంలో, స్వచ్ఛంద సేవలో ఔత్సాహికురాలై, ఆమె మానవ సంక్షేమ నిర్దేశిత, అంతర్జాతీయ మానవతా సంస్థ రెడ్‌క్రాస్ సొసైటీ తో సంబంధం కలిగి ఉండేది. బంగ్లాదేశ్ శరణార్థుల సహాయచర్య లప్పుడు భారత రెడ్ క్రాస్ సంస్థ ఛైర్ పర్సన్ గాను పని చేసి, ప్రముఖ పాత్ర పోషించారు. పద్మజా నాయుడుకు భారత్ సేవక్ సమాజ్, అఖిల భారత హస్తకళల బోర్డు, నెహ్రూ స్మారక నిధి వంటి సంస్థలతో అనుబంధం ఉండేది. పద్మజ తన కవితా సంకలనం "ది ఫెదర్ ఆఫ్ డాన్" పేరుతో 1961లో ప్రచురించారు. 1975లో పద్మజా నాయుడు స్మృత్యర్థం డార్జిలింగులోని జంతు ప్రదర్శన శాలను పద్మజా నాయుడు హిమాలయ జంతు ప్రదర్శన శాలగా మార్చగా, నాటి ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ ప్రారంభోత్సవం చేశారు. పద్మజా నాయుడు తన తల్లి (సరోజిని నాయుడు) నివాసం ది గోల్డెన్ థ్రెషోల్డ్‌ను 1970 లలో హైదరాబాద్ విశ్వవిద్యాలయానికి (యుఒహెచ్) అప్పగించారు. భారతజాతికి అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా ఆమెకు పద్మవిభూషణ్ పురస్కారం లభించింది. పద్మజా నాయుడు 1975 మే 2 న పరమపదించారు.

# శీతల పానీయాలతో ఆరోగ్యానికి చేటు




పిల్లల నుంచి పెద్దవారి వరకు కూల్ డ్రింక్స్ ఎంతో ఇష్టపడి తాగుతూ ఉంటారు.నిజానికి ప్రతి రోజు కూల్ డ్రింక్స్ తాగేవారు కూడా ఉంటారు.ఇలా తాగడం వల్ల అనేక అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశాలు ఉన్నాయని ఆరోగ్య నిపుణులు తెలుపుతున్నారు.వేసవికాలంలో చల్లదనం కోసం వీటిని మరింతగా తాగుతారు.ఇందులో ఉండే రసాయనాలు ఎముకల సమస్యలతో పాటు ఎన్నో రకాల దీర్ఘకాలిక వ్యాధులకు దారీ తీస్తుంది. స్నేహితుల్తో టైమ్ పాస్ కోసం, తిన్నది అరిగించుకోవ్డం కోసం, చాలా మంది కూల్ డ్రింక్స్ తాగుతుంటారు.కొందరికి సందర్భం ఏదైనా చల్లగా ఒక డ్రింక్ కడుపులో పడితే ఆ హాయే వేరు. కానీ, శీత్ల పానీయే కదా అని అదే పనిగా తాగితే కొంప మునిగి. శీతల పానీయాలను ఎక్కువగా తాగడం వల్ల అనేక అనారోగ్య సమస్యలు వ్యాపిస్తున్నాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు.చూడ్డానికి రకరకాల రంగుల్లో,చల్లగా ఉంటాయి కూల్ డ్రింక్స్.ఇటీవ్ల కాలంలో వీటిని తాగే వారి సంఖ్య విప్రీతంగా పెరిగింది.స్నేహితులను కలిసినప్పుడు, రెస్టారెంట్‌కు వెళ్లిన్ప్పుడు ఇలా సంద్ర్భం ఏదైనా కూల్ డ్రింక్స్‌ను తాగుతున్నారు. వేసవి వ్స్తే ఇంకా ఎక్కువగా శీతల పానీయాలు సేవిస్తున్నారు.కానీ కూల్‌డ్రింక్స్‌ను అదే ప్నిగా తాగ్డం వ్ల లేనిపోని రోగాల్ని కొని తెచ్చుకున్నే అని వైద్యులు చెబుతున్నారు.అతిగా కూల్ డ్రింక్స్ తాగడం వల్ల దీర్ఘాలిక వ్యాధులు వ్యాయ్ని హెచ్చిస్తున్నారు.కూల్ డ్రింక్స్ తాగడం వలన పురుషుల కంటే మహిళల్లోనే ఎక్కువ శాతం సైడ్ ఎఫెకట్స్ వచ్చే అవకాశాలు ఉన్నాయి. లివర్ క్యాన్సర్‌తో పాటు ప్రెగ్నెన్సీ , గుండెపోటు ఇలాంటి జబ్బులు వచ్చే అవకాశం ఉంది. ఈ శీతల పానీయాలు తాగడం వలన మహిళల్లో ఫైబ్రోస్ , ఫిరోసిస్ వంటి కాలేయంలో మంట వచ్చే అవకాశం ఉంది. ఈ వ్యాధి ప్రమాదానికి దారితీస్తుంది.సాధార్ణంగా 250 -300 మిల్లీ లీటర్ల కూల్ డ్రింక్‌లో 150-200 క్యాల్రీలు ఉంటాయి. కూల్ డ్రింక్‌లో అధిక ఫ్రూక్టోజ్ ఉంటుంది. దీని వల్ల బరువు పెరిగే అవకాశం ఉంది. ఫ్లితంగా డ్యాబెటిస్, బీపీ, గుండె జ్బులు వచ్చే అవకాశం ఉంది. రోజూ కూల్ డ్రింక్స్ తాగే వారిలో అందులో ఉన్న ఫాస్ఫ్రిక్ యాసిడ్ వల్ల జీర్ణ వ్యస్థ దెబ్బ్తింటుంది. తిన్న ఆహారం జీర్ణం కావ్డానికి ఉప్యోగ్పే కాంపనెంట్ హైడ్రాలిక్ యాసిడ్ ఉప్యోగ్పతుంది. ఇది మ్న పొట్టోనే ఉత్ప్తి అవుతుంది. కూలా డ్రింక్స్ తాగిన్ప్పుడు అందులో ఉండే రసాయ్నం ఈ యాసిడ్‌తో క్లిసిన్ప్పుడు జీర్క్రియ్ల మీద విప్రీత్మైన ప్రాభావం ప్డతుంది.ప్రజల ఆరోగ్యాన్ని పణంగా పెట్టి కూల్డ్రింక్ కంపెనీలు ఏటా ఏడు వేల కోట్లు దోచుకుంటున్నాయి. ప్రజల డబ్బుతో హీరోగా, క్రీడాకారులుగా, అవార్డు గ్రహీతలు పెద్దమనుషులు గా చలామణి అవుతున్నవారు కోట్లల్లో డబ్బు తీసుకుని ప్రజా ఆరోగ్యాన్ని నిర్వీర్యం చేసే వాణిజ్య ప్రకటనలు ఇస్తున్నారు. వీరిపై క్రిమినల్ కేసులు బనాయించాల్సిన ప్రభుత్వం వీరిని, అవార్డులతో సత్కరించడం సిగ్గుచేటు.కూల్డ్రింకులు పిహెచ్ శాతం టాయిలెట్ క్లినర్స్ యాసిడ్ తో సమానంగా ఉంటుంది. ఇది శరీరానికి చాల ప్రమాదకరం.స్థూలకాయం, ఊపిరి తిత్తులు, బి. పి, షుగర్, ఎముకల మెత్తబడి పోవడం, కీళ్ల నొప్పులు అధికంగా ఉంటాయి. జీర్ణ వ్యవస్థను ధ్వంసం చేసి, రీనల్ ఫైల్యూర్ కు దారి తీస్తుంది. గర్భిణీ స్త్రీలు కూల్డ్రింకులు సేవిస్తే పుట్టబోయే పిల్లలు పిండం పై ప్రభావం ఉంటుంది. దీర్ఘకాలిక వ్యాధులు, కిడ్నీ, లివర్, క్యాన్సర్ బారిన పడే అవకాశం ఎక్కువగా ఉంది. తరచుగా అధిక మొత్తంలో చక్కెరతో కూడిన శీతల పానీయాలు మన దైనందిన జీవితంలో పాతుకుపోయాయి.శీతల పానీయాలలో అధిక చక్కెర కంటెంట్ ఇన్సులిన్ నిరోధకతకు దారి తీస్తుంది మరియు టైప్ 2 మధుమేహం వచ్చే ప్రమాదాన్ని పెంచుతుంది, చక్కెర శీతల పానీయాల అధిక వినియోగం రక్తంలో చక్కెర స్థాయిలు మరియు హృదయనాళ ఆరోగ్యంపై వాటి ప్రభావం కారణంగా రక్తపోటు, కరోనరీ ఆర్టరీ వ్యాధి స్ట్రోక్‌తో సహా గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచుతుంది.శీతల పానీయాలలో అధిక స్థాయి చక్కెర మరియు కెఫిన్ పురుషులు మరియు స్త్రీలలో పునరుత్పత్తి ఆరోగ్యం మరియు సంతానోత్పత్తిని ప్రతికూలంగా ప్రభావితం చేయవచ్చు.సాఫ్ట్ డ్రింక్స్‌లో ఫాస్పోరిక్ యాసిడ్ ఉంటుంది, ఇది కాల్షియం శోషణకు ఆటంకం కలిగిస్తుంది మరియు ఎముక సాంద్రత నష్టానికి దోహదం చేస్తుంది, ముఖ్యంగా పిల్లలు మరియు పెద్దలలో బోలు ఎముకల వ్యాధి, పగుళ్ల ప్రమాదాన్ని పెంచుతుంది.కూల్ డ్రింక్స్ తాగడం వల్ల బరువు పెరగడం, దంత సమస్యలు, దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదం, డీహైడ్రేషన్, కిడ్నీ సమస్యలు మరియు క్యాన్సర్ వచ్చే ప్రమాదం వంటి అనేక ప్రతికూల ఆరోగ్య ప్రభావాలు ఉంటాయి.ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి శీతల పానీయాల వినియోగాన్ని పరిమితం చేయడం మరియు నీరు, హెర్బల్ టీ లేదా సహజ పండ్ల రసాలు వంటి ఆరోగ్యకరమైన పానీయాల ఎంపికలను ఎంచుకోవడం ఉత్తమం.మజ్జిగ, కొబ్బరినీళ్లు ఇవి అందుబాటులో లేకపోతే ఇంటిలోనే అల్లంతో చేసినటువంటి నీళ్లు,పుదీనా, కొత్తిమీర, టమాట, కరివేపాకు, మునగాకు వంటి ఆకులను ఉపయోగించి తయారు చేసినటువంటి వాటిని తాగితే ఆరోగ్యానికి మంచిది. ఇంకా ఈ వేసవికాలంలో నిమ్మరసంలో ఉప్పు వేసుకుని తాగిన, వేసుకోకుండా తాగిన కూడా ఆరోగ్యానికి మంచిదే. అందుకే ఇంట్లో ఉన్నటువంటి వస్తువులతో మాత్రమే మనం జ్యూస్ చేసుకుని తాగాలి. అలా అయితేనే ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.

# సినీ వినీలాకాశంలో ధృవ తార సత్యజిత్ రాయ్

సత్యజిత్ రాయ్... సినిమాల గురించి ఏ కొంచెం అవగాహన ఉన్నా, ఈ పేరు సుపరిచితమే.

ప్రపంచం లోని సినీ దర్శకులలో అగ్రశ్రేణికి చెందిన ప్రతిభాశాలి సత్యజిత్ రాయ్. దర్శకత్వం మటుకే కాక, కథారచన, స్క్రీన్ ప్లే, ఎడిటింగ్, సినిమాటోగ్రఫీ, సంగీత దర్శకత్వం, కళా దర్శకత్వం ఇలా సినిమాలకు సంబంధించిన శాఖలలోనే కాకుండా చిత్రకళ లోనూ, సాహిత్యం లోనూ సాటి లేని మేటిగా తనదైన ప్రత్యేకత చాటుకున్న బహుముఖ ప్రజ్ఞాశాలి.సత్యజిత్ రాయ్ (మే 2 1921 ఏప్రిల్ 23 1992) భారత దేశంలోని బెంగాల్ రాష్ట్రానికి చెందిన సినీ దర్శకుడు, రచయిత. అయన ప్రపంచ సినిమాలో 20వ శతాబ్దపు ఉత్తమ దర్శకుల్లో ఒకడుగా పేరు గడించారు. కలకత్తాలో బెంగాలీ కళాకారుల కుటుంబములో జన్మించి ప్రెసిడెన్సీ కాలేజ్‌లో ఎకనామిక్స్ చదువుకున్న సత్యజిత్ 1940-41లో తమ కుటుంబానికి మిత్రుడైన రవీంద్ర నాథ ఠాకూర్ బతికుండగానే శాంతినికేతన్ వెళ్ళి చిత్రకళ అభ్యసించారు. సినిమాలూ, గ్రామఫోన్ రికార్డ్ల మోజుతో 1942లో కలకత్తాకు తిరిగి వచ్చారు. 1943 నుంచి సుమారు పన్నెండేళ్ళపాటు ఒక బ్రిటిష్ అడ్వర్టైజింగ్ కంపెనీలో పని చేశాక సినీ రంగంలో కాలు మోపారు. 1955లో పథేర్ పాంచాలీ సినిమాకు దర్శకత్వం వహించిన తరవాత దర్శకుడుగా దేశవిదేశాల్లో పేరు సంపాదించు కున్నారు. అంతకు ముందే కలకత్తా ఫిల్మ్ సొసైటీని స్థాపించడంలో ప్రముఖ పాత్ర నిర్వహించారు. 1949లో కలకత్తాకు వచ్చిన ప్రసిద్ధ ఫ్రెంచ్ దర్శకుడు ఝాఁ రెన్వార్ వెంట తిరిగి సమకాలీన సినిమా గురించి అవగాహన చేసుకున్నారు. సంవత్సరానికి ఒక సినిమా చొప్పున అతను దర్శకత్వం వహించిన సినిమాలన్నీ ప్రపంచ ప్రసిద్ధిని పొందాయి. కొన్ని బెంగాలీ సాహిత్యం నుంచి తీసుకున్న కథలైతే కొన్ని స్వయంగా రాసుకున్నవి. సీరియస్ కళాఖండాలే కాక పిల్లల కోసం సాహసాలూ, హాస్యంతో కూడిన సినిమాలూ తీశారు. సున్నితమైన హాస్యం, వ్యంగ్యం, వాస్తవిక జీవిత చిత్రణ, అపూర్వం అనిపించే సినీ పరిభాషా, కళా నైపుణ్యం అడుగడుగునా ఆయన సినిమాల్లో కనిపిస్తాయి. ప్రపంచంలోని ఫిల్మ్ ఇన్స్టిట్యూట్‌లన్నీ ప్రత్యేకంగా అధ్యయనం చేసే దర్శకుల్లో రాయ్ ఒకరు. రవీంద్రుడి 'చారులతా' మొదలుకొని పిల్లల సినిమా 'గోపీ గాయేన్' వంటి జానపద చిత్రాలూ, హిందీలో ప్రేంచంద్ కథ ఆధారంగా 'శత్‌రంజ్ కే ఖిలాడీ', రవీంద్రనాథ ఠాకూర్ మీద అద్భుతమైన డాక్యుమెంటరీ ఒకటీ ఇలా ప్రతీ ఒక్కటీ కళాఖండం అనిపించేట్టుగా నిర్మించారు. ఆయనకు దర్శకత్వమే కాక, సినిమా తీయడంలోని ఇతర విభాగాల పట్ల కూడా మంచి పట్టు ఉండేది. తమ సినిమాలో చాలా వాటికి స్క్రీన్ ప్లే, కేస్టింగ్, సంగీతము, సినిమాటోగ్రఫీ, కళా దర్శకత్వము, కూర్పు, పబ్లిసిటీ డిజైన్ చేసుకోవడము - వంటివి కూడా ఆయనే చూసుకునేవారు.



రాయ్ సినిమాలు, లఘు చిత్రాలు, డాక్యుమెంటరీలు కలిపి మొత్తము ముప్పై ఏడు చిత్రాలకు దర్శకత్వము వహించాడు. ఆయన మొదటి సినిమా పథేర్ పాంచాలీ, కేన్స్ చలనచిత్రోత్సవములో 11 అంతర్జాతీయ బహుమతులు గెలుచుకుంది.

కంప్యూటర్ ఫాంట్‌లు వ్యాప్తిలోకి రాకముందే రాయ్ బెంగాలీ అక్షరమాలలో కొత్త శైలులని ప్రవేశపెట్టారు. బెంగాలీలో అనేక కథలూ, వ్యాసాలూ, నవలలూ కూడా రాశారు. సైన్స్ ఫిక్షన్, డిటెక్టివ్ సాహిత్యం మొదలైన ప్రత్యేక విషయాల గురించి కథలు రాసి, ఫేలూ దా మొదలైన పాత్రలతో జైసల్మేర్ కోట నేపథ్యంతో 'షోనార్ కెల్లా' వగైరా సినిమాలు కూడా తీశారు.

బెంగాలీ సంస్కారాన్నీ, భారతీయతనూ ఒంట పట్టించుకుని ప్రపంచ స్థాయికి ఎదిగిన సత్యజిత్ రాయ్ ఏ ప్రక్రియను చేపట్టినా ప్రతిభావంతంగా నిర్వహించ గలిగారు. తన చిన్నతనంలోనే ఆర్థర్ కోనన్ డాయిల్ డిటెక్టివ్ కథలనూ, ఎచ్.జి.వెల్స్ తదితరుల సైన్స్ ఫిక్షన్ సాహిత్యాన్నీ అభిమానించే వారు. సత్యజిత్ రాయ్ పిల్లల కోసం "ఫెలూదా" అన్న డిటెక్టివ్ ని సృష్టించారు. 1965 మొదలుకుని 1994 దాకా 35 ఫెలూదా నవలలు రాసారు. ఇందులో - ఫెలూదా, అతని కజిన్ తపేష్, జటాయు అని పిలువబడు లాల్ మోహన్ గంగూలీ ప్రధాన పాత్రలు. వీరు ముగ్గురు కలిసి పరిష్కరించే సమస్యల సంకలనమే ఫెలూదా కథలు. ఇది కాక సత్యజిత్ రాయ్ ప్రొఫెసర్ శొంకు అన్న మరో పాత్రని కూడా సృష్టించి నవలలు రాసారు. బెంగాలీ పిల్లల సాహిత్యంలో ఈ రెండు పాత్రలకి ఓ విశిష్ట స్థానం ఉంది.సినిమాలు తీయడమే కాక రాయ్ ఎన్నో పుస్తకాలు, వ్యాసాలు కూడా రాసాడు. అలాగే, ఆయన ప్రచురణ కర్త కూడా. బెంగాలీ పిల్లల పత్రిక "సందేశ్"ను చాలా ఏళ్ళు నిర్వహించాడు. అనేక అవార్డులు పుచ్చుకున్న రాయ్ 1992 లో ఆస్కార్ కూడా అందుకున్నారు. 40 ఏళ్ళు సినీరంగంలో ఓ వెలుగు వెలిగి, మరణించేందుకు 23 రోజుల ముందు ఆ పురస్కారాన్ని స్వీకరించి, ఆస్కార్ పురస్కాన్ని అందుకున్న తొలి భారతీయునిగా, ఆపైన భారతరత్న పురస్కారం పొందిన తొలి చలనచిత్ర రంగ ప్రముఖునిగా నిలిచారు. సత్యజిత్ రాయ్ మరణానంతరం భారత ప్రభుత్వ తపాలా శాఖ ఆయన పై ఓ స్టాంపును విడుదల చేసింది.

# అత్యధికంగా అమ్ముడైన 'హారీ పోట్టర్' అద్భుత రచనలు

ప్రపంచ సాహిత్య చరిత్రలో "హారీ పోట్టర్" నవలలు సృష్టించిన ప్రభంజనం అద్భుతం, ఆశ్చర్యకరం. హారీ పోట్టర్ శ్రేణిలో వచ్చిన ఏడు నవలలు ఆబాలగోపాలాన్ని ఒప్పించి మెప్పుపొందడం గొప్ప విషయం. ప్రజాదరణను దృష్టిలో పెట్టుకుని 2012లో యూకె ప్రధాన మంత్రి డెవిడ్ కామరూన్ చొరవతో జె. కె. రౌలింగ్ రచించిన హారీ పోట్టర్ నవలా శ్రేణి పుస్తకాలకు మరింత గౌరవం, ప్రచారం కల్పించడానికి ప్రతి ఏట 02 మే రోజున "అంతర్జాతీయ హారీ పోట్టర్ దినోత్సవం (ఇంటర్నేషనల్ హారా పోట్టర్ డే)" పాటించడం ప్రారంభం అయ్యింది. 1997తో మొదలు 2007 వరకు వరుసగా ఏడు సీరియల్ ఫాంటసీ నవలలు మార్కెట్లోకి రావడం, క్షణాల్లో లక్షల కాపీలు అమ్ముడు పోవడం చకచకా జరిగిపోయాయి. హారీ పోట్టర్ నవలల ప్రభంజనం నేటికీ తగ్గలేదంటేనే ఆ సాహిత్య మహిమ ఎంతటిదో అర్థం చేసుకోవచ్చు. హారీ పోట్టర్ నవలలు ఏకంగా 600 మిలియన్ల వరకు అమ్ముడుపోవడం వల్ల గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డును సాధించి చరిత్ర సృష్టించింది.

అంతర్జాతీయ హారీ పోట్టర్ దినోత్సవం :

02 మే 1998న జరిగిన బ్యాటిల్ ఆఫ్ హొగార్ట్స్‌కు నివాళిగా ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. 02 మే రోజున అంతర్జాతీయ హారీ పోట్టర్ దినోత్సవం సందర్భంగా ఆ నవలల్లోని పాత్రలకు అనుగుణంగా వేషాలు వేయడం, సంబరాలు చేసుకోవడం, హారీ పోట్టర్ పుస్తకాలు మరో సారి చదవడం, హారీ పోట్టర్ సినిమాలను చూడడం, పుస్తక దుకాణాలు/గ్రంథాలయాలు/అభిమాన సంఘాలు హారీ పోట్టర్ ఆధారిత పోటీలను నిర్వహించడం జరుగుతున్నది. హారీ పోట్టర్ కల్పిత కథలోని పాత్రలను గుర్తు చేసుకుంటూ మరథాన్‌లు నిర్వహించడం వరకు తమ అభిమానాన్ని, ప్రేమను వ్యక్తం చేయడం నేటికీ కొనసాగుతున్నది.

రచయిత్రి జె. కె. రౌలింగ్ సాహిత్య సృజన:

రచయిత్రి జొఅన్నె రౌలింగ్ సాధారణ కలం పేరు జె. కె. రౌలింగ్ ఒక గొప్ప సాహితీవేత్తగానే కాకుండా దాతృత్వం కలిగిన ప్రఖ్యాత కాల్పిత కథల రచయిత్రి. 1997లో "హారీ పోట్టర్ అండ్ ది ఫిలాసఫర్స్ స్టోన్" పేరుతో తొలి ఫాంటసీ నవల విడుదల కావడం, ప్రభంజనం సృష్టించడం, దాని తర్వాత వరుసగా మరో ఆరు సీరియల్ నవలలు విడుదల కావడం, 2007లో చివరి హారీ పోట్టర్ నవల "హారీ పోట్టర్ అండ్ ది డెడ్లీ హాల్లోస్" విడుదల కావడం, ఈ మొత్తం ఏడు నవలలు అత్యధికంగా అమ్ముడుపోవడం ఓ అద్భుతమైన సాహిత్య ఘనకార్యం. హారీ పోట్టర్ శ్రేణి ఊహాత్మక కథల పుస్తకాలతో పాటు డ్రామా, యువతకు సంబంధించిన కట్టుకథలు, నేర కల్పిత కథలు లాంటి రచనలు కూడా చేసిన రౌలింగ్ నేటికీ తన రచనలతో సాహిత్య అభిమానుల మనసులు గెలుచుకుంటున్నది. చెడుపై మంచి, చీకటిపై వెలుగుల విజయానికి, న్యాయ పోరాటానికి సూచికగా నిలుస్తున్న హారీ పోట్టర్ కల్పిత కథతో కూడిన నవలలు నేటికీ పౌర సమాజం ప్రేమ, స్నేహం, విధేయతలకు చిరునామాగా నిలుస్తూ విద్య విజ్ఞాన సంపన్న హీరోలైన వారందరూ అన్ని అడ్డంకులను ఛేదించుకుంటూ విజయతీరాలకు చేరతారనే నమ్మకాన్ని అనుభూతి పొందడం ఆశ్చర్యకరం, అభినందనీయం.

# మే డే సందర్భంగా సహాయ వేదిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత నోట్ పుస్తకాల పంపిణీ




హైదరాబాద్/సికింద్రాబాద్,మే01(వుదయం ప్రతినిధి): సికింద్రాబాద్ నియోజకవర్గం సీతాఫల్ మండి లో సహాయ వేదిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత నోట్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని భాగ్యనగర్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సత్యం గౌడ్, జనరల్ సెక్రెటరీ మున్నూరు చందు, సెక్రటరీ బేజాడి కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి ఏసీపీ జైపాల్ రెడ్డి మాట్లాడుతూ వేసవికాలం సెలవులలో పిల్లలు మొబైల్ ఫోన్ల తో కాలయాపన చేయకుండా ఆటపాటల పై శ్రద ఉండాలి, అదేవిదంగా మంచి చదువులతో దేశానికి వన్నె తేవాలని ఆయన ఆకాంక్షించారు. కార్పొరేటర్ సామల హేమ మాట్లాడుతూ అన్ని దానాలలో కెల్లా విద్యా దానం గొప్పదని ఈ మేడే సందర్భంగా చిన్నారులకు బుక్స్ పంపిణీ చేయడం ప్రోత్సాహకారంగా ఉందని ఆమె అన్నారు. ఎస్. అర్ హాస్పిటల్ డాక్టర్ సంజీవరెడ్డి మాట్లాడుతూ ఈ వేసవి సెలవుల్లో పిల్లలు ఆహార విషయంలో జాగ్రత్తగా తీసుకుంటే ఆరోగ్య ఉంటారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఈస్ట్ జోన్ ఏసిపి జైపాల్ రెడ్డి, సిఐ అనుదీప్, డాక్టర్ సంజీవరెడ్డి, సీతాఫల్ మండి డివిజన్ కార్పొరేటర్ సామల హేమ, టి అర్ టి కుమార్, మాదిగ హక్కుల దండోరా గౌరవ అధ్యక్షుడు సాయినాథ్ మాదిగ,బిజెపి నాయకురాలు భానుమతి, మాజీ కార్పొరేటర్ బండారి లత,లింగిశేటి హనుమంతు మున్నూరు తో పాటు చిన్నారులు, టీచర్ అలివేలు తదితరులు పాల్గొన్నారు.

# మేడే స్ఫూర్తితో కార్మిక వర్గం ఐక్యంగా ఉద్యమించాలని సిపిఎం పార్టీ ఏరియా కమిటీ కార్యదర్శి నమిండ్ల స్వామి పిలుపునిచ్చారు



చెన్నరావుపెట,మే01(వుదయం ప్రతినిధి): చెన్నారావుపేట మండల కేంద్రంలో మరియు గ్రామాలలో చెన్నారావుపేట పాపయ్యపేట, ఉప్పరపల్లి, లింగగిరి, లింగాపురం, ఎర్ర జెండలు ఆవిష్కరణల సిపిఎం, వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు, సంఘాల ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని చేయడం జరిగింది.

ఈ సందర్భంగా సిపిఎం పార్టీ ఏరియా కమిటీ కార్యదర్శి నమిండ్ల స్వామి మాట్లాడుతూ.. చికాగోనగర పురవీధుల్లో పని గంటల తగ్గింపు కోసం జరిగిన విరోచిత పోరాటంలో కార్మికులు అసువులు బాసిన సందర్భంగా ఆనాడు కార్మికుల హక్కులకు గుర్తుగా ఎర్రజెండా వెలిసిందని ఆ పోరాటం కాలక్రమేనా ఎనిమిది గంటల పని దినాన్ని సాధించి పెట్టిందని కార్మికులతో 24 గంటలు పనిచేసే దాస్య సుంకలాల నుండి కార్మిక వర్గానికి విముక్తి కలిగించిన పోరాటమే మేడే అని ఆ మేడేను కార్మిక వర్గం ప్రజలందరూ కలిసి జరుపుకోవాలని వారి హక్కులకు భంగం వాటిల్లిన సందర్భంలో ఆ ప్రభుత్వాల మీద పోరాటాలు ఉద్యమాలు చేసి హక్కులను సాధించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు భారతదేశానికి స్వతంత్రం వచ్చే 76 వసంతాలు గడిసిపోతున్న కేంద్రంలో 11 సంవత్సరాల కాలంలో ఏర్పడిన బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ఫ్యాక్టరీలను ప్రైవేటు వ్యక్తులకు దారా దత్తం చేస్తుందని అలాగే బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికుల శ్రమదోపిడి పెరిగిందని పెట్టుబడిదారీ వర్గాలకు కార్మికుల శ్రమను అదనంగా దోచిపెట్టడం కోసం కార్మిక చట్టాల సవరణతో పాటు ఎన్నో పోరాటాలతో సాధించుకున్న పని గంటల తగ్గింపును ఎనిమిది గంటల నుండి 12 గంటలకు పెంచిన ఘనత ఈ బిజెపి ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు గ్రామపంచాయతీ కార్మికులు ఆశాలు అంగన్వాడి ఇతర రంగాల కార్మికుల హక్కులను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని పెరిగిన ధరలకు అనుగుణంగా వారి వేతనాలు పెంచకపోవడం దారుణమని అన్నారు అందుకే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక ఉద్యోగ రైతు కూలీ వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ ప్రజల శ్రమ శక్తిని దోచుకు తింటున్నాయని పాలకవర్గంలో ఉన్నవాళ్లు వేల కోట్ల రూపాయలు సంపాదనకు తెగబడుతూ ప్రజలను అడ్డ విరుస్తూ రాజకీయ పబ్బం కడుపుకోవడం కోసం సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను జో కొడుతున్నారని సంక్షేమ పథకాలు ఏ రోజు పేదలకు న్యాయం చేసేటివి కావాలని తాత్కాలిక ప్రయోజనాల కోసం ప్రజలు వెంపర్లాడకుండా దీర్ఘకాలిక సమస్యల సాధన కోసం రాబోయే రోజుల్లో విప్లవాన్ని జయప్రదం చేసుకోవడం కోసం ప్రజలందరూ ఐక్యంగా పోరాడి వారి హక్కులను కాపాడే కార్మిక వర్గానికి రాజ్యాధికారాన్ని ఇస్తే సమస్యలు పరిష్కారమవుతాయి అని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పరికి మధుకర్ , చెన్నారావుపేట మండల నాయకులు జన్ను రమేష్, ఏరియా కమిటీ సభ్యులు జనార్దన్ రెడ్డి , బిల్లా భూపాల్ రెడ్డి, సిఐటియు నాయకులు అబ్బదాసి అశోక్ కాట స్వామి , లచ్చక్క రామక్క, సాంబయ్య, ఎల్ల స్వామి, సరిత, మమత, యశోద, రాజ్యలక్ష్మి, సప్న, వెంకటమ్మ, యాకయ్య, శ్రీను, రాజు, భాస్కర్, సుధాకర్, చెరలు, సరోజన, కూలీలు రైతులు తదితరులు పాల్గొన్నారు

# ఇచ్చిన హామీ మేరకు స్థలాలున్న అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నాం

**మంత్రి శ్రీధర్ బాబు**



జయశంకర్ భూపాలపల్లి మే 01(వుదయం ప్రతినిధి)ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్లు నిర్మిస్తామని ఆనాడు హామీ ఇచ్చామని, ఇచ్చిన హామీ మేరకు దశలవారీగా స్థలాలున్న అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నట్లు రాష్ట్ర, ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు.గురువారం కాటారం మండలం, ధన్వాడ గ్రామంలో బొడిగె భాగ్య, చేకుర్తి పావని, ఆత్కూరి దుర్గ మరియు తాటి పల్లవి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి శంకుస్థాపన, పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మంథని నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలకు మొదటి విడతలో 1733 ఇందిరమ్మ ఇండ్లు మంజూరైనట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామంలో ఇండ్లు లేని నిరుపేదలను ఎంపిక చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణ కార్యక్రమాన్ని మొదలు పెట్టి దిగ్విజయంగా ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. నిరుపేదలు ఇల్లు కట్టుకోవాలని కన్న కలలు గత 10 సంవత్సరాలలో నెరవేరలేదని అన్నారు. ఆనాటి ప్రభుత్వం ఇండ్ల నిర్మాణం చేయలేదని, ఎన్నో ఏళ్లుగా ప్రజలు ఎదురు చూశారని, అలాంటి వారిని దృష్టిలో పెట్టుకొని ఇల్లు లేని నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. మొదటి దశలో ఇంటి స్థలాలు ఉండి ఇండ్లు లేని వారిని ఎంపిక చేశామని మంత్రి వివరించారు. ఇండ్ల నిర్మాణాలను సబ్ కలెక్టర్ నిరంతర పర్యవేక్షణ చేయాలని సూచించారు. నిర్మాణంలో ఎప్పటికప్పుడు ఇండ్ల ప్రగతి ఫోటోలు పోర్టల్ లో అప్లోడ్ చేయాలని, తప్పుడు ఫోటోలు పోస్ట్ చేస్తే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఏఐ ద్వారా పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని సూచించారు. నిర్మాణ పనులను వేగవంతం చేయాలని గృహ నిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం 400 నుండి 600 ఎస్ఎఫ్టి వరకు పరిమితి ఉందని, కొలతలు పెంచడానికి అవకాశం లేదని మంత్రి స్పష్టం చేశారు. ఎలాంటి అక్రమాలకు తావులేకుండా అర్హులైన ఇండ్లు లేని నిరుపేదలకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో తమ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే కులగణన కార్యక్రమాన్ని చేపట్టి పూర్తి చేసామని తెలిపారు. ఎన్ని విమర్శలు ఎన్ని అడ్డంకులు కల్పించిన ఆలోచన చేసిన విధంగా ప్రభుత్వం లెక్క చేయక, ఎలాంటి ఇబ్బంది జరగకుండా ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించి దేశానికి ఆదర్శంగా నిలిచినట్లు తెలిపారు. సర్వేను అడ్డుకోవాలని చూసిన వాళ్ళు లబ్ధిపొందాలని చూడటం అవివేకమని ఆయన స్పష్టం చేశారు. సర్వే కార్యక్రమం విజయవంతంగా ముగిసి దేశానికి ఆదర్శంగా నిలిచిందని, దేశ వ్యాప్తంగా సర్వే చేయుటకు సహకారం అందిస్తామని తెలిపారు.అనంతరం ఈ సందర్భంగా గ్రామస్థులను ఎమ్మా పిల్లలను ఎక్కడ చదివిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులను హైదరాబాద్, ఢిల్లీకి పంపిస్తానని తెలిపారు. బడిబాట కార్యక్రమాన్ని చేపట్టి బడిఈడు పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించే విధంగా పెద్ద ఎత్తున అవగహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, గృహ నిర్మాణశాఖ పిడి లోకిలాల్,డిఆర్డిఓ నరేష్, డిపిఓ వీరభద్రయ్య, గృహ నిర్మాణ శాఖ ఏఈ రాయలింగు,తహసిల్దార్ నాగరాజు, ఎంపీడీవో బాబు ఎంపీఓ వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ ఉద్యోగుల వేతనాలు రాక ఇల్లు గడవక ఇబ్బందులు

**ఎంపీడీవో చంద్రశేఖర్ వినతి పత్రం**

అందోల్ , మే01(వుదయం ప్రతినిధి): ఉపాధి హామీ పథకంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు వేతనాలు మంజూరు చేయించాలా చూడాలని కోరుతూ గురువారం మెదక్ జిల్లా అల్లాదుర్గం లో ఎంపీడీవో చంద్రశేఖర్ కు ఉపాధి హామీ ఉద్యోగులు వినతి పత్రం అందజేశారు. నాలుగు నెలలుగా వేతనాలు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. చాలీచాలని జీతాలతో తమలాంటి ఉద్యోగులకు కుటుంబ పోసిన భారంగా మారిందని, వెంటనే ప్రభుత్వం నాలుగు నెలల పెండింగ్ జీతాలు వెంటనే విడుదల చేసి ఆదుకోవాలని వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ సుధాకర్ టి ఏ ,లు రాహుల్, సాయి, తదితరులున్నారు.ఉపాధి హామీ ఉద్యోగుల వేతనాలు మంజూరు చేయించండి



ఉపాధి హామీ ఉద్యోగుల వేతనాలు కోసం ఎంపీడీవో చంద్రశేఖర్ వినతి పత్రం

# దమ్మపేట మండలంలో ఎమ్మెల్యే జారె సుడిగాలి పర్యటన



దమ్ము పేట, మే01(వుదయం ప్రతినిధి): దమ్మపేట మండలంలో పర్యటించిన గౌరవ శాసన సభ్యులు జారె ఆదినారాయణ ముందుగా గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో ప్రజాపాలన నిర్వహించారు అనంతరం పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపి పలువురు విద్యార్థులను అభినందించారు ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా క్యాంపు కార్యాలయంలో వేడుకలు నిర్వహించి పలు గ్రామాలకు చెందిన గ్రామపంచాయతీ సిబ్బందిని సన్మానించారు అనంతరం నాగుపల్లి గ్రామంలో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల నందు వేసవి క్రీడా శిక్షణ తరగతులను ప్రారంభించారు అనంతరం చలమప్పగూడెం కొమ్ముగూడెం గ్రామాలలో ఇటీవల వివాహం జరిగిన నూతన వధూవరులను ఆశీర్వదించారు గణేష్ పాడు వద్ద జరుగుతున్న బీటి రహదారి నిర్మాణ పనులు పరిశీలించారు మొద్దులగూడెం గ్రామంలో మొరంపూడి వెంకటేశ్వరరావు గారి కుమారుడి వివాహ వేడుక రిసెప్షన్ రాచూరుపల్లి పంచాయతీ దిబ్బగూడెం గ్రామంలో మాజీ ఎంపీటీసీ నాయుడు శ్రీను గారి కుమారుడి వివాహ రిసెప్షన్ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు మొద్దులగూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇంటికి అర్హురాలైన దేవర్ల చెన్నమ్మ గారి ఇంటి స్థలాన్ని పరిశీలించారు చలమప్పగూడెం గ్రామంలో అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న మాజీ సర్పంచులు నారబోయిన నరసింహారావు గారు బండారి సురేష్ గారిని పరామర్శించారు

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# రబింద్రాలో విజయోత్సవం

**100 శాతం ఉత్తీర్ణత**





ముథోల్, ఏప్రిల్30 (వుదయం ప్రతినిధి) ముథోల్ లోని రబింద్ర ఉన్నత పాఠశాలలో, పదవ తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించడంతో విజయోత్సవం నిర్వహించారు. ఇటీవలే ప్రకటించిన పదవతరగతి ఫలితాల్లో రబింద్రా విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. మొత్తం 92 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా అందరూ ఉత్తీర్ణత సాధించారు. 579 మార్కులతో బి. ఉమా మహేశ్వరి స్కూల్ టాపర్ గా నిలిచింది. 500ల మార్కులకు పైగా 72 మంది విద్యార్థులు సాధించారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన సుమారు 50 మంది, 540పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు పాఠశాల తరుపున సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి తల్లిదండ్రులు వచ్చి, పాఠశాలను మేనేజ్మెంటు, ఉపాధ్యాయులను ఎంతగానో పొగిడారు.

తల్లి దండ్రులను కూడా సన్మానించారు. తదనంత పాఠశాల ప్రిన్సిపల్, కరస్పాండెంట్, మేనేజ్మెంట్ వారు విద్యార్థులను, ఎంతగానో పొగిడారు. ఉపాధ్యాయులను సన్మానించారు. మారుమూల ప్రాంతంలో ఇలాంటి ప్రతిభను చూపేలా అన్ని రకాల వసతులను కార్పొరేట్ స్థాయిలో విద్యను అందిస్తున్నామని అన్నారు.

# గ్రామ అభివృద్ధికి సొంత డబ్బులతో సీసీ రోడ్డు నిర్మాణం పనులు

**కార్యకర్తలకు నేనున్నానని భరోసా ఇస్తున్న నాయకుడు**



అందోల్ , మే01(వుదయం ప్రతినిధి): గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తూ, ప్రజలకు కార్యకర్తలకు ఎలాంటి ఆపద వచ్చిన నేనున్నానని, మంచి మనస్తత్వం ఉన్న మనసున్న మారాజు.. మెదక్ జిల్లా అల్లాదుర్గం మండలంలోని రెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఉప్పరి సాయికుమార్. మధ్య తరగతి కుటుంబానికి చెందిన ఉప్పరి సంగమ్మ, వెంకయ్య ఏకైక కుమారుడు సాయికుమార్, సంగారెడ్డిలో నివసిస్తూ, ప్రజలకు ఆపదలో సేవలందించేవాడు .తన సొంత గ్రామానికి సేవ చేయాలనే సంకల్పంతో ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తూ మంచి పేరు తెచ్చుకున్నాడు. రాజకీయాలపై ఆసక్తి పెంచుకొని ప్రజలకు సేవ చేయాలని సంకల్పంతో 2019 లో మండల పరిషత్ ఎన్నికల లో తన భార్యను, ఎంపీటీసీగా బిఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేయించి విజయం సాధించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ గ్రామ అభివృద్ధికి పాటుపడుతూ, కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని విధాలుగా తోడ్పాటు అందిస్తున్నారు, టిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడిగా కొనసాగుతూ పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటూ, పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ కార్యకర్తలకు అందుబాటులో నిలుస్తున్నాడు. గ్రామంలో ఎన్నో స్వచ్ఛంద కార్యక్రమాలు చేస్తూ రాజకీయ నాయకుడిగా ప్రజా సేవకుడుగా గ్రామ ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్నాడు.. గ్రామంలో మరణించిన కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటూ 5000 రూపాయల ఆర్థిక సాయం అందిస్తున్నాడు. టిఆర్ఎస్ పార్టీ అధికారంలో లేకున్నా తన సొంత ఖర్చులతో పలు కాలనీలో కార్యకర్తల ఇంటిముందు సిసి రోడ్లు వేయించారు. తన పుట్టిన గ్రామానికి సేవ చేయాలనే సంకల్పంతో పనిచేస్తున్న సాయికుమార్ ను ప్రజల కష్టసుఖాలను తెలుసుకున్న నిజమైన నాయకుడని గ్రామస్తులు అభినందిస్తున్నారు.

# మండల వ్యాప్తంగా రెపరెపలాడిన మేడే జెండాలు.



ఖానాపురం మే01(వుదయం ప్రతినిధి): మేడే సందర్భంగా మండలంలోని 21 గ్రామపంచాయతీల పరిధిలోని వివిధ రకాల పనులు చేస్తున్న కార్మికులతోపాటు గ్రామపంచాయతీ వర్కర్ యూనియన్ అధ్యక్షుడు షేక్ ఉస్మాన్ పాష మేడే జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అన్ని యూనియన్ల కార్మికులు జిపి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కార్మికులకు సన్మానం



బెల్లంపల్లి, మే1(వుదయం ప్రతినిధి) ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా గాయత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇందారం ఓపెన్ కాస్టు గని సీనియర్ సింగరేణి కార్మికులు గట్టు రాజయ్య, మెనుగు రాజా నర్సులను శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థపక అధ్యక్షుడు కంబాల నర్సయ్య మాట్లాడుతూ. కార్మికుల కృషితోనే దేశ నిర్మాణం సాధ్యమవుతుందని అన్నారు. ప్రపంచ కార్మికులందరికి మేడే శుభాకాంక్షలు తెలిపారు.

కార్యక్రమంలో ఐకెపి ఓసి కార్మికులు ఉదయ్, నాగరాజు,బిళ్ళ రాజేందర్,శ్రీనివాస్, రవీందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబలకు అండగా ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



రాయపర్తి మే 1 (వుదయం ప్రతినిధి):మండల కేంద్రంలో తో రాగన్న గూడెం, సన్నూరు గ్రామాలలో ఇటీవల ఎండీ మైనొద్దీన్ గారు, చిన్నల సోమయ్య, సిరికొండ ముకుంద రెడ్డి, మాడిపేది పూలమ్మ, వద్ల సోమయ్య అనారోగ్యం తో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాసరెడ్డి పరామర్శించి, ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ లను అందించారు.ఈ కార్యక్రమం లో %ూ==% ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్,మండల పార్టీ నాయకులు ఎలామంచ శ్రీనివాస్ రెడ్డి, పరుపాటి రవీందర్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, పెరటి యాదవ రెడ్డి స్థానిక నాయకులు బందెల బాలరాజ్,గారే నర్సయ్య,ఐత రామ్ చందర్,ముద్రబోయిన సుధాకర్, చందు రామ్,చిన్నల ఉప్పలయ్య, యాదగిరి,యూత్ నాయకులు ఎల్లస్వామి, సాయి గౌడ్, ఉబ్బని సింహాద్రి, పెద్దగోని జీవన్ గౌడ్, చందు లక్ష్మణ్,ఉబ్బని మధు, ఉబ్బని కిషోర్, రాజేష్, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కార్మిక దినోత్సవ వేడుకలు



పెద్దవంగర, మే 1 (వుదయం ప్రతినిధి):కార్మిక దినోత్సవ వేడుకలను మండల వ్యాప్తంగా గురువారం ఘనంగా జరుపుకున్నారు. పోచంపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ లో నిర్వహించిన వేడుకల్లో డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగరాజు జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్మికుల ఐక్యత వర్ధిల్లాలని అంటూ నినాదాలు చేస్తూ స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..కార్మికుల హక్కుల సాధన కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలన్నారు. కార్మికులు చాలిచాలని వేతనాలతో కాలం వెల్లదీస్తున్నారు. ప్రతీ కార్మికునికి ప్రభుత్వ పరంగా రావాల్సిన అన్ని లాభాలను సమకూర్చాలని కోరారు. కార్మికుల హక్కుల సాధనకు కలిసికట్టుగా పోరాడాలని పిలుపునిచ్చారు. కాగా మండల వ్యాప్తంగా జరిగిన మే డే వేడుకల్లో ఆటో యూనియన్, భవన నిర్మాణ కార్మిక యూనియన్ నాయకులు జెండా ఎగురవేశారు. కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో డివిజన్ కోశాధికారి రవికుమార్, ఉపాధ్యక్షుడు రాజశేఖర్, కట్టర్స్ హరీష్, పాషా, అంజల చారి, ఈదురు శ్రీనివాస్, రాంపాక కిరణ్ కుమార్, ధర్మాపు వెంకన్న, ఈదురు శ్రీను, సుంకరి రమేష్, చిలుక పవన్ తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలకు నష్టపోయిన వారి పూర్తి నివేదిక సిద్ధం చేసి తక్షణమే అందజేయాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి మే 01(ప్రుదయం (ప్రతినిధి) అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలు, ఇళ్లకు సంబంధించిన పూర్తి నివేదికలు సిద్ధం చేసి తక్షణమే అందజేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం అకాల వర్షాలు, దెబ్బతిన్న ఇండ్లు, పంటలు వాతావరణ శాఖ యాప్ ద్వారా రైతులకు తక్షణ సమాచారం అందజేయుట తదితర అంశాలపై రెవెన్యూ, డిఆర్డీఏ, పౌర సరఫరాలు, మార్కెటింగ్, వ్యవసాయ, సహకార శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాల వల్ల ధాన్యం తడవకుండా రక్షణ చర్యలు చేపట్టేందుకు అన్ని కొనుగోలు కేంద్రాల్లో రైతులకు టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని మార్కెటింగ్ అధికారిని ఆదేశించారు. డిఆర్డీఏ, సహకార శాఖల అధికారులు కొనుగోలు కేంద్రాల్లో ప్యాడి క్లీనర్లు, మాయిశ్చర్, టార్పాలిన్లు, గన్నీలు, వేయింగ్ యంత్రాలు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో రైతులకు తక్షణ సహాయ సహకారాలు అవసరమని జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వాతావరణ శాఖ నుండి వచ్చే సూచనలు, సలహాలు యాప్ ద్వారా ఎప్పటికప్పుడు రైతులను అప్రమత్తం చేయాలని, తద్వారా రైతులు ముందస్తు చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంటుందని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. పంటలు నష్టం వివరాలను వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులు, ఇండ్ల నష్టం అంచనాలను తహసీల్దార్లు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిహారం కొరకు సిఫారసు చేసేందుకు నివేదికలు అందజేయాలని ఆదేశించారు. ప్రతి మండలంలో నష్టపోయిన కుటుంబాల వివరాలు, పంటల నష్టం వివరాలను సమగ్రంగా పంపించాలని సూచించారు. ప్రజలు ఇబ్బందులు పడకుండా అన్ని శాఖల సమన్వయంతో వ్యవహరించాలని ఆదేశించారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డిఆర్డీఓ నరేష్, పౌర సరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్, డిఎం రాములు, మార్కెటింగ్ అధికారి కనక శేఖర్, సహకార అధికారి వాలియా నాయక్, వ్యవసాయ అధికారి వీరు నాయక్, ఆర్డీఓ రవి, అన్ని మండలాల తహసీల్దార్లు, పాక్స్ సీఈఓలు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటీయుసి ఆధ్వర్యంలో ఘనంగా మే డే

-గోవర్ధన్ మీయపురం తెలంగాణ భవన నిర్మాణం కార్మిక సంఘం వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి.



నర్సంపేట మే 1 (ప్రుదయం (ప్రతినిధి) ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా నర్సంపేట లోని ద్వారకపేట లో కార్పెంటర్ సంఘం వద్ద ఏఐటీయూసీ వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి, కార్పెంటర్ సంఘం అధ్యక్షుడు కాసోజుల బ్రహ్మచారి లు జెండా ఆవిష్కరణ చేసి అనంతరం గోవర్ధన్ మీయపురం మాట్లాడుతూ కేంద్రం లో అధికారం లో ఉన్న బీజేపీ దేశ వ్యాప్తంగా కార్మిక చట్టాలను కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా మారుస్తూ, పనిగంటలు, పెంచుతూ, శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారని ఈ విధానాలను వ్యతిరేకంగా కార్మిక వర్గం ప్రయోజనాల కోసం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ కార్మికుల కు ఎల్లవేళలా కాపడుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కల్లెపెల్లి రమణాచారి, సుధాకర్, వాసుదేవ చారి, ఆలుగొజు వెంకటనారాయణ, రాజుకుముందం, లు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో అసలైన భాగస్వాములు

కార్మికులుమేడే శుభాకాంక్షలులి



శాయంపేట 01 (ప్రుదయం (ప్రతినిధి) అభివృద్ధిలో అసలైన భాగస్వాములు శ్రామికులని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు ఈరోజు శాయంపేట మండల కేంద్రం లో ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా ఐ ఎన్ టి యు సి మండల అధ్యక్షులు మారపల్లి రాజేందర్ గారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో నిరుపేద కార్మికులకు పండ్లు మరియు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగినది ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ లాభాలే ధ్యేయంగా అతి తక్కువ వ్యయంతో కార్మికులను వెట్టి చాకిరి చేయిస్తున్న యాజమాన్యంపై పోరాటాలు చేసి రోజువారి పని దినాన్ని 8 గంటలకు అమల్లోకి తెచ్చి న ఘనత కార్మికుల ఐక్యతకు నిదర్శనం కర్షక రైతు కూలీలకు అండగా ఉపాధి హామీ పథకాన్ని తీసుకువచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుంది కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ కూలీల కు పెంచిన దినసరి కూలి 300 రూపాయలను వెంటనే అమలులోకి వచ్చేలా కృషి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు చిందం రవి, దుబాస్ కృష్ణమూర్తి మారేపల్లి రాజు కట్టయ్య బాసని రవి మార్గంధేయ ప్రపంచ రెడ్డి అక్షపాక రాజు రాము పరమేశ్వర్ రమేష్ కోల శీను వీరన్న తదితరులు పాల్గొన్నారు

# ఆదివాసీల అంతం కోసమే కేంద్ర ప్రభుత్వ కుట్ర

-ఆపరేషన్ కగార్ ను నిలిపి వేయాలి.

-లితుడుందెబ్బ డిమాండ్



కొత్తగూడ ఏప్రిల్ 29(ప్రుదయం (ప్రతినిధి ):ఆదివాసీ ల భూభాగం లోని అడవి బిడ్డల కాళ్ళ కింద ఉండబడిన వనరులను,విలువైన ఖనిజ సంపదను కార్పొరేట్ కంపెనీలకు దోచి పెట్టేందుకు,సిద్దపడి బీజేపీ పార్టీ కేంద్ర ప్రభుత్వం ఆదివాసుల ఆవాస నివాస ప్రాంతం లోకి మిల్టరీ,సి ఆర్ పి యఫ్,కోబ్రా,బ్లాక్ కామెండో బలగాలను దించి ఆదివాసీల స్వేచ్ఛకు భంగం వాటిల్లే విధంగా,ఇష్టా రాజ్యాంగ ఆదివాసీల పై ఉక్కుకోత కోస్తుందని, పౌర హక్కుల ను కాలరాస్తూ, అభ్యుల్లేలను సృష్టిస్తూ ఆదివాసీలని అంతం చేయాలనే కుయుక్తులు పన్నుతుందని కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ఈ దమనకాండను ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ తీవ్రంగా ఖండిస్తుందని, ఆదివాసుల పై వనరుల దోపిడీ కోసం జరుగుతున్న దుర్ఘటనలు యావత్ పౌర సమాజం ముక్తకంఠం తో వ్యతిరేకించి ఆపరేషన్ కగార్ ను నిలిపివేసే వరకు తమ నిరసన ను తెలిపాలని కర్రె గుట్టలనుండి సాయుధ బలగాలను వెంటనే వెనుకకు రప్పించెందు కు హక్కుల సంఘాలు,బిజేపేతర రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వం పై పోరాటాలు చేయాలని మంగళవారం కొత్తగూడ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణములో అధ్యక్షతన జరిగిన కగార్ వ్యతిక సమావేశం లో జిల్లా అధ్యక్షులు కుంజ నర్సింగరావు డిమాండ్ చేశారు. ఈ సమావేశం లో సిద్దబోయిన నగేష్ మల్లెల సురేష్ ప్రశాంత్,బంగారు సారంగ పాణి,భూపతి రమేష్ లు పాల్గొన్నారు.

# చికాగో అమరుల స్ఫూర్తి తో పోరాడుదాం

-ఐ ఎఫ్ టీ యూ జిల్లా సహాయ కార్యదర్శి పసునూరి రాజమల్లు

-ఇఫ్టు ఆధ్వర్యంలో ఘనంగా మే డే జెండా ఆవిష్కరణ







కొత్తగూడ మే 01( ప్రుదయం (ప్రతినిధి ): చికాగో అమరుల స్ఫూర్తితో కార్మికుల హక్కులకై పోరాడుదామని ఐ ఎఫ్ టి యు జిల్లా సహాయ కార్యదర్శి పసునూరి రాజమల్లు అన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవం 139వ "మే"డే వేడుకలను (ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో వర్షం ను సైతం లెక్క చేయకుండా కొత్తగూడ మండల కేంద్రంలో, లదాయిగడ్డ, ముస్మి గ్రామ సెంటర్ లో ఘనంగా నిర్వహించారు.కొత్తగూడ ఎఫ్ సి ఐ గోదాం లో మల్లారెడ్డి జెండా ఆవిష్కరణ చేశారు.స్థానిక ఇఫ్టు జెండా గద్దె పై బైక్ మెకానిక్ యూనియన్ అధ్యక్షులు కృష్ణ ఇఫ్టు జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఐ ఎఫ్ టీ యూ జిల్లా సహాయ కార్యదర్శి పసునూరి రాజమల్లు మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం ప్రభుత్వం మీద రాజిలేని పోరాటాలు చేయాలని, పోరాడితే పోయేదీ ఏమిలేదని, సంగటిత, అసంగటిత రంగాల లో కార్మికులు లక్షలాది కార్మికుల కి ఎలాంటి భద్రత,రక్షణ లేకుండా, సరైన వసతి లేకుండా పని చేస్తున్నారని, హమాలీ కార్మికుల సంక్షేమ%శ% కోసం బోర్డు ఏర్పాటు చేయాలని ఇఫ్టు ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించిన చరిత్ర ఇఫ్టు కి ఉన్నది అని, నేడు కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలని రద్దు చేసి కేవలం 4 చట్టం గా మార్చిందని, కార్మికుల హక్కులని కాల రాసిందని, ధనవంతుల కోసం ఫ్యాక్టరీ యాజమాన్యం కోసం కార్మికుల ని కట్టుబానిసగా, వెట్టి చాకిరీ చేసుకునే చట్టాలని చేసిందని, కార్మికుల సంక్షేమ%శ% పూర్తి గా మరిచివేసిందని ఆవేదన వ్యక్తం చేసినారు. అందుకే కార్మికులు చికాగో కార్మికుల ని స్ఫూర్తి గా తీసుకొని పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు భూక్య రాంసింగ్,బాలు, సాంబయ్య,పి ఓ డబ్ల్యూ నాయకురాలు ఆగబోయిన నర్సక్క,పి వై ఎల్ మండల కార్యదర్శి తాళ్ల పెల్లి ప్రభాకర్, ఆదర్శ గ్రామ పంచాయతీ నాయకులు అయిలబోయిన నరేష్,సాంబయ్య, పాపయ్య, పాణి, పార్టీ నాయకులు బుజ్జి రాములు జామ్లా, రాంధన్,హమాలీ కార్మికులు, బైక్ మెకానిక్ అసోసియేషన్ నాయకులు,ట్రాక్టర్ యూనియన్ నాయకులు ఇద్దం రాజు, విట్టల జగదీష్,యాకంభ్రం, రాజు,ప్రభాకర్,సంజీవ రావు, సాగర్, కుస వెంకటయ్య,హమాలీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# అనాధ ఆశ్రమంలో వందనపు శ్రీనివాసరావు పుట్టినరోజు వేడుకలు



మధిర మే1 (ప్రుదయం (ప్రతినిధి) మధిర సేవా సమితి ఆధ్వర్యంలో ఆదరణ సేవా ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో వందనపు శ్రీనివాస్ రావు పుట్టిన రోజు సందర్భంగా వారి ఆర్థిక సహకారంతో మధిర పట్టణంలోని నిర్మి హరిత ఆధ్వర్యంలోని ఆదరణ సేవా ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలోని అనాధలకు ఆహార్యులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా వందనపు శ్రీనివాసరావు తో కేకు కటింగ్ చేయించి సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ మధిర సేవా సమితి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేయటం అభినందనీయమని అన్నారు. మధిర సేవా సమితి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేస్తూ ఎంతోమందికి సేవా కార్యక్రమాలు చేసేలా స్ఫూర్తి నివ్వడం గొప్ప విషయమని మధిర సేవా సమితి ఆధ్వర్యంలో మునుముందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ పేదలను ఆదుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరూ వారి పుట్టినరోజులు, పెళ్లిరోజులు కార్యక్రమాలకు అన్నదాన కార్యక్రమాలు చేస్తూ లేని వారికి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మధిర సేవా సమితి అధ్యక్షులు పల్లపోతు ప్రసాదరావు, పౌర సమాచార సేవా కేంద్రం అధ్యక్షులు మహంకాళి వెంకట శ్రీనివాసరావు, లింగంపల్లి అప్పారావు, సామినేని రామనాథం,చల్లా సత్యనారాయణ, కష్టాల నరేష్, చెదే రామ కోటేశ్వరరావు,కుంచం కృష్ణారావు, చలువాది కృష్ణమూర్తి (ఆర్టీసీ రిటైర్డ్),ఓట్ల సైదులు, గాలి ప్రసాద్, జిల్లా రాధాకృష్ణమూర్తి, నేరెళ్ల శ్రీనివాసరావు, నకిరి కంటి గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రమజీవుల పోరాటాలకు దిక్సూచి మేడే ఎం సిపిఐ (యూ ) ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు.

మే డే స్ఫూర్తితో దోపిడీ పాలకవర్గ వినాశకర విధానాలపై ప్రజా ఉద్యమాలను ఉధృతం చేయాలి.

ఎంసీ పి ఐ (యు) జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పెద్దారపు రమేష్ పిలుపు.



నర్సంపేట మే 1.(ప్రుదయం (ప్రతినిధి) శ్రమజీవుల పోరాటాలకు దిక్సూచిగా మేడే చిరస్థాయిగా నిలుస్తుందని శ్రమజీవులను దోచుకునే దోపిడి పాలకవర్గ వినాశకర విధానాలకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలను ఉధృతం చేయాలని ఎంసిపిఐ (యు) వరంగల్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పెద్దారపు రమేష్ పిలుపునిచ్చారు. ప్రపంచ కార్మిక వర్గదినం మేడే ఉత్సవాలలో భాగంగా నర్సంపేట పట్టణంలో కారల్ మార్క్స్ కాలనీ, జ్యోతిబసు నగర్ కాలనీలో పెద్దారపు రమేష్ జెండా ఎగరవేసి మాట్లాడారు. నర్సంపేట పార్టీ కార్యాలయం ఆవరణలో డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ ఎండి రాజాసాహెబ్ మాదన్నపేట, నాగుర్లపల్లి గ్రామాల్లో డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, అంగడి సెంటర్ లోని ఓంకార్ విగ్రహం వద్ద రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాబూరావు, నర్సంపేట మున్సిపల్ కార్యాలయం ముందు ఏఐసిటియు జెండాను జిల్లా అధ్యక్షులు ఎండి మాషూక్ ఆరుణ పతాకాలను ఎగరవేశారు. నర్సంపేట మండలంలో రాజ పల్లె మహేశ్వర గార్లగడ్డ తండా రాజుపేట గ్రామాల్లో మేడే ను జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో పార్టీ నాయకులు కే శెట్టి సదానందం, అనుమాల రమేష్, సిరిబొమ్మల భాస్కర్, దొమ్మాటి మల్లయ్య, కందికొండ సాంబయ్య, కర్ని సాంబయ్య, కేశెట్టి శ్రీనివాస్, వక్కల రాజమౌళి, ఆకుల రాజేందర్, గుర్రం రవి, సిరిబొమ్మల భాస్కర్, పాటిబండ్ల హరిబాబు, ఉప్పుల పద్మ, ఉప్పుల వీరస్వామి, కుమారస్వామి, జవాజి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# బి ఆర్ టి యు ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు.





నర్సంపేట మే 1.ప్రుదయం (ప్రతినిధి నర్సంపేట పట్టణంలో బి ఆర్ టి యు ఆధ్వర్యంలో రాష్ట్ర నాయకురాలు నల్లా భారతి, జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు ల ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలను జరుపుకున్నారు. 139 వ మేడే ను పురస్కరించుకొని బి ఆర్ టి యు అనుబంధం సంఘాల ఆధ్వర్యంలో నర్సంపేట వ్యవసాయ మార్కెట్, మున్సిపల్ యూనియన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం, ముందు ప్రైవేట్ స్కూల్స్ డ్రైవర్ యూనియన్ ఆధ్వర్యంలో నెహ్రూ బొమ్మ, దగ్గర ఐస్ క్రీమ్ కార్మికుల ఆధ్వర్యంలో పాత ఎమ్మార్వో ఆఫీస్, ముందు రిక్షా కార్మికులు, పాపు గుమస్తాలు ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్లో ఘనంగా మేడే ఉత్సవాలు జరిపి, జెండాలు ఎగరవేసినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక వర్గానికి రక్షణగా ఉన్న 42 రకాల కార్మిక చట్టాలను సవరించి నాలుగు లేబర్ కోడ్ లుగా చేస్తూ పార్లమెంటులో చట్టాలు చేయడం సరికాదని దీనికి వ్యతిరేకంగా ఈనెల 20న దేశవ్యాప్తంగా సంఘటిత అసంఘటిత కార్మికులు సంఘటితమై సమ్మె చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో హమాలి యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొల్లూరి లక్ష్మీనారాయణ, భవననిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పాలడుగుల రమేష్, దాదువా యూనియన్ రాష్ట్ర నాయకులు పెరుమండ్ల రవి, జిల్లా అధ్యక్షుడు వడిచెర్ల శీను, డివిజన్ అధ్యక్షుడు బొల్లం ప్రసాద్, నాయకులు అన్నం రాజు, గాండ్ల రాములు, కడారి అనిల్, మున్సిపల్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు మాదాసి నర్సింగరావు, గద్దల సమ్మయ్య, అధ్యక్షుడు అల్వాల రాజు, రిక్షా కార్మిక సంఘం గౌరవ అధ్యక్షుడు వేదిగా శ్రీనివాస్, ప్రైవేట్ స్కూల్ డ్రైవర్ యూనియన్ డివిజన్ అధ్యక్షుడు రాజు, ఐస్ క్రీమ్ యూనియన్ అధ్యక్షుడు అన్న బోయిన రాజు, ఈ నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# విద్యుత్ శాఖ సిబ్బంది సేవలు అభినందనీయం

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి మే 01(ప్రుదయం (ప్రతినిధి) విద్యుత్ శాఖ అధికారులు సిబ్బంది సేవలు అభినందనీయమని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు బుధవారం రాత్రి జిల్లాలో కురిసిన అకాల వర్షాలు మరియు ఈదురు గాలులకు విద్యుత్ స్తంభాలు, నియంత్రికలు దెబ్బతిని విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. ఈ నేపథ్యంలో ప్రజలకు ఇబ్బంది కలగకుండా రాత్రివేళల్లో విద్యుత్తు పునరుద్ధరణ పనులు చేపట్టిన విద్యుత్తు అధికారులను, సిబ్బందిని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను అభినందించారు. విద్యుత్ విభాగం సిబ్బంది అర్ధరాత్రి వరకే విరిగిన విద్యుత్తు స్తంభాలు, నియంత్రికలు, విద్యుత్ తీగలు సరిచేయడం వంటి చర్యలు చేపట్టి విద్యుత్ సరఫరాకు త్వరితగతిన విద్యుత్ సరఫరా పునరుద్ధరణ చేపట్టిన చర్యల పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. అకాల వర్షాలు వస్తున్నాయని విద్యుత్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యుత్ స్తంభాలు, తడిసిన గోడలకు విద్యుత్ షాట్ సర్క్యూట్ జరిగే అవకాశాలున్నాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఏదేని విద్యుత్ సమస్య వస్తే విద్యుత్తు అధికారులను సంప్రదించాలని సూచించారు.

# కార్మిక చట్టాల ఫలాలు అందరికి సమానంగా అందినప్పుడే మే డే లక్ష్యం నెరవేరినట్లు



జయశంకర్ భూపాలపల్లి మే 01(ప్రుదయం (ప్రతినిధి) కార్మిక చట్టాల ఫలాలు అందరికి సమానంగా అందినప్పుడే మే డే లక్ష్యం నెరవేరినట్లు అని జిల్లా సీనియర్ సివిల్ జడ్జి న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఏ. నాగరాజు అన్నారు. న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్, కాకతీయ హమాలీ యూనియన్ ఆఫీస్ ల వద్ద మే డే ఉత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. జడ్జి మాట్లాడుతూ కార్మికుల ఆరోగ్యం, భద్రత మరియు పెన్షన్ చాల ముఖ్యమైనవి అని అవి అందరికి అందాలన్నారు. మే డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి. అఖిల, అడ్వొకేట్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వి. శ్రీనివాస చారి, ప్రధాన కార్యదర్శి వి. శ్రావణ్ రావు, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ జి. ప్రియాంక, కార్మిక సంఘాల నాయకులు సాయిలు, రమేష్, మహేందర్, న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లినవ తెలంగాణ రాష్ట్ర వికలాంగుల ఫోరం ఆధ్వర్యంలో దివ్యంగులు కొవ్వొత్తుల ర్యాలీ



వరంగల్ ఈస్ట్ మే 01 (ప్రుదయం (ప్రతినిధి): కాశ్మీర్ లో జరిగిన ఉగ్రవాద దాడుల వల్ల ప్రాణాలు కోల్పోయి అమరులైన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కొవ్వొత్తులతో ర్యాలీ , ఈ ఉగ్రవాద దాడులకు నిరసనగా నల్ల బ్యాడ్జీలతో ర్యాలీని తేది: 30-04-2025 బుధవారం సాయంత్రం 6 గంటలకు నవ తెలంగాణ రాష్ట్ర వికలాంగుల ఫోరం వరంగల్ జిల్లా అధ్యక్షులు గై సతీష్ అధ్యక్షతన దివ్యాంగులు మండి బజార్ నుండి పోచమ్మ మైదాన్ సెంటర్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు %వీణ% అజీమ్ , ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు బండి చక్రపాణి రాష్ట్ర ఉపాధ్యక్షులు గడల రమేష్ హాజరు కావడం జరిగింది. రాష్ట్ర అధ్యక్షులు %వీణ% అజీమ్ ఈ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం దివ్యాంగులు అమరులైన వారి ఆత్మకు శాంతి చేకూరాలని దివ్యాంగులు కొవ్వొత్తుల ర్యాలీతో బయలుదేరి పోచమ్మ మైదాన్ సెంటర్ లో కొవ్వొత్తులతో మౌనం పాటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తిని రాజు, కోశాధికారి డికొండ సాయిరామ్, కమిటీ పెద్దలు బైల గోపి, చెన్నూరి మహేష్, ఎండి సాదిక్, బండారి మహేందర్, రాగి వేణుగోపాల్, మండల అశోక్ అనేక మరియు అనేక మంది దివ్యాంగులు పాల్గొన్నారు.

# జిల్లా పంచాయతీ అధికారి పదవి బాధ్యతలు స్వీకరించిన వీరభద్రయ్య



జయశంకర్ భూపాలపల్లి మే 01(ప్రుదయం (ప్రతినిధి) జిల్లా పంచాయతీ అధికారి పదవి బాధ్యతలను వీరభద్రయ్య స్వీకరించారు జిల్లా పంచాయతీ అధికారిగా పనిచేస్తున్న నారాయణ రావు ఏప్రిల్ 30వ తేదీన పదవి విరమణ చేయగా, ఆయన స్థానంలో డివిజనల్ పంచాయతీ అధికారిగా పనిచేస్తున్న వీరభద్రయ్య పూర్తి అదనపు బాధ్యత లు అప్పగించారు. నూతన జిల్లా పంచాయతీ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన వీరభద్రయ్య గురువారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామీణ అభివృద్ధిలో పరిశుభ్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతి పంచాయతీలో శుభ్రత కార్యక్రమాలు సమర్థవంతంగా అమలవ్వాలని సూచించారు.

# విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తా:

ఇంపాక్ట్ ట్రైనర్ సతీష్ వైద్య



ఎండపల్లి మే 01(ప్రుదయం విలేఖరి): ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకుడు గంప నాగేశ్వరరావు పర్యవేక్షణలో డాక్టర్ ఆదినారాయణ రెడ్డి (ఇంపాక్ట్ జాతీయ ఉపాధ్యక్షులు ) మైండ్ సెట్ ఎక్స్ పార్ట్ ఆధ్వర్యంలో ట్రైన్ ద ట్రైనర్ వర్క్ షాప్ 187 బ్యాచ్ లో విజయవంతంగా ట్రైనింగ్ ముగించుకొని అటెండెన్స్ , అసైన్మెంట్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకుగాను గంప నాగేశ్వరరావు చేతుల మీదుగా సతీష్ వైద్య ఇంపాక్ట్ ఫౌండేషన్ ట్రైన్ ద ట్రైనర్ వర్క్ షాప్ సర్టిఫికెట్ అందుకున్నారు. ఈ సందర్భంగా సతీష్ వైద్య మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమంలో ఎన్నో విషయాలను తెలుసుకోవడం, నేర్చుకున్నానని తాను తెలుసుకున్న, నేర్చుకున్న విషయాలను ప్రభుత్వ పాఠశాలలో , కళాశాలలో చదివే విద్యార్థిని, విద్యార్థులకు చదువులో ఉత్తమ ప్రతిభ కనబరిచేటట్లు వారు మానసికంగా ఒత్తిడికి లోను కాకుండా చదువులో అభివృద్ధి చెందేలా వారికి కావలసిన స్కిల్స్ నేర్పించి వారిలో దాగివున్న ప్రతిభను వెలికి తీసి వారు భవిష్యత్తులో ఏది సాధించాలని అనుకుంటున్నారో దానిపై చక్కటి అవగాహన కల్పించి వారిని ఉత్తమ విద్యార్థిని విద్యార్థులుగా తీర్చిదిద్దేందుకు ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ ద్వారా తన వంతు కృషి చేస్తానని సతీష్ వైద్య తెలిపారు. ఈ విజయానికి సహకారం అందించిన ఇంపాక్ట్ నేషనల్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ సోను,ఆది గురు టీం ఆది నారాయణరెడ్డి ,రాజేశ్వరి పద్మమని నేషనల్ ట్రెజరర్,చక్రి ప్రో రీజినల్ ప్రెసిడెంట్, కోఆర్డినేటర్స్ భవాని , మెంటర్స్ బాలమణి ,జయమ్మ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# పేదలందరికీ ఆత్మీయ భరోసా వర్తింపజేయాలి

**-మహిళలకు నెలకు రూ.2,500 ఇచ్చే మహాలక్ష్మి పథకాన్ని అమలు చేయాలి**
**-మేడే వేడుకల్లో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు తలారి రమేష్**



మధిర, మే, 1 (వుదయం ప్రతినిధి) జాతీయ ఉపాధి హామీ పథకంతో సంబంధం లేకుండా అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తింపజేయాలని సిపిఐ అనుబంధం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు తలారి రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం మండల పరిధి దెందుకూరు గ్రామంలో ప్రపంచ కార్మికుల పర్వదినం మేడే సందర్భంగా సీనియర్ కామ్రేడ్ రిటైర్డ్ రైల్వే ఉద్యోగి తలారి ఏడుకొండలు అమరజీవి కామ్రేడ్ తలారి వెంకటేశ్వరరావు స్మారక స్తూపం వద్ద అరుణ పథకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ,జాతీయ ఉపాధి హామీ పథకంతో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ముడిపెట్టడం సరికాదన్నారు.రైతు భరోసా మాదిరి కూలీ భరోసా పథకాన్ని కూడా ప్రవేశపెట్టి ప్రతి కూలీ కుటుంబానికి ఆర్థిక చేయూతనివ్వాలని కోరారు.ఉపాధి హామీ పథకం పని కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద రూ. 12వేలు ఖాతాల్లో జమ చేయాలని పైలెట్ ప్రాజెక్టుల పేరుతో మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేయటం సరికాదని అన్ని గ్రామాల్లో ఆత్మీయ భరోసా అమలు చేయాలన్నారు.జాతీయ ఉపాధి హామీ పథకంలో రోజుకు రూ.700 కూలీ గిట్టేలా పథక నిబంధనలను సవరించాలని కేంద్ర ప్రభుత్వం పెరిగిన జీవన వ్యయం, నిత్యావసర వస్తువుల పెరుగుదలను ప్రాతిపదిక కూలీ నిర్ణయించాలని రమేష్ కోరారు.రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డు లేని వారందరికీ రేషన్ కార్డు,ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని,మహిళలకు నెలకు రూ.2,500 ఇచ్చే మహాలక్ష్మి పథకాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయాలని,జాతీయ ఉపాధి హామీ పథకాన్ని మున్సిపాలిటీల్లో కూడా అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ దెందుకూరు గ్రామ శాఖ కార్యదర్శి కొండూరు నాగేశ్వరరావు,తలారి నాగేంద్రమ్మ,దయామని, కనవర్తి స్వామి, వెంకటరమణ,తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ కార్మిక సెలవు దినం నారాయణపేటకు వర్తించదా..?

**టి యు సి ఐ జిల్లా నాయకులు కాశీనాథ్**






నారాయణపేట టౌన్ మే 01 (వుదయం ప్రతినిధి) ప్రపంచ కార్మికుల దినం మే డే నారాయణపేట మున్సిపాలిటీ కి వర్తించదా అని టియుసిఐ జిల్లా నాయకులు కాశీనాథ్ ప్రశ్నించారు. ప్రపంచవ్యాప్తంగా కార్మికులకు మే 1వ తేదీనాడు సెలవు ఉంటుంది. కానీ నారాయణపేట జిల్లా కేంద్రంలో మున్సిపల్ కార్మికులు కొత్త బస్టాండ్ దగ్గర రోడ్డు డివైడర్ కు మొక్కల కటింగ్ చేసే పనిలో ఉన్నారు. మే డే లేబర్ దినం రోజు కార్మికులకు సెలవుదినంగా ప్రభుత్వం ప్రకటించినప్పుడు, ప్రపంచ కార్మిక దినోత్సవం రోజు ప్రపంచవ్యాప్తంగా కార్మికులకు సెలవు, ఇది నారాయణపేట మున్సిపల్ కార్మికులకు వర్తించదా అని ఆయన ఈ సందర్భంగా అడిగారు. ప్రభుత్వ అధికారులు, మున్సిపల్ కమిషనర్ ఉల్లంఘించి, మున్సిపల్ కార్మికులను విధుల్లో పెట్టడం ప్రభుత్వ అధికారులకు తగునా అన్నారు. కార్మికుల సంక్షేమం చూసే లేబర్ డిపార్ట్మెంట్ కూడా నారాయణపేట జిల్లాలో ఆచూకీ లేకుండా పోయింది అని పేరుకు మాత్రమే జిల్లా ఆఫీసును నారాయణపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేశారన్నారు. లేబర్ ఆఫీస్ కి వెళ్లే కార్మికులు అధికారులు లేక నిరాశతో వెను తిరిగిన రోజులెన్నో ఉన్నాయని ఉన్నత స్థాయి అధికారులు లేబర్ కార్యాలయంలో పూర్తిస్థాయి సిబ్బంది ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.కార్మికులకు ఉన్న చట్టాలు అమలు చేయడంలో ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. కార్మిక చట్టాలను సమగ్రంగా అమలు చేసి కనీసం వాళ్లకు దక్కాల్సిన హక్కులు, స్వేచ్ఛ దొరికే అవకాశం అధికారులు కల్పించాలని ఆయన కోరారు. చట్టాలను ఉల్లంఘించే అధికారులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో టియుసిఐ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని జిల్లా నాయకులు కె. కాశీనాథ్ తెలిపారు.


# కార్మికులు పోరాడి సాధించుకున్న రోజు మేడే : కూరపాటి శ్రీనివాసరావు



మధిర, మే1 (వుదయం ప్రతినిధి) కార్మికులు పోరాడి సాధించుకున్న రోజు మేడే అని ప్రైవేట్ ఎలక్ట్రిషన్ అధ్యక్షులు కూరపాటి శ్రీనివాసరావు అన్నారు. మే డే సందర్భంగా గురువారం మధిర పట్టణంలో ప్రధాన రహదారిలో ప్రైవేటు ఎలక్ట్రిషన్ సభ్యులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుడు చెమట చుక్కలను, రక్త మాంసాలను కరిగించి పని చేస్తేనే ఈ ప్రపంచం ముందుకు సాగుతుంది. వారి శ్రమకు తగిన గుర్తింపు ఇప్పు జరుపుకునే పండుగే కార్మిక దినోత్సవం. మేడే కార్మికుల ఐక్యత, పోరాటాలకు నిదర్శనంగా నిలున్నుంది. పెట్టుబడిదారీ వ్యవస్థ ఉన్నంత వరకు శ్రమదోపిడీ సర్వసాధారణం. కార్మిక చట్టాలను పారిశ్రామిక రంగం లో అమలు కోసం పోరాటం అవసరం.ముఖ్యంగా కార్మికుల శ్రమకు తగిన గుర్తింపు ఇప్పు ఎనిమిది గంటల పని దినం అమల్లోకి రావడంతో జరుపుకునే పండుగే కార్మిక దినోత్సవం. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మధిర స్వాతి ఎలక్ట్రికల్ అధినేత మధిర సేవా సమితి అధ్యక్షులు పల్లపోతు ప్రసాదరావు హాజరై అన్నివేళలా ప్రైవేట్ ఎలక్ట్రిషన్ సభ్యులకు అండగా ఉంటామని ఇదే విధంగా ప్రైవేట్ ఎలక్ట్రిషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేన్నా ముందుకు సాగాలని అభినందించారు.ఈ కార్యక్రమంలో తిరునగిరి నాగరాజు, రెడ్డి, పాసికంటి గాంధీ, పిల్లమర్రి ప్రసాద్,వేమిరెడ్డి వెంకటేశ్వర్రెడ్డి, రఘు తదితరులు పాల్గొన్నారు

# దమ్మపేటలో ఘనంగా మే డే







మే 1 దమ్మపేట, (వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండల కేంద్రంలో సిపిఐ ఆధ్వర్యంలో 139వ మే డే వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది (ఏఐటీయూసీ) జిల్లా కార్యవర్గ సభ్యులు అమరజీవి కామ్రేడ్ యార్లగడ్డ భాస్కరరావు విగ్రహానికి అన్ని రంగాల యూనియన్ నాయకులు పూలదండ వేసి నివాలులు అర్పించిన అనంతరం సిపిఐ దమ్మ పేట మండల కార్యదర్శి సంకిపాక ధర్మ ఏఐటీయూసీ మండల కార్యదర్శి జెబావర రాము మాట్లాడుతూ సంఘటిత అసంఘటిత కార్మికులు కు ముందుగా 139 వ మేడే శుభాకాంక్షలు. రోజుకు 18 గంటల పని దినాల్ని 8 గంటలకు తగ్గించాలని 1886 వ సంవత్సరం లో అమెరికాలో చికాగో అనే నగరం లో హే మార్కెట్ లో జరిగిన కార్మికుల ప్రదర్శన ఈ మేడే పుట్టుకకు పునాది వేశారు. కార్మికులకు 8 గంటల పని దినాలు కావాలి అని 1886 మే 1 న చాలా మంది కార్మికులు పోరాటం తల పెట్టేరు వాటికి మద్దతుగా 4రోజుల తరువాత చికాగో నగరం లో గల హే మార్కెట్ లో చాలా మంది కార్మికులు పాల్గొని ప్రదర్శన నిర్వహించారు. ఆ ప్రదర్శన కార్మికుల పై పోలీస్ వారు వారి పై కాల్పులు జరిపారు ఆ కాల్పులలో కొంత మంది కార్మికులు చనిపోవడం జరిగింది హే మార్కెట్ రక్తం తో తడిసిపోయింది ఆ నెత్తిటి సాక్షిగా కార్మికులు ఆ నెత్తుటి లో వారి దుస్తులను ముంచి ఆ దుస్తులను పైకి ఎత్తి ఉద్యమం సాగించారు చికాగో నగరం లో చనిపోయిన కార్మికుల గుర్తుగా మే 1 న కార్మికుల దినోత్సవం గా జరుపుకోవాలని ప్రపంచ దేశాలు ఒప్పందం చేశాయి అందుకే మే 1 న కార్మికులకు సెలవు దినంగా ప్రకటించారు. జోహార్లు చికాగో మృత వీరులకు, మేడే వర్ధిల్లాలి, ప్రపంచ కార్మికులారా ఏకంకండి, సాధిస్తాం అమరులార మీ ఆశయాలను. సాధిస్తామని వారన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యుడు తంగళ్ళమూడి శివకృష్ణ, మండల సహాయ కార్యదర్శులు బత్తుల సాయి, యార్లగడ్డ మణికంఠ,దొంగ లక్ష్మీనారాయణ, షేక్ జాన్ బి, నక్క నాగమణి, గాజులబోయిన కృష్ణవేణి, కొరం ప్రసాద్, మెండు వీరస్వామి, నాగార్జున, నల్ల ప్రసాద్, శ్రీను, వెంకటేష్, గ్రామపంచాయతీ కార్మికులు అధ్యక్షులు, అన్నవరం, ఆటో కార్మికులు రమేష్, మౌలాలి, పెయింటర్స్ కార్మికులు సత్యనారాయణ, వెంకటేశ్వరరావు, కోటి, అసంఘటిత సంఘటిత కార్మికులు తదితరులు పాల్గొన్నారు

# మధిర ఇండోర్ స్టేడియంలో వేసవి క్రీడా శిక్షణ శిబిరం ప్రారంభం



మధిర, మే1 (వుదయం ప్రతినిధి) మధిరలో గల ఇండోర్ స్టేడియంలో వేసవి క్రీడా శిక్షణ శిబిరం మధిర మండల విద్యాశాఖ అధికారి వై. ప్రభాకర్, మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సురంశెట్టి కిషోర్, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు మిరియాల రమణగుప్త గురువారం ప్రారంభించడం జరిగినది. ఈ సందర్భంగా మధిర మండల విద్యాశాఖ అధికారి వై.ప్రభాకర్ మాట్లాడుతూ అవకాశాన్ని క్రీడాకారులు విద్యార్థిని విద్యార్థులు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు మల్లాది వాసు, కాంగ్రెస్ నాయకులు పాడిబండ్ల సత్యం బాబు, డివిజన్ కాంగ్రెస్ నాయకులు కర్నాటి రామారావు, షేక్ బాజీ, అడ్మినిస్ట్రేటర్ కమ్ ఇన్చార్జ్ చిన్ని పిడి , షటిల్ బ్యాట్మెంటన్ కోచ్ సునీల్ , కబడ్డీ కోచ్ ప్రవీణ్ కుమార్ మధిర సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయుడు విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు

# ఊరుకొండ మండలంలో ఇంద్రమ్మ ఇండ్ల ఎంపిక పరిశీలించిన ఎంపీడీవో



ఊర్కొండ న్యూస్ 01 (వుదయం ప్రతినిధి) నాగర్కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలంలో ఈరోజు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను ఎంపిక చేయు ప్రక్రియలో భాగంగా జగబోయినపల్లి, రాచాలపల్లి, బొమ్మరాసిపల్లి, ముచర్లపల్లి, గుండ్లగుంటపల్లి గ్రామాల్లో ఆయా గ్రామాల జనాభా ప్రాతిపాదికన గుర్తించడం జరిగింది. ఈ గ్రామాల్లో శ్రీ లక్ష్మణ్, ఎంపీఓ, శ్రీ మహేందర్, ఏ. ఈ. పి ఆర్, ఇందిర, కుమారి సాయిరూప, శ్రీ హరికృష్ణ, శ్రీ శ్రీనివాసులు, శ్రీ బాలస్వామి, శ్రీ మహేష్, పంచాయతీ కార్యదర్శులు, ఆయా గ్రామాల ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి చదరంగం ఎంపిక పోటీలు

వరంగల్ ఈస్ట్ మే 01 (వుదయం ప్రతినిధి): మే 2 తారీఖున ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి అండర్ -9 మరియు అండర్ - 11 చదరంగం ఎంపిక పోటీలు వరంగల్ జిల్లా చదరంగ సమాఖ్య ఆధ్వర్యంలో మే 2 వ తారీఖున ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి అండర్ - 9,మరియు అండర్ - 11, చదరంగం ఎంపిక పోటీలు వరంగల్లోని లక్ష్మీపురం నందుగల, వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ కాటన్ ఇండస్ట్రీ, నందు నిర్వహిస్తున్నట్టు నిర్వహణ కార్యదర్శి కన్న ఒక ప్రకటనలో తెలిపారు. అండర్ - 9 క్రీడాకారులు 01-01-2016 ఆ తర్వాత జన్మించిన వారు అర్హులు, %మ%డర్ - 11 క్రీడాకారులు జనవరి, 1, 2014, ని మరియు ఆ తర్వాత జన్మించిన వారు అర్హులని తెలిపారు, ఇందులో గెలుపొందిన అండర్- 9 విభాగము నుండి బాలురు నుంచి నలుగురు, బాలికల నుంచి నలుగురు, మరియు అండర్ - 11 విభాగం నుండి బాలుర నుండి నలుగురు, బాలికల నుండి నలుగురు, మే చివర వారంలో హైదరాబాదులో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు, మరిన్ని వివరములకు నిర్వహణ కార్యదర్శి కన్నా 9059522986 నెంబర్లు సంప్రదించవచ్చని తెలిపారు

# ఊరుకొండ మండల టాపర్ గా . శ్రీ వెంకట బాలరామయ్య పాఠశాల విద్యార్థి










ఊర్కొండ న్యూస్ 01 వుదయం ప్రతినిధి ఊర్కొండ మండలకేంద్రంలోని స్థానిక శ్రీ వెంకట బాల రామయ్య పాఠశాల విద్యార్థిని చిదిరే రిషిక %ఆ/శీ% శోభన్ పదవ తరగతి ఫలితాలలో 564 మార్కులతో మండల టాపర్ గా నిలిచింది.అలాగే 551 మార్కులతో బిదారమోని మానస %ఆ/శీ% శ్రీశైలంలి మండల రెండవ టాపర్ గా నిలిచింది. 547మార్కులతో పానేమోని ప్రమీక్ష %ఆ/శీ% శివకుమార్,547మార్కులతో గంగనమోని మణికంఠ %ఆ/శీ% విష్ణుమూదవ టాపర్ గా నిలిచారు. మండలం లో మొత్తం శ్రీ వెంకట బాల్ రామయ్య పాఠశాల విద్యార్థులు 18 మందికి పైగా 500పైచిలుకు మార్కులతో మరియు 13 మంది 450 మార్కులతో ప్రభంజనాన్ని సృష్టించారు. విద్యార్థుల విజయాన్ని అభినందనీయమని పాఠశాల చైర్మన్ సామల తిరుపతయ్య ప్రశంసించారు. జీవితంలో మరిన్ని విజయాలు సాధించాలని పాఠశాల కరస్పాండెంట్ బాల్ రాజు అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జార్జ్ జోసెఫ్ వైస్ ప్రిన్సిపాల్ రామ్ మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# అక్రమ గంజాయి రవాణా పై వరంగల్ నార్కోటిక్స్ పోలీసుల ఉక్కుపాదం



వరంగల్ ఈస్ట్ మే 01 (వుదయం ప్రతినిధి): వరంగల్ నార్కోటిక్స్ పోలీసులు ఆపరేషన్ లో సుమారు 73 లక్షల 65000 విలువగల 147.3 కిలోల నిషేధిత ఎండు గంజాయి, రెండు కార్లు మూడు సెల్ ఫోన్లు సీజ్ ..వివరాలు వెల్లడించిన వరంగల్ నార్కోటిక్ పోలీస్ స్టేషన్ డిసిపి సైదులు.. నార్కోటిక్ పోలీస్ స్టేషన్ ఏర్పడిన తర్వాత మొట్టమొదటి కేస్ అవడం ప్రాధాన్యత సంతరించుకుంది. మరకద్రవ్యాలకు నిష్పత్తి కోసం 1908కి డయల్ చేసి తెలుపవలసిందిగా తెలిపారు.

# వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్..డాక్టర్ సత్య శారద

**క్రీడా శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్న జిల్లా యువజన క్రీడల అధికారి**



వరంగల్ ఈస్ట్ మే 01 (వుదయం ప్రతినిధి): స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ వారి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ %ఎ% వైస్ పర్సన్, జిల్లా క్రీడా శాఖ వరంగల్ గారైన డాక్టర్ సత్య శారద అనుమతితో వరంగల్ జిల్లాలో 10 గ్రామీణ ప్రాంతాలలో వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు ఈరోజు నుంచి ప్రారంభించడం జరుగుతుంది. గ్రామీణ క్రీడా శిక్షణలతో పాటుగా అర్బన్ అనగా పట్టణ ప్రాంతాలకు సంబంధించినటువంటి పిల్లలు కూడా క్రీడారంగంలో ప్రవేశం కల్పించి అటు శారీరకంగా ఇటు మానసికంగా దృఢంగా ఉండేలా తయారు కావాలనే ఉద్దేశంతో స్థానిక ఓ సిటీ స్టేడియంలో కోకో, క్రికెట్,జూడో లో ఇటు జనరల్ ట్రైనింగ్ తో పాటుగా కే లో ఇండియా కి సంబంధించిన జూడో సెంటర్ నుండి కూడా సంబంధించినటువంటి వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను జిల్లా కలెక్టర్ ప్రారంభించడం జరిగింది.... కలెక్టర్ చేతుల మీదుగా అర్బన్ వేసవి క్రీడా శిక్షణ శిబిరాలకు సంబంధించిన కోచ్ లకు స్పోర్ట్స్ మెటీరియల్ ని ఇవ్వడం జరిగింది.... ఇట్టి వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను అందుబాటులో గల శిక్షణ శిబిరాల యొక్క సమాచారాను సేకరించుకొని తల్లిదండ్రులు తమ తమ పిల్లలను క్రీడలలో పాల్గొనే విధంగా ప్రోత్సహించాలని క్రీడల ద్వారా వచ్చేటువంటి లాభాలను దృష్టిలో ఉంచుకొని అలాగే భవిష్యత్తులో క్రీడల ద్వారా వచ్చేటువంటి సర్టిఫికెట్స్ ద్వారా ఉద్యోగాలు పొందే అవకాశాలు కూడా ఎన్నో ఉన్నాయని కలెక్టర్ అన్నారు.. వేసవి సెలవులలో ఉన్న సమయాన్ని సక్రమమైన ప్రణాళిక వేసుకొని పిల్లలందరూ కూడా మానసికంగా ఇటు శారీరకంగా దృఢ పడటానికి అవకాశం ఉన్నటువంటి క్రీడల్లో చేరాలని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో సంధ్యారాణి అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) వరంగల్, వరంగల్ మండల తహసిల్దార్ ఇక్బాల్ , ఒలంపిక్ అసోసియేషన్ సెక్రటరీ కైలాష్ యాదవ్ , ఓయాసిస్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ వరంజ్యోతి, సెంట్రియ స్పోర్ట్స్ బోర్డ్ కన్వీనర్ దిలీప్, వరంగల్ జిల్లా కిక్ బాక్సింగ్ అసోసియేషన్ సెక్రెటరీ సంజీవ్ , క్రీడాకారులు తల్లిదండ్రులు వాకర్స్ పాల్గొనడం జరిగింది...

# చిన్నపిల్లలకు ఉచిత మెగా వైద్య శిబిరం అభినందనీయం





నారాయణపేట టౌన్ మే 01 (వుదయం ప్రతినిధి) లయన్స్ క్లబ్ మరియు నిత్యా హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో చిన్న పిల్లల ఉచిత మెగావైద్యశిబిరాన్ని నిర్వహించి పిల్లలకు మెరుగైన వైద్య సేవలనందించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం చిన్న పిల్లల వైద్యనిపుణులను సునిరించడే తో పాటు జనరల్ ఫిజిషియన్ గండె కార్తీక్ కుమార్ లయన్స్ క్లబ్ సభ్యులను మాజీ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుంభం శివ కుమార్ రెడ్డి అభినందించారు. గురువారం నిత్యాహాస్పిటల్ లో 30రోజుల పాటు నిర్వహిస్తున్న చిన్న పిల్లల ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు అన్ని రకాల రోగాలకు సంబంధించిన స్పెషలిస్ట్ లు జిల్లాకు రావడం సంతోషదాయకం అన్నారు. ఈ కార్య క్రమంలో లయన్స్ క్లబ్ పాస్ట్ డిస్ట్రిక్ గవర్నర్ హరి నారాయణ్ బట్టడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ సదా శివరెడ్డి , ఇండియన్ మెడికల్ డాక్టర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ వై మల్లికార్జున్ ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బండి వేణు గోపాల్ , లయన్స్ క్లబ్ అధ్యక్షులు జి ఆర్ రెడ్డి, కార్యదర్శి బాలాజీ కాంక్షి ,అశ్మా రాం ఎడికె ,శ్రీనివాస్ లాహోటి , కన్న జగదీష్, జనార్దన్, రవిగౌడ్, ఉమాకాంత్ గండె ,సదానంద్ చారి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రాజరాజేశ్వరి ఆటో యూనియన్ అధ్యక్షులుగా వేల్పుల సాంబమూర్తి

**- ఎన్నికైన ఆటో యూనియన్ కార్యవర్గాన్ని సన్మానించిన కార్పొరేటర్ మామిండ్ల రాజు**





హనుమకొండ, మే 01(వుదయం జిల్లా ప్రతినిధి) : ప్రపంచ కార్మికుల దినోత్సవం మే డే సందర్భంగా న్యూశాయంపేటలోని శ్రీ రాజరాజేశ్వరి ఆటో యూనియన్ ఆధ్వర్యంలో జెండాను వేల్పుల సాంబమూర్తి ఎగరవేయడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీ రాజరాజేశ్వరి ఆటో యూనియన్ న్యూ శాయంపేట నూతనంగా అధ్యక్షులు ఉపాధ్యక్షులు కోశాధికారికి ఎన్నికల్లో నిర్వహించడం జరిగింది ఈ ఎన్నికల్లో అధ్యక్షులుగా వేల్పుల సాంబమూర్తి అధ్యక్షులుగా, రసమల్ల సురేష్, కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అదేవిధంగా ఉపాధ్యక్షులుగా గుండు గోవర్ధన్ ని కార్మికులు అందరూ కలిసి ఓటింగ్ ద్వారా ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా 31వ డివిజన్ న్యూ శాయంపేట స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజు గారిని ఆటో యూనియన్ నూతనంగా ఎన్నుకోబడిన అధ్యక్షులు ఉపాధ్యక్షులు కోశాధికారి వారు కార్పొరేటర్ ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కార్పొరేటర్ మామిండ్ల రాజు గారు మాట్లాడుతూ కార్మికులు అందరికీ మేడే శుభాకాంక్షలు తెలియపరుస్తూ అదేవిధంగా కార్మికులందరికీ అండగా ఉంటానని కార్మిక భవనం గురించి ఎమ్మెల్యే నాయిని గారి దృష్టికి తీసుకెళ్లి సాంక్షన్ చేయిస్తానని డ్రైవర్స్ అందరికీ తన సొంత డబ్బులతోనే లేబర్ కార్డులు ఇప్పిస్తానని మీకు ఎల్లవేళలా అండగా ఉంటానని కార్పొరేటర్ మామిండ్ల రాజు గారు మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నుకోబడిన అధ్యక్షులు ఉపాధ్యక్షులు కోశాధికారి గార్లను పూలమాలతో శాలువాలతో ఘనంగా వారిని కార్పొరేటర్ సన్మానించడం జరిగినది ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్ కార్మికులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు

# నాడు మంత్రి శ్రీధర్ బాబు కృషికి ఫలితమే నేటి ధాన్యం కొనుగోలు కేంద్రాలు





జయశంకర్ భూపాలపల్లి మే 01(వుదయం ప్రతినిధి) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నాటి పౌరసరఫరాల శాఖ మంత్రి గా ఉన్న శ్రీధర్ బాబు కృషికి ఫలితమే నేటి ధాన్యం కొనుగోలు కేంద్రాలు అని శ్రీధర్ బాబు నేతృత్వంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవానికి శ్రీకారం చుట్టిందని మహదేవపూర్ పిఏసిఎస్ చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి అన్నారు గురువారం ఆయన మండలంలో అకాలంగా వర్షం కురవడంతో పిఏసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే 9 ధాన్యం కొనుగోలు కేంద్రాలైన మండల కేంద్రంతోపాటు, బెగులూరు, అంబటిపల్లి, సూరారం, కాళేశ్వరం, గ్రామాలలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలలోని ధాన్యాన్ని ఆయన పరిశీలించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అన్ని విధాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని తడిసిన ధాన్యాన్ని సైతం ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు ఆధైర్య పడద్దని రైతులకు హామీ ఇచ్చారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఉమ్మడి రాష్ట్రంలో పౌర సరఫరాల శాఖ మంత్రిగా ఉన్నప్పుడే శ్రీధర్ బాబు నూతన ఆలోచన చేసి ప్రభుత్వమే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించింది అని అన్నారు రైతుల ధాన్యానికి గిట్టుబాటు ధర ప్రకటిస్తూ ధాన్యం కొనుగోలు చేసేదని రైతు గుర్తు చేశారు అదే కాక రైతులు దళారులను ఆశ్రయించి మోసపోకుండా మంత్రి శ్రీధర్ బాబు ఆలోచనతోనే అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు మంథని నియోజకవర్గం లో అన్ని వర్గాల ప్రజలకు మంత్రి శ్రీధర్ బాబు ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి ఫలాలు అందే విధంగా అర్హులకు కృషి చేస్తున్నారని అన్నారు రైతులు నష్టపోకుండా తడిసిన ధాన్యాన్ని సైతం కొనుగోలు కేంద్రాలలో రైతులకు మద్దతు ధర ప్రకటిస్తూనే ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులకు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు మహదేవపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈ కుమ్మరి రాజబాబు, తోపాటు పలువురు నాయకులు రైతులు పాల్గొన్నారు

# మేడే స్ఫూర్తితో ప్రజా పోరాటాలు

-సిపిఎం జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు
-నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో సిపిఎం జెండా ఆవిష్కరణ



నాగర్ కర్నూల్ మే 01(ప్రుదయం ప్రతినిధి) మే డే స్ఫూర్తితో ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు అన్నారు గురువారం జిల్లా కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో సిపిఎం జెండాను ఎగుర వేశారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమెరికా దేశం చికాగో నగరంలో 1886 సంవత్సరం మే 1న పని గంటల తగ్గింపు కోసం కార్మికులు చేపట్టిన సమ్మె సందర్భంగా ఆనాటి పాలకుల ఆదేశాలతో చికాగో నగరంలోని హే మార్కెట్ లో కార్మికులపై పోలీసులు జరిపిన కాల్పుల్లో నలుగురు కార్మికులు మరణించారని అనేకమంది కార్మికులు రక్తం చిందించారని దాని ఫలితంగానే 8 గంటల పని దినాలు ఏర్పడిందని ఆయన అన్నారు కానీ పెట్టుబడిదారీ వర్గం ఆనాటి నుంచి నేటి వరకు పని గంటలు పెంచి కార్మికుల శ్రమను దోచుకోవాలని చూస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు నేడు అధికారంలో ఉన్న కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మికుల హక్కులను హరిస్తూ నాలుగు లేబర్ కోడులను తీసుకువచ్చిందని వీటి ఫలితంగా 8 గంటల పని దినాన్ని 12 గంటలకు మార్చారని కనీస వేతనాలు కూడా లేకుండా చేశారని తెలిపారు. మే డే స్ఫూర్తితో కార్మిక వర్గం ఐక్యంగా పోరాడి హక్కులు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా ప్రజలు కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని జీతభత్యాలు పెరగడం లేదని గత ప్రభుత్వం కార్మికుల పట్లఏ విధంగా వ్యవహరించిందో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అదేవిధంగా కొనసాగిస్తుందని ఆయన విమర్శించారు సీఎం రేవంత్ రెడ్డి విదేశీ పర్యటన చేస్తూ పెట్టుబడులు చేస్తున్నామని ప్రచారాలపై పరిమితమవుతున్నారు తప్ప ప్రజలకు మేలు జరిగే విధానాలు అమలు చేయడం లేదని అన్నారు భవిష్యత్తులో ఈ విధానాల పైన ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాస్ కే గీత జిల్లా కమిటీ సభ్యులు ఎం శ్రీనివాసులు పొదిలా రామయ్య జిల్లా నాయకులు నాగపూర్ మధు మల్లికార్జున్ శీను వెంకటేశు కుర్మయ్య వివిధ సంఘాల కార్మికులు తదితరులు పాల్గొన్నారు

# రాహుల్ గాంధీ మల్లికార్జున ఖర్గే రేవంత్ రెడ్డి మహేష్ కుమార్ గౌడ్ ల చిత్రపటాలకు పాలాభిషేకం...

ప్రభుత్వ విప్ ధర్మపురి నియోజకవర్గ శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్
మాజీ మంత్రి ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి



జగిత్యాల మే 01 (ప్రుదయం ప్రతినిధి) అఖిల భారత కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాహుల్ గాంధీ ఆలోచనకు అనుగుణంగా కులగణన విషయంలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తూ గురువారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద రాహుల్ గాంధీ మల్లికార్జున ఖర్గే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ల చిత్రపటాలకు నిర్వహించిన పాలాభిషేకం కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ధర్మపురి నియోజకవర్గ శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాజీ మంత్రి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి లు పాల్గొని వారి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు అనంతరం వారు మాట్లాడుతూ రాహుల్ గాంధీ గత ఎన్నికల ప్రణాళికలో కుల గణన చేపడుతామని హామీ ఇవ్వడం తో పాటు కుల గణన చేపట్టాలనే రాహుల్ గాంధీ డిమాండ్ కు కేంద్ర ప్రభుత్వం తలొగ్గి కులగణన చేపడుతామని ప్రకటించడం పై హర్షం వ్యక్తం చేస్తున్నామని నవ భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ సమాజంలోని నిమ్న వర్గాల ప్రజలకు సామాజిక న్యాయం చేసేందుకు ప్రవేశపెట్టిన రిజర్వేషన్లతో ఫలాలు పొందుతున్నారని కుల గణన తోనే ఆర్థికంగా సామాజికంగా వెనకబడిన వారికి జనాభా వివరాలు వెల్లడవుతాయని సమాజంలోని నిరుపేద వర్గాలకు న్యాయం చేయాలని సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ కులగణన అంశాన్ని ఎన్నికల ప్రణాళికలో చేర్చిందనీ జనాభా లెక్కల తో పాటు కుల గణన చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ మేరకు జాతీయ స్థాయిలో నరేంద్ర మోడీ విధి లేని పరిస్థితుల్లో కులగణన చేపట్టాలని ముందుకు రావడం జరిగిందని కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదనే నిబంధనలను సవరించి ప్రస్తుతం బలహీన వర్గాలకు అమలు చేస్తున్న 29 శాతం రిజర్వేషన్ల స్థానంలో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసే దిశగా చర్యలు చేపట్టాలనీ విద్యా ఉద్యోగ అవకాశాలు కేవలం ప్రభుత్వ కార్యాలయాలోనే కాకుండా ప్రైవేట్ పాఠశాలల్లో సైతం అమలు చేయాలని ప్రైవేట్ పాఠశాలల్లో సైతం రిజర్వేషన్లు అమలయ్యేలా కలెక్టర్లు చొరవ చూపాలని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పదవ తరగతి ఫలితాల్లో విజయ దుందుభి :వాణి, వి.వి విద్యాలయం



సత్తుపల్లి మే 1 (ప్రుదయం ప్రతినిధి ) ఎస్ ఎస్ సి ఫలితాల్లో వాణి విద్యాలయం మరియు వివి విద్యాలయం విద్యార్థుల విజయ దుందుభి కే సాయి శ్రీ అమిత్ 577, డి తేజశ్రీ 576, పి అంకిత్ రెడ్డి 574, %ఖ%. మధ 573, ఆర్ చరిష్మా 572, ఆర్ రేణు శ్రీ 571, ఎం జస్మిత 567, కే నిత్య 567, పి వరుణ్ కౌశిక్ రెడ్డి 566, కే దీప్తి 563, ఎండి మౌలానా సిద్ధిక్ 563, టీ హర్షవర్ధన్ 562, ఎస్ అంజలి 561, సిహెచ్ భార్గవి 561, ఎం జాహ్నవి 560, ఎస్కే అర్షద్ 559, ఆర్ ఆకాంక్ష రోషిని 559, డి లిఖిలా సాయి దుర్గ 559, బి శివ సాయి 559, ఎం షణ్ముఖ ప్రియా 559, బి షణ్ముఖ ప్రణీత్ 559, ఎం ఓనిత్ 556, ఏ హేమశ్రీ 557, బి రామ్ చరణ్ 556, ఆర్ దీపక్-555, ఎస్ హిమ దత్త శ్రీ 554, టి గిరికుమార్ 553, ఐ సుమశ్రీ 553, జి హిమవరిని 553, ఎస్.కె మనః తన్వీర్ 552, 550 పైగా మార్పులు సాధించిన మా విద్యార్థులు 30 మంది. 500కు పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 78 మంది సత్తుపల్లి మండలంలో అత్యధికంగా 500 పైగా మార్పులు సాధించిన ఏకైక విద్యాసంస్థ లెక్కల్లో 100కు 100 మార్కులు సాగించిన విద్యార్థులు ఐదుగురు . 100% ఫలితాలను సాధించిన విద్యార్థిని విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ ఒగ్గు భగవాన్ రెడ్డి, మందపాటి శ్రీనివాస్ రెడ్డి మందపాటి చిన్మహేశ్వరి విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు. ఇంతటి ఘన విజయాన్ని సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు పాఠశాల హెడ్మాస్టర్ గోరంట్ల వంశీకృష్ణ,గుంటక శేఖర్ రెడ్డి మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలియజేశారు

# దరఖాస్తుల పరిశీలనను త్వరగా పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ శిక్త పట్నాయక్



నారాయణపేట టౌన్ మే 01(ప్రుదయం ప్రతినిధి) భూ భారతి పోర్టల్ పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన జిల్లా లోని మద్దూరు మండలంలో నిర్వహించిన భూ భారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తుల పరిశీలన ను త్వరగా పూర్తి చేసి భూ సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. భూ భారతి పైలెట్ ప్రాజెక్టు మద్దూరు మండలంలోని గ్రామాలలో నిర్వహించిన సదస్సులలో రైతుల నుంచి స్వీకరించిన సమస్యల దరఖాస్తుల పరిశీలనకు కోస్గి, మద్దూరు మండలాల తహసిల్దార్ల నేతృత్వంలోని రెవెన్యూ అధికారుల బృందం మద్దూరు తహసిల్దార్ కార్యాలయంలో సమస్యల వారీగా చేస్తున్న దరఖాస్తుల పేపర్ వర్క్ తో పాటు సమస్యల పరిష్కారానికి అధికారులు తీసుకుంటున్న చర్యలు ఎంతవరకు వచ్చాయని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మద్దూరు తహసిల్దార్ కార్యాలయంలో కొనసాగుతున్న దరఖాస్తుల పరిశీలనను పర్యవేక్షించారు. సదస్సులలో వచ్చిన విరాసత్, హద్దుల సమస్యలు, అసైన్డ్, పేరు మార్పిడి, అన్నదమ్ముల భాగ పరిష్కారం లాంటి సమస్యలపై వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి క్షేత్రస్థాయిలో అధికారుల బృందం కొత్త చట్టం ద్వారా ఎలాంటి చర్యలు తీసుకోవాలనే విషయంలో కలెక్టర్ సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, ఆర్డిఓ రామచంద్రనాయక్, తహ సిల్దార్ అనిల్ కుమార్, డిటీ వాసు దేవ రావు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# దుద్దెడ అభ్యుదయ యూత్ నూతన కమిటీ ఎన్నిక



న్యూస్ కొండపాక మే 01 (ఉదయం ప్రతినిధి) మండల పరిధిలోని దుద్దెడ గ్రామ అభ్యుదయ యూత్ గౌరవ అధ్యక్షులు,తాజా మాజీ సర్పంచ్ ఆరెపల్లి మహదేవ్ గౌడ్, చిలుముల రామ్మోహన్ ఇరువురి ఆధ్వర్యంలో గురువారం రోజు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. నూతన అధ్యక్షులుగా బింగి వేణు,ప్రధాన కార్యదర్శిగా నర్ర సాయి యాదవ్, ఉపాధ్యక్షులుగా కొంక శ్రీనివాస్, కోశాధికారిగా కోణం చంద్రం, కార్యదర్శులుగా గాడి పల్లి శ్రీనివాస్, పంజ చిరంజీవి, కార్యవర్గ సభ్యులుగా గాజులపాటి రాజు, నర్ర అమరేందర్ రెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నికున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన సభ్యులు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో తమ వంతు సహాయ సహకారాలు అందిస్తూ, సామాజిక సేవా కార్యక్రమాలు చేయడం లో ముందుంటామని తెలిపారు. తమ పై నమ్మకం ఉంచి మమ్మలను ఏకగ్రీవంగా ఎన్నుకున్న సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపుతున్నమన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు అరెపల్లి రమేశ్, మోత్కు శ్రీనివాస్, ఆరేపల్లి ఆంజనేయులు, క్యాతం బాలకిషన్, అరెపల్లి నాగరాజు, వల్లకాటి నాగరాజు, పంజా కుమార్, కొంక చందు తదితరులు పాల్గొన్నారు

# శివాలయ నిర్మాణం కొరకు 75 వేల రూపాయల చెక్కును అందించిన

-కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రమ్య ఇండస్ట్రీస్ అధినేత బండ్ల రాజశేఖర్ రెడ్డి



గద్వాల మే 1 (ప్రుదయం ప్రతినిధి) గద్వాల జిల్లా కేంద్రంలోని నల్లకుంటలోని శివాలయ దేవాలయం నిర్మాణం కొరకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రమ్య ఇండస్ట్రీస్ అధినేత బండ్ల రాజశేఖర్ రెడ్డి ఆలయ కమిటీ నిర్వాహకులు పులిపాటి వెంకటేష్, గోపాల్ తదితరులకు 75,000/- రూపాయల చెక్కును అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు పులిపాటి వెంకటేష్, గోపాల్, తదితరులు బండ్ల రాజశేఖర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.


# సర్కార్ బడి టెన్త్ టాపర్స్ కు ఘన సన్మానం



బెల్లంపల్లి, మే1 (ప్రుదయం ప్రతినిధి) తెలంగాణ ప్రభుత్వం బుధవారం విడుదల పదవతరగతి 2024-2025 ఫలితాలలో తాండూరు మండలంలో మొదటి మూడు స్థానాలలో నిలిచిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల అధికారులు శాలువతో సత్కరించి నగదు బహుమానం అందజేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అచలాపూర్ విద్యార్థిని పుప్పాల పూజిత 567 మార్కులతో మొదటి స్థానంలో నిలవగా, సిఐ కుమారస్వామి పదివేల ప్రైజ్ మనీ అందించారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రేచిని విద్యార్థి పెద్దింటి మల్లికార్జున్ 547 మార్కులతో రెండవ స్థానం రాగా తహశీల్దార్ ఇమ్రాన్ ఖాన్ ఆరువేల ప్రైజ్ మని అందజేయగా, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అచలాపూర్ విద్యార్థి సముద్రాల జస్వంత్ 541 మార్కులతో మూడవ స్థానంలో నిలువుగా ఎంపిడిఓ శ్రీనివాస్ నాలుగు వేల రూపాయల ప్రైజ్ మనీ ఇచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. విద్యార్థులందరూ భవిష్యత్తులో ఉన్నతమైన స్థానంలో నిలవాలని సూచించారు. ప్రతి విద్యార్థి కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. డిప్యూటీ తాసిల్దార్ ప్రసాద్, ఎంపీఓ అనిల్ కుమార్, ఎంఈఓ మల్లేశం, ఎఓ సుష్మ , అచలాపూర్ ఉన్నత పాఠశాల హెచ్ ఎం ఉమాదేవి, రేచిని హెచ్ ఎం ప్రదీప్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సూరం రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎండి ఈసా, ఉపాధ్యాయులు బి రవికుమార్ , పీడి సాంబమూర్తి, సీనియర్ ఉపాధ్యాయులు శ్రీరాములు, పంచాయతీ కార్యదర్శులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన

మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డెప్ప



అలంపూర్ మే 1(ప్రుదయం ప్రతినిధి) అయిజ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో గురువారం అలంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డెప్ప ఆధ్వర్యంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఇందులో భాగంగా మండల పరిధిలోని ఏక్లాస్ పురం గ్రామానికి చెందిన బోయ సోమన్నకి 60 వేల రూపాయలు, కుమ్మరి శాంతికుమార్ కి 60 వేల రూపాయలు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఐసీసీ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఈ చెక్కులు మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఏక్లాస్ పురం ఆంజనేయులు, బసవరాజు ,మద్దిలేటి, దేవరాజ్, మహేందర్, దేవేందర్, లక్ష్మన్న నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# పేటలో ఘనంగా మేడే ఉత్సవాలు




నారాయణపేట టౌన్ మే 01(ప్రుదయం ప్రతినిధి) కార్మికుల పోరాటాల త్యాగ ఫలితమే మేడే ఉత్సవాలు అని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్. సంతోష్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మే డే సందర్భంగా గురువారం జెండా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ 139 వ మేడే వేడుకలు జరుపుకోవాలని కార్మిక వర్గం పోరాటాలు త్యాగాలు కార్మిల హక్కుల దినంగా మేడే గతంలో ప్రకటించారని ఆనవాయితీగా వస్తున్న మేడేను ప్రతి ఒక్కరు జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు కోడ్ చట్టాలను కార్మికుల హక్కులు పైన కాలరాస్తుంది అన్నారు.ఇకనైనా పోరాటాలకు సిద్ధం కావాలని మేడే సందర్భంగా ఎంతోమంది అమరుల త్యాగం కార్మికుల జెండా ఎర్రజెండా ప్రభుత్వం వచ్చిన చట్టాలను నీరుగారిస్తుంది అని ఉద్యమాలకు కార్మికులు సన్నద్ధం కావాలి పిలుపునిచ్చారు. కార్మిక వర్గం జరిగిన అనేక పోరాటాల ఫలితంగా భారతదేశంలో 44 కార్మిక చర్చలు రూపొందించబడినవి అన్నారు. ఆర్థిక విధానాల వల్ల కార్మిక వర్గం పైన తీవ్ర ఆర్థిక శ్రమదోపిడి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అసంఘటిత కార్మికులకు కనీస వేతనాలు ఎందుకు అమలు జరగడం లేదు అని ప్రశ్నించారు. పండుగ సందర్భంగా కార్మికులు ఎర్రజెండా ఎగరేయాలని పిలుపు అందుకొని జెండాను ఎదిరించుకునే పండుగ కార్మికుల హక్కుల పండుగ మే డే అన్నారు. కార్యక్రమంలో( ఏఐటీయూసీ )జిల్లా నాయకులు చెన్నప్ప ,వెంకటయ్య, ఆస్పత్రి సిబ్బంది కార్మికులు ప్రవీణ్, మహేశ్వరి, నరేందర్, లక్ష్మారెడ్డి, లక్ష్మి ,యాదయ్య, శ్రీరామ్, సంజీవ్ ,షఫీ ,బాలాజీ ,నరసింహ, లక్ష్మమ్మ ,సమీరా ,ఆనంద, అనిత, మొగలప్ప ,మహదేవ్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సమానత్వాన్ని సాధించడానికే కేంద్ర ప్రభుత్వం కులగణన

బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్. కుమార్



హైదరాబాద్ మే 1 (ఎక్స్ ప్రెస్ న్యూస్ )బీకేంద్ర ప్రభుత్వం జనగణనతోపాటు కులగణనను జరపడం, సామాజిక సమానత్వాన్ని సాధించడానికి బిజెపి తీసుకున్న సంకల్పం అని బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్. కుమార్ అన్నారు. దేశంలో అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. జనగణనతోపాటు కులగణన కూడా చేపట్టాలని నరేంద్ర మోదీ సర్కారు నిర్ణయించింది. ఈ నిర్ణయంపై బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్. కుమార్ గారు హర్షం వ్యక్తం చేస్తున్నాను. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ గారికి, కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.సామాజిక సమానత్వం సాధన "మోదీ సర్కార్ కులగణన నిర్వహించడం సామాజిక సమానత్వం లక్ష్యానికి దోహదం చేస్తుందని, అందరికీ న్యాయం చేయడం, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి బిజెపి కట్టుబడి ఉందన్నారు. కాంగ్రెస్ మరియు ఇతర ప్రతిపక్షాల చరిత్ర, సామాజిక గణన పై కేవలం రాజకీయ ప్రయోజనాల కోసంగానే మిగిలిపోయాయి. మోదీ సర్కార్ కులగణనను పారదర్శకంగా, సరైన పద్ధతిలో నిర్వహించడానికి సంకల్పబద్ధంగా ఉందన్నారు. కులగణన ద్వారా ఎస్సీ/ఎస్టీ వర్గాలకు ఉన్న వివిధ రకాల అవసరాలను సమగ్రంగా అర్థం చేసుకోవడం, అణగారిన వర్గాలకు మరింత ప్రాధాన్యత ఇచ్చే విధంగా ప్రణాళికలు రూపొందించబడతాయి. గతంలో, కాంగ్రెస్, ఆర్జేడీ వంటి పార్టీలు రాజకీయ ప్రయోజనాల కోసం ఒక్కొక్క రాష్ట్రంలో కులగణన సర్వేలు చేయడం జరిగింది. దీంతో పారదర్శకత లేకుండా, అది రాజకీయ యుద్ధానికి దారితీశాయని ఈ సందర్భంగా కుమార్ గుర్తు చేశారు.కేంద్రం 2023 నుంచి ఈ కార్యాచరణను చేపడుతోంది. ఈ నిర్ణయం సామాజిక న్యాయం సాధించడానికి దోహదం చేయడమే కాకుండా, ప్రతి వర్గం, ప్రత్యేకంగా ఎస్సీ, ఎస్టీ వర్గాల అభ్యున్నతికి కూడా మంచి మార్గం అవుతుంది. కులగణనకు సంబంధించి గడిచిన అనేక సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ స్వార్థ రాజకీయాలు చేసింది. మోదీ సర్కారు మాత్రం ఇప్పుడు సామాజిక న్యాయం సాధన కోసం క్రమశిక్షణతో పారదర్శకంగా పని చేస్తోంది. ఈ నిర్ణయం దేశవ్యాప్తంగా ఉన్న ప్రతి వర్గానికి పునరుద్ధరణ చిహ్నంగా నిలుస్తుంది. సామాజిక న్యాయాన్ని పొందుపరిచేందుకు ప్రధాని నరేంద్ర మోదీ గారికి, కేంద్ర ప్రభుత్వానికి బిజెపి ఎస్సీ మోర్చా తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు.

# ఎస్ ఎస్ సి ఫలితాల్లో ప్రభంజనం - చైతన్య టెక్నో స్కూల్



సత్తుపల్లి మే 1 (ప్రుదయం ప్రతినిధి) బుధవారం ప్రకటించిన తెలంగాణా రాష్ట్ర పదవ తరగతి ఫలితాలలో సత్తుపల్లి లో గుడిపాడు రోడ్ లోని చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ మార్కులను సాధించారు. పరీక్షలకు హాజరైన 60 మంది విద్యార్థులలో 10 మంది విద్యార్థులు 550 పైగా మార్కులు, 37 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించారు. వి. లేఖ్య శ్రీ 572, డి. గణేష్ సాయి 569, డి. మణికంఠ 568, యు. నిహాల్ 568, సిహెచ్. యశ్వంత్ కుమార్ 566, జి. డాలి సాయి రాజశ్రీ 566, యస్. లోహిత 564, సి. హెచ్. సూర్య రామకృష్ణ 564, వై. జోషిక 556, పి. రంజిత్ 552 మార్కులు సాధించారు. ఇంతటి ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ వై. మురళీకృష్ణ, డైరక్టర్లు ఆర్.సుజాత, ఆర్. రాకేష్ , యం. రవికుమార్, వై. ఉష మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# నవ తెలంగాణ రాష్ట్ర వికలాంగుల ఫోరం ఆధ్వర్యంలో దివ్యంగులు ర్యాలీ



వరంగల్ ఈస్ట్ మే 01 (ప్రుదయం ప్రతినిధి): కాశ్మీర్‌లో జరిగిన ఉగ్రవాద దాడుల వల్ల ప్రాణాలు కోల్పోయి అమరులైన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కొవ్వొత్తులతో ర్యాలీ , ఈ ఉగ్రవాద దాడులకు నిరసనగా నల్ల బ్యాడ్జీలతో ర్యాలీని సాయంత్రం 6 గంటలకు నవ తెలంగాణ రాష్ట్ర వికలాంగుల ఫోరం వరంగల్ జిల్లా అధ్యక్షులు గై సతీష్ అధ్యక్షతన దివ్యాంగులు మండి బజార్ నుండి పోచమ్మ మైదాన్ సెంటర్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు %వీణ% అజీమ్గా మరియు ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు బండి చక్రపాణి , రాష్ట్ర ఉపాధ్యక్షులు గడల రమేష్ హాజరు కావడం జరిగింది. రాష్ట్ర అధ్యక్షులు %వీణ% అజీమ్ ఈ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తిని రాజు, కోశాధికారి డికొండ సాయిరామ్, కమిటీ పెద్దలు బైల గోపి, చెన్నూరి మహేష్, ఎండి సాదిక్, బండారి మహేందర్, రాగి వేణుగోపాల్, మండల అశోక్ , అనేక మంది దివ్యాంగులు పాల్గొన్నారు

# 13లివ మే డే వేడుకలు... జెండాను ఆవిష్కరించిన కూన గోవర్ధన్

మెట్ పల్లి మే 01 (ప్రుదయం ప్రతినిధి) మెట్ పల్లి పట్టణంలో 139వ మేడే సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ ఈ కార్యక్రమంలో కూన గోవర్ధన్ తో పాటు హమాలీ సంఘం అధ్యక్షులు సోమిడి రాజయ్య హమాలీ సంఘం సెక్రటరీ సంపత్ ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి యండి ఉస్మాన్ కోరే రాజ్ కుమార్ కార్మికులు మహిళలు తదితరులు పాల్గొన్నారు



# ఆదివాసి విద్యార్థుల కోసమే ఉచిత సమ్మర్ క్యాంప్



జన్నారం, మే 1(వుదయం విలేకరి) ఆదివాసి విద్యార్థుల కోసమే ఉచిత సమ్మర్ క్యాంపును ప్రారంభించామని స్టేట్ పాఠశాలల చైర్మన్ డాక్టర్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.గురువారం రోజున స్టేట్ ఎక్సెన్స్ పాఠశాలలో ఏర్పాటుచేసిన ఈ సమ్మర్ క్యాంప్ ను ఆయన ప్రారంభించారు.విద్యార్థుల మానసిక, శారీరక అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని మే 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు ఉచిత సమ్మర్ క్యాంప్ నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మాట్లాడుతూ సమ్మర్ క్యాంపులో ముఖ్యంగా గిరిజనుల విద్యార్థులు పాల్గొనేలా ప్రత్యేక దృష్టి సాధించడం, విద్యార్థులలో తక్కువ వయసులోనే శిక్షణ విలువలను, నైపుణ్యాలను, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం,గిరిజన విద్యార్థులు ఈ క్యాంప్‌లో ఉచితంగా పాల్గొనడం ద్వారా, వారు భవిష్యత్తులో ఐఐటీ, నిట్, నవోదయ, రెసిడెన్షియల్ వంటి ప్రఖ్యాత విద్యా సంస్థల్లో ప్రవేశం సాధించి మంచి జీవితం గడిపే దిశగా తమ దృష్టిని ఏర్పరచుకోగలుగుతారన్నారు.ఈ కార్యక్రమంలో స్టేట్ ఎక్సలెన్స్ ప్రిన్సిపాల్ శ్యామ్యూల్, అనూష, కరాటే మాస్టర్ కృష్ణ, రాజశేఖర్, తిరుపతి పాల్గొన్నారు

# కొనుగోలు కేంద్రాల్లోనే రైతుకు మద్దతు ధర

-రైతు సంక్షేమం లో తెలంగాణ దేశానికే ఆదర్శం
-ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్



ధర్మపురి మే 01(వుదయం విలేకరి): ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర లభిస్తుందని,రైతులు వరి ధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోవద్దని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు.గురువారం మండలం లోని నేరెళ్ల గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని విప్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని రైతు సంక్షేమం లో రాజీ పడబోయేది లేదని అన్నారు. నాణ్యత ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని వెంట వెంటనే కొనుగోలు చేసి రైస్ మిల్ కి పంపించి రైతులకి ఎటువంటి ఇబ్బంది కలుగకుండా చూడాలన్నారు. రైతులు 17% తేమ తో ధాన్యాన్ని కేంద్రానికి తీసుకవచ్చి మద్దతు ధర క్వింటాలు కి గ్రేడ్ ఏ 2320/-, సాధారణ రకం 2300 పొందాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమం లో పీఏసీఎస్ ఉపాధ్యక్షులు షేర్ల రాజేశం, డైరెక్టర్లు జాజాల లక్ష్మీ, పేరుమాండ్ల ఎల్లాగౌడ్,మార్కెట్ కమిటీ , వైస్ చైర్మన్ సంగ నర్సింలు,డైరెక్టర్లు మెరుగు పరుశరామ్, తోట్ల రాజన్న,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కాసరపు బాలగౌడ్ , నాయకులు వేముల.రాజేష్,చిలుముల. లక్ష్మణ్,పూరంశెట్టి మల్లేశం, పలిగిరి సత్యం, కాసారపు రాజ గౌడ్, జాజాల రమేష్, పూరంశెట్టి రాజయ్య,పాల గణేష్, అక్కెనపెల్లి బాబు కుమార్,జాజాల శంకర్, పూరంశెట్టి సుధాకర్,రైతులు, మండల వ్యవసాయ అధికారి రాజు కుమారు ,ఆర్ ఐ భాస్కర్ రావు, సహకార సంఘం సీఈవో అయ్యోరీ రాజేష్ పాల్గొన్నారు.

# ధర్మపురి పట్టణంలో భారీ అగ్ని ప్రమాదం

-టెంట్ హౌస్ గోడౌన్ లో ఎగిసి పడిన మంటలు
-అగ్నికి ఆహుతైన డెకరేషన్ ఐటమ్స్,టెంట్లు
-15 లక్షలకు పైగా ఆస్తి నష్టం
-ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకోలు




ధర్మపురి మే 01(వుదయం విలేకరి): ధర్మపురి పట్టణంలో గురువారం తెల్లవారు జామున భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకోగా భారీగా మంటలు ఎగిసి పడ్డాయి. వివరా ల్లోకి వెళితే ధర్మపురి పట్టణంలోని నక్కల పేట రోడ్డు ఇందిరమ్మ కాలనీ ఎదురుగా ఉన్న ఎండి షబ్బీర్ కి చెందిన టెంట్ హౌస్ గోడౌన్ లో తెల్లవారుజామున అగ్ని ప్రమాదం చోటు చేసుకోగా 100 టెంట్లు , కర్టెన్, క్లాత్ ఐటమ్స్ డెకరేషన్ ఐటమ్స్,టెంట్లు ఆగ్ని కి ఆహుతి అయ్యాయని సమాచా రం తెలుసుకున్న ఫైర్ ఇంజన్ లు ఘటనా స్థలికి చేరుకుని మంటలు అర్పారు.సుమారుపదిహేను లక్షల కు పైగా ఆస్తినష్టం జరిగిగిందని, గోడౌన్ లో కోటి విలువైన సామాగ్రి ఉండగా ఫైర్ ఇంజన్ సహాయంతో భారీ నష్టం తప్పిందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ఘటన కు సంబందించి గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టినట్లుగా బాధితుడు అనుమానం వ్యక్తం చేశారు. ప్రభుత్వపరంగా తను ఆదుకోవాలని కోరారు.ఈ ఘటన పై పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఉదయ్ కుమార్ తెలిపారు.

# డిగ్రీ విద్యార్థులకు కెరీర్ పై అవగాహన సదస్సు



నాగర్ కర్నూల్ మే 01(వుదయం ప్రతినిధి) జిల్లాలోని బిజినపల్లి మండలం పాలెం లోని శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ అటానమస్ కళాశాలలో డిగ్రీ విద్యార్థులకు కెరీర్ పై అవగాహన సదస్సు నిర్వహించారు.కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి రాములు అధ్యక్షతన జరిగింది.ఈ అవగాహన సదస్సులో 196 మంది విద్యార్థులు హాజరయ్యారు.ఈ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా కెరీర్ గైడెన్స్ కౌన్సిలర్ గా హాజరైన ఎంవిఎస్ కళాశాలలో ఆర్థిక శాస్త్రం అధ్యాపకులుగా పనిచేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ శివప్రసాద్ విద్యార్థులకు ప్రభుత్వ, ప్రైవేట్ మరియు స్వయం ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించారు.వారి జీవితంలో నిలదొక్కుకోవడానికి కావాలసిన పలు సూచనలు అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు వారి ఆసక్తులకు వారి లక్ష్యాలకు అనుగుణంగా కెరీర్ మార్గాలను ఎంచుకోవాలని సూచించారు.లక్ష్యాలను సాధించడానికి అవసరమైన నైపుణ్యాలను మరియు జ్ఞానాన్ని పొందాలని అన్నారు.భవిష్యత్తులో ఉన్నతంగా స్థిర పడడానికి సమర్థవంతమైన నిర్ణయాలు తీసుకోవాలని సూచనలు చేశారు.ఉద్యోగ మార్కెట్లో మార్పులు మరియు అభివృద్ధి జరుగుతుండటంతో వాటికి దగ్గట్టుగా అవసరమైన నైపుణ్యాలు మరియు జ్ఞానాన్ని పొందాలని అన్నారు.ఏదో ఒక ఉద్యోగం చేయాలని చదవకూడదని,తమకు ఇష్టమైన ఉద్యోగం ఏదో ఎంచుకొని దానికి సరైన ప్రణాళిక సిద్ధం చేసుకొని కసితో చదవాలని సూచించారు.ప్రభుత్వ విద్యాలయాల్లో నే చదవాలని, వాటిల్లో చదువును అభ్యసిస్తే కలిగే లాభాలను వివరించారు.ప్రతి విద్యార్థి తన వ్యక్తిగత భావాలను, ఆలోచనలను, అభిప్రాయాలను లేదా సమాచారాన్ని ఇతరులకు స్పష్టంగా మరియు సమర్థవంతంగా తెలియజేయగలిగే సామర్థ్యాన్ని పొందాలని, ఇది జీవితంలో మరియు వృత్తిపరంగా చాలా అవసరం అని అన్నారు.దీనికోసం కమ్యూనికేషన్ స్కిల్స్ ను పెంపొందించుకోవాలని సూచించారు.అదేవిదంగా ఇతరులతో మంచి సంబంధాలు ఏర్పరచుకోవడానికి కమ్యూనికేషన్ స్కిల్స్ సహాయపడతాయని అన్నారు.ఉద్యోగాలలో లేదా వ్యాపారాలలో మంచి కమ్యూనికేషన్ స్కిల్స్ ఉన్నవారికి అవకాశాలు ఎక్కువగా ఉంటాయని వివరించారు.కార్యక్రమ అనంతరం కెరీర్ గైడెన్స్ కౌన్సిలర్ కు కళాశాల ప్రిన్సిపల్ శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మజ, అధ్యాపకులు డాక్టర్ నాగరాజు, డాక్టర్ సుష్మ, శివ, డాక్టర్ రాధా కుమారి, డాక్టర్ స్వప్న, డాక్టర్ నాగలింగం, వెంకటేష్, యాదగిరి, మహేశ్వర్ జి, మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మే డే వేడుకల్లో జువ్వాడి కృష్ణారావు




కోరుట్ల మే 01 (వుదయం ప్రతినిధి) ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలో గురువారం నిర్వహించిన మే డే వేడుకల్లో పాల్గొని కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వడి కృష్ణారావు అనంతరం జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కార్మికులకు అండగా ఉంటుందన్నారు ఈకార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) నాయకులు సుతారి రాములు వంశీ తదితరులు పాల్గొన్నారు

# నవ తెలంగాణ రాష్ట్ర వికలాంగుల ఫోరం ఆధ్వర్యంలో దివ్యంగులు ర్యాలీ



వరంగల్ ఈస్ట్ మే 01 (వుదయం ప్రతినిధి): కాశ్మీర్‌లో జరిగిన ఉగ్రవాద దాడుల వల్ల ప్రాణాలు కోల్పోయి అమరులైన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కొవ్వొత్తులతో ర్యాలీ , ఈ ఉగ్రవాద దాడులకు నిరసనగా నల్ల బ్యాడ్జీలతో ర్యాలీని సాయంత్రం 6 గంటలకు నవ తెలంగాణ రాష్ట్ర వికలాంగుల ఫోరం వరంగల్ జిల్లా అధ్యక్షులు గై సతీష్ అధ్యక్షతన దివ్యాంగులు మండి బజార్ నుండి పోచమ్మ మైదాన్ సెంటర్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు %వీణ% అజీమ్గా మరియు ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు బండి చక్రపాణి , రాష్ట్ర ఉపాధ్యక్షులు గడల రమేష్ హాజరు కావడం జరిగింది. రాష్ట్ర అధ్యక్షులు %వీణ% అజీమ్ ఈ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తిని రాజు, కోశాధికారి డికొండ సాయిరామ్, కమిటీ పెద్దలు బైల గోపి, చెన్నూరి మహేష్, ఎండి సాదిక్, బండారి మహేందర్, రాగి వేణుగోపాల్, మండల అశోక్ , అనేక మంది దివ్యాంగులు పాల్గొన్నారు

# పడమరకోట జంక్షన్ మే డే



వరంగల్ ఈస్ట్ మే 01 (వుదయం ప్రతినిధి): మే డే సందర్భంగా ఈరోజు ఖిలా వరంగల్ 38వ డివిజన్ పడమరకోట జంక్షన్ లో శానిటేషన్ కార్మికుల ఆధ్వర్యంలో ఘనంగా మేడే సందర్భంగా జెండాను ఎగరవేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక కార్పొరేటర్ భైరబోయిన ఉమా– దామోదర్ యాదవ్. పాల్గొని కార్మికులను ఉద్దేశించి ప్రసంగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జవాన్లు బొల్లం కార్తీక్ రేపూడి ప్రశాంత్. కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కార్మికల మే డే దినోత్సవ వేడుకల్లో పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



రాయపర్తి మే 1(వుదయం ప్రతినిధి):తమ కష్టాన్నే పెట్టుబడిగా పెట్టి, చెమట చుక్కని చిందించి నెత్తిరుని ధారపోసి ,తమ జీవితాలని త్యాగం చేసి ..భవిష్యత్ తరాలకు బాటలు వేసిన ప్రతి కార్మిక దేవుడికి కార్మిక దినోత్సవ (మేడే) ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. గురువారం మండలం కేంద్రంతో పాటు మైలారం గ్రామంలో హమాలి సంఘము, తాపీ మేస్త్రీల సంఘం, సిఐటియు సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్మికుల జెండా ఆవిష్కరణకు ముఖ్య అతిథులుగా ఫౌండేషన్ చైర్మన్ బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాసరెడ్డి పాల్గొని ఘనంగా మేడే దినోత్సవం కార్మికులు కర్షకులు నిర్వహించారు.ఈ కార్యక్రమం లో మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్,మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్,మండల పార్టీ నాయకులు ఎలామంచ శ్రీనివాస్ రెడ్డి, పరుపాటి రవీందర్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, పెరటి యాదవ రెడ్డి, చిలువేరు సాయి గౌడ్, మాజీ సర్పంచ్ గారే నర్సయ్యలి, మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్, ముద్రబోయిన సుధాకర్,చందు రామ్ఎల్లస్వామి, ఐత యాకుబ్ ఐత శంకర్, ఉబ్బని సింహాద్రి, పెద్దగోని జీవన్ గౌడ్, చందు లక్ష్మణ్,రాజేష్‌లి, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం...



కోరుట్ల మే 01 (వుదయం ప్రతినిధి) భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ కథలాపూర్ అధ్యక్షులు మల్యాల మారుతి కథలాపూర్ మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం జనాభా లెక్కలతో పాటే కులగణన జరిపే విధంగా తీసుకున్న నిర్ణయానికి హర్షిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి స్వీట్ల పంపిణి చేయడం జరిగింది ఈకార్యక్రమంలో దయ్య లక్ష్మినర్సయ్య కాసోజీ ప్రతాప్ కథలాపూర్ మహేష్ నరెడ్ల రవి కంటే రాజం మల్యాల శ్రీకర్ కోడిపెల్లి అనీల్ గంగామల్లయ్య కోరుట్ల రాజేష్ చారి మారుతి శ్యామ్ శ్రీకాంత్ భారతీయ జనతా పార్టీ భారతీయ జనతా యువమోర్చా వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మిత్రుని కుటుంబానికి అండగా నిలిచిన బాల్య మిత్రులు

63 వేల ఆర్థిక సహాయం అందజేత





ఎండ పల్లి,మే 01(వుదయం విలేఖరి): చిన్ననాడు తమతో చదువుకున్న మిత్రుడు ఇక లేడని తెలిసి తన తోటి మిత్రులు జీర్ణించుకోలేకపోయారు. బతుకు దెరువుక ఎడారి దేశం పోయి అసువులు బాసిన తమ మిత్రునికి అండగా నిలిచి కొండంత ధైర్యాన్ని ఇచ్చారు కొత్తపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల 2002 ఎసెస్సీ బ్యాచ్ మిత్రులు వివరాల్లోకి వెళితే ఎండపల్లి మండలంలోని కొత్తపేట గ్రామానికి చెందిన బూట్ల రాజేందర్ ఉద్యోగరీత్యా గల్ఫ్ కి వెళ్లి ఉపాధి పొందుతున్నారు. సాఫీగా సాగుతున్న ఆ కుటుంబాన్ని విధి వక్రీకరించింది 20 రోజుల క్రితం సౌదీలో జరిగిన రోడ్డు ప్రమాదం లో రాజేందర్ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మిత్రులు గురువారం స్వగ్రామం వెళ్లి తమ సేకరించిన 63 వేల రూపాయల్లో 58 వేల 45 రూపాయలను మృతుని కూతురు పేరు మీద ఎల్ ఐ సి ఫిక్సడ్ బాండ్, 5 వేల రూపాయల నగదు ను మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మిత్రులు కొదురుపాక సతీష్ నిమ్మ దేవేందర్ మాట్లాడుతూ తమ మిత్రుని కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలని, మృతదేహం స్వగ్రామానికి చేరడానికి ప్రభుత్వ విప్ సహకారం అందించాలని, ప్రభుత్వపరంగా ఎన్నారై పాలసీ, మృతుని భార్యకు ఔట్సోర్సింగ్ ఉద్యోగం ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో కోదురుపాక సతీష్, నిమ్మ దేవేందర్ నిమ్మ సుమన్, వద్కా పురం అశోక్ సతీష్ గంటయి రమ దాసరి రజిత, సునీత, విజయలక్ష్మి, సత్యవతి, స్రవంతి, శ్రీదేవి, గుండేటి మహేందర్, బూట్ల రమేష్, బూట్ల శ్రీనివాస్, సిరిపురం రాజేందర్, పోతు లక్ష్మణ్, గొల్లె ప్రశాంత్, ఎండి మైనుద్దీన్, మధు కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి పాలమూరు జిల్లా సాగునీటి ప్రాజెక్ట్ లను వేగవంతంగా పూర్తి చేస్తాం

సాగునీటి ప్రాజెక్ట్ లను క్షేత్రస్థాయిలో పరిశీలించిన మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు



నాగర్ కర్నూల్ మే 01 (వుదయం ప్రతినిధి) మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా ప్రాజెక్టులను అత్యంత ప్రాధాన్యతగా గుర్తించి పూర్తి చేస్తామని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. పాలమూరు– రంగారెడ్డి ప్రాజెక్ట్ లో ప్రధాన బాగమైన నార్లాపూర్ రిజర్వాయర్ ప్రాజెక్ట్ పంప్ హౌస్, ప్యాకేజీ 2 ఓపెన్ కెనాల్మ, హాత్మాగాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ లిఫ్ట్ –1, వనపర్తి జిల్లా రెవల్లి మండలం ఎదుల రిజర్వాయర్, స్టేజ్ 2, కోడేరు మండలం తీగలపల్లి గ్రామంలో పాలమూరు–రంగా రెడ్డి ప్రాజెక్టు పంప్ హౌస్, సొరంగం, కాల్వ నిర్మాణ పనులను మంత్రులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనులు జరుగుతున్న తీరుపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. పనుల ప్రగతిని మంత్రులకు వివరించారు ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ... ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని ఇరిగేషన్ ప్రాజెక్టులన్నింటినీ వేగవంతంగా చేయడానికి, సమస్యల పరిష్కారం, అవాంతరాలను తొలగించడానికి తాము ప్రాజెక్ట్ లను సందర్శించినట్లు చెప్పారు. మహాత్మాగాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్, నెట్టెంపాడు, బీమా, కోయిల్ సాగర్ ప్రాజెక్ట్ లను పూర్తి చేయడంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, పదేళ్లుగా ఈ ప్రాజెక్ట్ ల పనులు ముందుకు సాగలేదన్నారు. ఈ నాలుగు ప్రాజెక్టులన్నింటినీ సంపూర్ణంగా ఈ ఆర్థిక సంవత్సరంలో 2026 మార్చి 31 వరకు అన్ని విధాలుగా 100% పనులను పూర్తి చేయడానికి ఆ దిశగా చర్యలు తీసుకోనున్నట్లు వెల్లడించారు. పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్ట్ లో భాగంగా నార్లాపూర్, ఏదుల, వట్టెం, కరివేన రిజర్వాయర్లలో 50 టీఎంసీల నీటిని నింపడానికి ఆరు నెలల సమయం పెట్టుకొని, ఏం ఏం పనులు చేయాలో, అదేవిధంగా ఉద్దండాపూర్ రిజర్వాయర్ నింపడానికి 2026 మార్చి వరకు నిర్దిష్ట గడువును నిర్దేశించుకుని ప్రణాళికబద్ధంగా పనులను వేగవంతం చేసి రైతులకు సాగునీటిని అందించేలా చర్యలు తీసుకుంటామని వివరించారు. మహాత్మాగాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం మొదటి లిఫ్టులో నిరుపయోగంగా ఉన్న రెండు మోటార్లను రెండు మూడు నెలల్లో మరమ్మతులు పూర్తి చేసి వినియోగం లోకి తీసుకొస్తామని స్పష్టం చేశారు.మంత్రుల వెంట ఎంపీ మల్లు రవి, రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ చిన్నారెడ్డి, ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యేలు రాజేష్ రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, కలెక్టర్ బాదవత్ సంతోష్, ఇంజనీరింగ్ శాఖ అధికారులు, తదితరులు ఉన్నారు.

# ఘనంగా మేడే ఉత్సవాలు జరిపిన కార్మిక సంఘాలు







న్యూస్ కొండపాక మే 01 (వుదయం ప్రతినిధి) మే డే సందర్భంగా సిఐటియు,సిపిఎం, ఐఎన్టియుసి కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు ఉమ్మడి కొండపాక మండల వ్యాప్తంగా పలు గ్రామాలలో ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జెండా ఆవిష్కరణ గావించిన తర్వాత సిఐటియు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాల్ నర్సయ్య, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ రవీందర్ గౌడ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడులను వెంటనే రద్దు చేస్తూ ప్రజావ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేసారు. కార్మికుల హక్కుల కాపాడుతూ, అసంఘటిత కార్మికులకు వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేసి హమాలీలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు. మే డే స్ఫూర్తితో కార్మికులందరూ ఐక్యంగా పోరాటాలు చేయాలని, కార్మిక హక్కుల సాధన కోసం కార్మిక వర్గం ఏకం కావాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. హమాలీ, గ్రామపంచాయతీ కార్మికులు, భవన నిర్మాణ, ఆటో రంగం ట్రాన్స్పోర్ట్, వ్యవసాయ కార్మికులు, రైతు సంఘం నాయకులు, విద్యుత్తు రంగ కార్మికులతో పాటు సీనియర్ నాయకులు మూడోజు కనకాచారి, అంకిరెడ్డిపల్లి లో తాటోజు రవీంద్ర చారి, దుద్దెడలో జగపతి నాగరాజు, కుకునూరు పల్లి లో భోగి సాయికుమార్, జాప్తినాచారం లోఐఎన్టియుసి జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ రవీందర్ గౌడ్ జెండా ఆవిష్కరణ చేసారు. ఈ కార్యక్రమం లో పలు కార్మిక సంఘాల నాయకులు కార్యకర్తలు సిఐటియు కొండపాక, కుకునూరుపల్లి మండలలా కన్వీనర్లు భోగి సాయి కుమార్,జాలిగామ ప్రభాకర్ ,ఆరుట్ల నర్సింలు, నర్ర ప్రతాపరెడ్డి మిద్దె కిష్టయ్య, ఎర్రబోయిన కనకయ్య, జంగిటి కనకయ్య, దొమ్మాట రోడ్డ బెల్లమయ్య, నాగరాజు, రవికుమార్, బిక్షపతి, లచ్చవ్వ,వెంకటమ్మ,మణెమ్మ, నరసవ్వ, లింగం, ఐలయ్య, ఆంజనేయులు, పోశయ్య, యాదగిరి, నాగవ్వ, లక్ష్మి,మల్లేశం, రాజు, నారాయణ,సుధాకర్, చంద్రయ్య,స్వామి.

# నీలగిరి పెద్దమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి డాక్టర్ రఘు



మేట్ పల్లి మే 01 (వుదయం విలేఖరి) మెట్ పల్లి పట్టణ ఇంద్రనగర్ లో గల నీలగిరి పెద్దమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భారతీయ జనతా పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు డాక్టర్ చిట్నేని రఘు ఈ కార్యక్రమంలో సుఖేందర్ గౌడ్ శ్రీకర్ గౌడ్ కోరుట్ల రాజ్ భారతీయ జనతా పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# చిగురిస్తున్న ఇండో-కెనడా స్నేహం



భారత్–కెనడా మధ్య సుదీర్ఘ విరామం తర్వాత మళ్లీ స్నేహం కొత్త చివుళ్లు వేస్తోందా? ఏడాదిన్నర కాలానికి పైగా గాడి తప్పిన భారత్, కెనడా దౌత్య సంబంధాలు పట్టాలెక్కబోతున్నాయా... అంటే అవుననే చెప్పాలి. కెనడా సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించిన లిబరల్ పార్టీ నేత, ఆ దేశ ప్రస్తుత తాత్కాలిక ప్రధాని, కాబోయే పూర్తికాలపు ప్రధాని మార్క్ కార్నీకి భారత్ ప్రధాని మోదీ పంపిన అభినందన సందేశానికి సంకేతం అదే. మార్క్ కార్నీకి ముందు కెనడా ప్రధానిగా జస్టిన్ ట్రూడో ఉన్నప్పుడు గత అక్టోబరులో రెండు దేశాలూ పరస్పరం హై కమిషనర్లను బహిష్కరించాయి. ఈ ఏడాది జూన్ మాసానికల్లా హై కమిషనర్ల వ్యవస్థను పునరుద్ధరించాలని ఉభయ దేశాలు తలపోస్తున్నాయి. ప్రస్తుతం 'స్పెయిన్'లో భారత రాయబారిగా వ్యవహరిస్తున్న దినేష్ కుమార్ పట్నాయక్ ను కెనడాలో తదుపరి హై కమిషనరుగా భారత్ నియమించే అవకాశముందని, ఇందుకు సంబంధించిన ప్రక్రియ త్వరలో ఆరంభమవనుందని తెలుస్తోంది. కెనడా ఎన్నికల ఓట్ల లెక్కింపు దాదాపు పూర్తయింది. 343 స్థానాలున్న పార్లమెంటు దిగువ సభలో లిబరల్ పార్టీ 168 సీట్లు, కన్జర్వేటివ్ పార్టీ 144 సీట్లు గెలుచుకున్నాయి. ప్రభుత్వ ఏర్పాటుకు పూర్తి మెజారిటీ రావాలంటే లిబరల్ పార్టీ 172 సీట్లు గెలవాలి. కానీ ఆ మేజిక్ నంబరుకు కొద్ది దూరంలో అది ఆగిపోయింది. చిన్న పార్టీల సహకారంతో లిబరల్ పార్టీ మైనారిటీ సర్కారు ఏర్పాటు చేసే అవకాశముంది. ఖలిస్థాన్ వేర్పాటువాద నేత హరదీప్ సింగ్ నిజ్జర్ 2023లో కెనడాలో హత్యకు గురయ్యాడు. భారత ప్రభుత్వ ఏజెంట్లే అతడిని హతమార్చారని కెనడా ఆరోపించడంతో ఆ దేశంతో భారత్ సంబంధాలు దెబ్బతిన్నాయి. తదనంతర పరిణామాల్లో కెనడాలో భారత హై కమిషనర్ సంజయ్ కుమార్ వర్మను కెనడా వెళ్లగొట్టడం, ప్రతిగా కెనడా దౌత్యవేత్తలను ఇండియా బహిష్కరించడం చకచకా జరిగిపోయాయి. దరిమిలా చాలినంత మంది దౌత్యవేత్తలు లేక కెనడా కాన్సులేట్లు మూతపడ్డాయి. నాటి కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో పదవి నుంచి దిగిపోయారు. మరోవైపు కెనడా ఎన్నికల్లో ఖలిస్థాన్ సానుకూల నేత, న్యూ డెమోక్రటిక్ పార్టీ అధ్యక్షుడు జగ్మీత్ సింగ్ కూడా ఓటమి పాలయ్యాడు. ఈ రెండు పరిణామాలు ఇండో–కెనడా బంధం మళ్లీ మొగ్గ తొడిగేందుకు పరిస్థితులను అనుకూలంగా మార్చాయి. ట్రూడోలా కాకుండా మార్క్ కార్నీ మరింత పరిణతితో వ్యవహరిస్తారని భారత్ అభిప్రాయపడుతోంది.


# పుదిచ్చేరి రాష్ట్రాన్ని పర్యావరణ పరిరక్షణ ప్రదేశంగా తీర్చిదిద్దుతాం

**ప్రపంచ పర్యావరణ సంస్థను అభినందించిన పుదుచ్చేరి ముఖ్యమంత్రి రంగస్వామి**



**పుదుచ్చేరి :** పుదుచ్చేరి ముఖ్యమంత్రి సీనియర్ రాజకీయ నాయకులు రంగస్వామి పుదుచ్చేరిలో స్వగృహంలో ప్రపంచ పర్యావరణ సంస్థ జాతీయ అధ్యక్షులు డాక్టర్ సిహెచ్ భద్ర ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పర్యావరణ జీవజాతి సంరక్షణ కోసం మన ప్రపంచ పర్యావరణ సమస్య చేస్తున్న కార్యక్రమాలను అడిగి తెలుసుకుని ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. ఈ రోజులలో ఇటువంటి సమస్యను చూడడం చాలా ఆశ్చర్యంగా ఉందని ఆయన ఆశ్చర్యను వ్యక్తపరిచారు ఈ భూమి మీద జీవజాతిని వృక్షజాతిని మానవజాతిని జంతు జాతిని జీవవైవిద్యాన్ని కాపాడటమే లక్ష్యంగా పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులను చైతన్య పరుస్తూ ప్రపంచ పర్యావరణ సంస్థ పర్యావరణ పరిరక్షణ ఏకమవుదాం రండి అన్న ఏకైక నినాదంతో పని చేయడం నిజంగా ఎంతో గొప్ప విషయం అన్నారు ఇటువంటి సమస్యతో కలిసి మా ప్రభుత్వం పని చేస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు భవిష్యత్తులో పుదిచ్చేరి కేంద్ర పాలిత రాష్ట్రాన్ని పర్యావరణ పరిరక్షణ అనుకూలమైన ప్రదేశంగా తీర్చిదిద్దుతామని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి తెలియజేశారు .ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ రికగ్నేషన్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ కరస్పాండెంట్స్ అసోసియేషన్ గౌరవ చైర్మన్ తమ్మినేని సత్యనారాయణ ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రతి పాఠశాల విద్యార్థి ప్రపంచ పర్యావరణ సంస్థ చెబుతున్న సూత్రాలను తప్పకుండా పాటించడానికి మీ ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోవాలని అందుకోసం ప్రతి విద్యార్థి కనీసం తన పాఠశాల విద్య కాలంలో కనీసం 10 మొక్కలు నాటాలని వాటిని పరిరక్షించాలని అన్ని వేదికల మీద పర్యావరణానికి అనుకూలమైన విద్యార్థులను తయారు చేయాలని అందుకు పుదుచ్చేరి ప్రభుత్వం సంపూర్ణ సహాయ సహకారాలు అందించాలని పుదుచ్చేరి భారతదేశంలోనే ప్రపంచంలోనే ఎంతో సుందరమైన ప్రదేశం ప్రతి సంవత్సరం లక్షలాది మంది పర్యాటకులు ఈ ప్రాంతాన్ని సందర్శిస్తారు ప్రతి పర్యాటకుడు పర్యాటకురాలు కనీసం ఒక మొక్కను నాటి అందమైన మన పుదిచ్చేరిని నిర్మించాలని అందుకోసం ప్రభుత్వం స్వచ్ఛంద సంస్థలు ముఖ్యంగా ప్రతి ఒక్కరు ప్రపంచ పర్యావరణ సంస్థ కలిసినడవాలని కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు ఈ సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఎన్ రంగస్వామి మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా పర్యావరణ పరిరక్షణ కోసం మన ప్రపంచ పర్యావరణ సంస్థ దేశంలో రాష్ట్రంలో ప్రపంచంలో ఏ సమస్త చేయలేనని కార్యక్రమాలు నిర్వహిస్తూ లక్షలాది మొక్కలు నాటుతూ వేలాది కార్యక్రమాలు టాక్స్ ఫైలింగ్ ఇండియా సంస్థ చైర్మన్ చల్లూరి శ్రీనివాస్ సహకారంతో నిర్వహిస్తూ ప్లాస్టిక్ వ్యతిరేకంగా దాదాపుగా రెండు నుంచి ఐదు లక్షల క్లాస్ బ్యాగులను పంచిపెట్టి ప్రతి విద్యార్థి ప్రతి ఒక్కరు తమ విద్యార్థి దశలో తమ పుట్టినరోజు తమ వివాహ దినోత్సవ వేడుకలలో తమ పూర్వికులు చనిపోయిన వర్ధంతి దినోత్సవాల్లో మొక్కలని బహుమతులుగా సమర్పించాలని అందుకోసం ప్రపంచ పర్యావరణ సంస్థ చేస్తున్న అన్ని కార్యక్రమాలు నిస్వార్థంగా ప్రతి ఒక్కరు ముందుకు నడిపించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో ప్రపంచ పర్యావరణ సంస్థ పాండిచ్చేరి రాష్ట్ర కోఆర్డినేటర్ సురేష్ తదితరులు పాల్గొని ప్రపంచ పర్యావరణ సంస్థ చేస్తున్న కార్యక్రమాలు దేశం కోసం భవిష్యత్తు తరాల కోసం భూగోళం సంరక్షణ కోసం జరుగుతున్నాయని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ప్రపంచ పర్యావరణ సంస్థ ప్రధాన కార్యదర్శి నిఖిల్ కోశాధికారి రిజ్వాన్ మరియు సహాయ కార్యదర్శి రాజేష్ గౌడ్ తదితరులు పాల్గొని సందర్భంగా ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేశారు

## జాతీయ భద్రతా సలహా బోర్డు చైర్మన్‌గా అలోక్ జోషి



**ఇంటర్నెట్‌డెస్క్:** పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. తాజాగా జాతీయ భద్రతా సలహా బోర్డును పునర్వ్యవస్థీకరించింది. అలాగే 'రా' మాజీ చీఫ్ అలోక్ జోషిని ఆ బోర్డు ఛైర్మన్‌గా నియమించింది. ఈ ఘటన వేళ ఈ నియామకం జరగడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఆయనతో పాటు ఆరుగురు సభ్యులు ఉన్నారు. భారత సైన్యంలో పనిచేసిన మాజీ అధికారులు ఎయిర్ మార్షల్ పీఎం సిన్హా, లెఫ్టినెంట్ జనరల్ ఏకే సింగ్, అడ్మిరల్ మోంటీ ఖన్నా, మాజీ ఐపీఎస్‌లు రాజీవ్ రంజన్ వర్మ, మన్మోహన్ సింగ్, మాజీ ఐఎఫ్ఎస్ బి.వెంకటేశ్ వర్మ సభ్యులుగా ఉన్నారు. భద్రతా వ్యవహారాలపై క్యాబినెట్ కమిటీ భేటీలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. దీంతో పాటు రాజకీయ, ఆర్థిక వ్యవహారాలపై క్యాబినెట్ కమిటీ సమావేశాలు కూడా జరిగాయి. ఇదిలా ఉంటే.. పహల్గాం ఉగ్రదాడికి ప్రతిస్పందనపై నిర్ణయం భద్రతా బలగాలదే అని నిన్న జరిగిన అత్యున్నత స్థాయి సమావేశంలో ప్రధాని మోదీ స్వేచ్ఛ ఇచ్చారు. ఉగ్రవాదాన్ని మట్టి కరిపించాలన్నది జాతీయ సంకల్పమని, దీనిని నెరవేర్చేందుకు దృఢ నిశ్చయంతో ఉన్నామని అన్నారు. అలాగే ఈ రోజు వరుస భేటీలకు అధ్యక్షత వహించడం చూస్తుంటే.. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకునేందుకు భారత్ సిద్ధమవుతున్నట్లు కనిపిస్తోంది.

# మరిన్ని ఉగ్రదాడులు.. అప్రమత్తమైన ఇంటెలిజెన్స్



**శ్రీనగర్ :** జమ్మూ కాశ్మీర్లో మరిన్ని ఉగ్రదాడులకు అవకాశం ఉందని ఇంటెలిజెన్స్ వర్గాలు కేంద్రాన్ని హెచ్చరించాయి. దాంతో అప్రమత్తమైన ప్రభుత్వం జమ్మూ కాశ్మీర్లోని సగానికి పైగా పర్యాటక స్థలాలను మూసివేసింది. మరికొన్ని పర్యాటక స్థలాల వద్ద భద్రత పెంచింది. కాశ్మీర్ వ్యాప్తంగా 87 టూరిస్టు కేంద్రాలు ఉండగా 48 నుంచి 50 వరకు పర్యాటక స్థలాలను మూసివేసినట్లు ప్రభుత్వం ప్రకటించింది. సోన్ మార్గ్, దాల్ లేక్, గుల్మార్గ్, బైసారన్ లోయ సహా సున్నితమైన పర్యాటక కేంద్రాలలో ప్రత్యేక భద్రత దళాలు ఏర్పాటు చేశారు. పర్యాటకులు ప్రవేశించడానికి అనుమతించని టూరిస్ట్ ప్రదేశాలలో గురేజ్ లోయ, దూద్‌పత్రి ఉన్నాయి. గత వారం 'మినీ స్విట్జర్లాండ్'గా పిలుచుకునే బైసరన్‌లో ఉగ్రవాదులు పర్యాటకులపై దాడి చేయగా 26 మంది ప్రాణాలు కోల్పోయారు. 2019 పుల్వామా దాడి తర్వాత కాశ్మీర్ లోయలో అతిపెద్ద దాడి ఇది. పర్యాటకులకు ముప్పు ఉందని, మరో ఉగ్రదాడి జరిగే అవకాశం ఉందని భావించి కాశ్మీర్‌లోని 87 పబ్లిక్ పార్కులు, ప్రదేశాలలో 48 చోట్ల గేట్లు మూసివేశారు. భద్రతా సమీక్ష కొనసాగుతోందని, రాబోయే రోజుల్లో జాబితాలో మరిన్ని ప్రదేశాలను మూసివేసే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారని తెలిపింది. మూసివేసిన పర్యాటక ప్రదేశాలు కాశ్మీర్‌లోని సుదూర ప్రాంతాలలో ఉన్నాయని, గత పదేళ్లలలో తెరుచుకున్న కొత్త టూరిస్ట్ స్పాట్స్ కూడా మూసివేసినట్లు అధికారులు తెలిపారు. పర్యాటకులు సందర్శించలేని ప్రదేశాలలో కోకెర్నాగ్, దుక్సమ్, మార్గన్ టాప్, సింథాన్ టాప్, అచ్చబల్, బాంగస్ లోయ, తోసామైదాన్ ఉన్నాయి.ఏప్రిల్ 22న జరిగిన పహల్గాం ఉగ్రదాడి కేసును జాతీయ దర్యాప్తు సంస్థ దర్యాప్తు చేస్తోంది. ఉగ్రదాడికి సంబంధించి రోజుకో వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఆ వీడియోల ఆధారంగా, ఆ వీడియో తీసిన వ్యక్తుల సమాచారాన్ని సేకరిస్తున్నారు. అసలు ఆ సమమయంలో ఏం జరిగింది, ప్రత్యక్ష సాక్షులను విచారించడానికి అధికారులు వివరాలు సేకరిస్తున్నారు. ఉగ్రదాడి జరిగిన బైసరస్ లోయ ప్రదేశంలో ఐఎన్ఐఏ అధికారులు సీన్ రీక్రియేట్ చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఆ సమయంలో బైసరన్ లోయను సందర్శించిన వారిని ప్రశ్నించి ఉగ్రదాడికి సంబంధించి పూర్తి వివరాలు సేకరించే పనిలో అధికారులు ఉన్నారు.

## జనాభా లెక్కలతోనే కులగణన

**ఇంటర్నెట్ డెస్క్:** దేశంలో కులగణనకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే జనాభా లెక్కల్లోనే దీనిని చేర్చుతామని కేంద్రం ప్రకటించింది. కులగణన పేరుతో కాంగ్రెస్ సర్వే చేయించిందని, ఆయా రాష్ట్రాల్లో చేపడుతున్న సర్వేల్లో పారదర్శకత లేదని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. నేడు కేంద్ర కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయాలకు సంబంధించిన వివరాలను మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. రాజకీయ వ్యవహారాల కేబినెట్ కమిటీ (సీసీపీఏ)ను సూపర్ కేబినెట్‌గా వ్యవహరిస్తారు. నేడు జరిగిన భేటీలో కులగణనకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. కులగణన అంశం కేంద్రం పరిధిలోకి వస్తున్నప్పటికీ.. కొన్ని రాష్ట్రాలు మాత్రం సర్వేల పేరుతో వాటిని నిర్వహించాయన్నారు. ముఖ్యంగా విపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో రాజకీయ కారణాల వల్ల వాటిని చేపట్టారని విమర్శించారు. తదుపరి దేశవ్యాప్తంగా చేపట్టే జనాభా లెక్కల ప్రక్రియలో కులగణనను చేర్చి పారదర్శకంగా చేపట్టాలన్నదే మోదీ ప్రభుత్వ సంకల్పమని చెప్పారు. ఏప్రిల్ 2020లోనే జనాభా లెక్కలు చేపట్టాల్సి ఉన్నప్పటికీ.. కొవిడ్ కారణంగా వాయిదా పడిన విషయం తెలిసింది. భారత్–పాకిస్థాన్ సరిహద్దులో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ.. గత రెండు రోజులుగా దిల్లీలో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఇందులో భాగంగా మంగళవారం ప్రధాని మోదీ నేతృత్వంలో రక్షణమంత్రి, జాతీయ భద్రతా సలహాదారు, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్, త్రివిధ దళాధిపతులతో సమావేశం జరిగింది. నేడు భద్రతపై కేబినెట్ కమిటీ , అనంతరం రాజకీయ వ్యవహారాల కేబినెట్ కమిటీ భేటీ జరిగింది.

## బంగ్లాదేశ్‌లో అరెస్టైన హిందూ సన్యాసి చిన్మయ్ దాస్‌కు.. ఆరు నెలల తర్వాత బెయిల్





**ఢాకా:** బంగ్లాదేశ్‌లో దేశద్రోహం కేసులో అరెస్టైన హిందూ సన్యాసి చిన్మయ్ కృష్ణ దాస్‌కు బెయిల్ లభించింది. ఆరు నెలలుగా జైలులో ఉన్న ఇస్కాన్ మాజీ పూజారికి బంగ్లాదేశ్ హైకోర్టు బుధవారం బెయిల్ మంజూరు చేసింది. చిన్మయ్ దాస్ అనారోగ్యంతో ఉన్నారని, ఎలాంటి విచారణ లేకుండా జైలులో మగ్గుతున్నారని ఆయన తరుపు న్యాయవాది హైకోర్టుకు తెలిపారు. గత ఏడాది నవంబర్‌లో బంగ్లాదేశ్‌లో అల్లర్ల నేపథ్యంలో షేక్ హసీనా ప్రభుత్వం పతనమైంది. ఈ సందర్భంగా అల్లరిమూకలు ఆ దేశంలోని హిందువులు, హిందూ ఆలయాలను లక్ష్యంగా చేసుకుని దాడులకు పాల్పడ్డారు. కాగా, రంగ్‌పూర్‌లో హిందువులపై జరిగిన హింసను ఖండిస్తూ పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీలో చిన్మయ్ కృష్ణ దాస్ మాట్లాడారు. ఈ సందర్భంగా బంగ్లాదేశ్ జాతీయ జెండాను అగౌరవపరిచారన్న ఆరోపణలపై నవంబర్ 25న ఢాకాలో ఆయనను అరెస్ట్ చేశారు. దేశద్రోహం కేసు నమోదు చేశారు. ఇస్కాన్‌తో సంబంధం ఉన్న ఆయనతోపాటు 17 మంది హిందువుల బ్యాంకు ఖాతాలను స్తంభింపజేశారు. మరోవైపు నవంబర్ 26న ఛటోగ్రామ్ కోర్టు చిన్మయ్ దాస్‌కు రిమాండ్ విధించి జైలుకు పంపింది. డిసెంబర్ 11న అదే కోర్టు ఆయన బెయిల్ పిటిషన్ తిరస్కరించింది. దీంతో చిన్మయ్ కృష్ణ దాస్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో అరెస్టైన ఆరు నెలల తర్వాత ఆయనకు బెయిల్ మంజూరైంది.

## ఆపరేషన్ కగార్ సక్సెస్



**ములుగు :** తొమ్మిది రోజులపాటు కొనసాగిన ఆపరేషన్ కగార్‌లో భద్రతా బలగాలు మావోయిస్టులపై పైచేయి సాధించాయి. కర్రెగుట్టలపై మొత్తానికి పట్టు సాధించాయి. బుధవారం సాయుధ బలగాలు గుట్టలపై జాతీయ జెండాను ఎగరేశాయి. అంతేకాదు.. త్వరలో అక్కడ బేస్ క్యాంప్ ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం. కర్రెగుట్ట అటు ఛత్తీస్‌గఢ్ బీజాపూర్ జిల్లా ఊసూర్ బ్లాక్ పరిధిలో.. ఇటు ములుగు వాజేడు మండలం పరిధిలో విస్తరించి ఉన్నాయి. ఆపరేషన్ కగార్‌లో భాగంగా 10 వేలకు పైగా సాయుధ బలగాల సిబ్బందితో కర్రెలగుట్టను చుట్టుముట్టారు. డ్రోన్‌లు, హెలికాప్టర్‌లతో కూంబింగ్ కొనసాగించారు. ఈ క్రమంలో జరిగిన ఎదురు కాల్పుల్లో పలువురు మావోయిస్టులు మరణించిన సంగతీ తెలిసిందే. డీఆర్‌జీ బస్తర్ ఫైటర్, కోబ్రా, సీఆర్పీఎఫ్, ఎస్టీఎఫ్ సైనికులు ఈ కూంబింగ్‌లో పాల్గొన్నారు. ఈ క్రమంలో రాయ్‌పూర్ నుంచి ఆపరేషన్‌ను పర్యవేక్షించిన ఐబీ చీఫ్ ఇవాళ నేరుగా కర్రెలగుట్టకు చేరుకున్నట్లు సమాచారం. ఇప్పటిదాకా ఆపరేషన్‌లో పాల్గొన్న టీం మొత్తాన్ని వెనక్కి రప్పించి.. అక్కడికి కొత్త టీంను మోహరింపజేయనున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే త్వరలో సీఆర్‌పీఎఫ్ అక్కడ బేస్ క్యాంప్‌ను ఏర్పాటు చేయనుంది. ఇటు తెలంగాణ, అటు ఛత్తీస్‌గఢ్‌లకు ఉపయోగపడేలా ఈ బేస్ ఉండనున్నట్లు సమాచారం.

## అప్పు ఇవ్వొద్దు.. పాక్‌పై భారత్ ఆర్థిక యుద్ధం



**ఢిల్లీ:** పహల్గాం ఉగ్రదాడితో ప్రతీకారంతో రగిలిపోతున్న భారత్ .. పాకిస్తాన్‌ను ఆర్థికంగా మరింత ఇబ్బందే పెట్టే ప్రయత్నాల్ని ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా దాయాది దేశంపై భారత్ ఆర్థిక యుద్ధం ప్రకటించింది. పాకిస్తాన్‌కు అప్పు ఇవ్వొద్దంటూ భారత్ అంతర్జాతీయ ద్రవ్య నిధిపై ఒత్తిడి చేస్తోంది. ఆ మేరకు అభ్యంతరం తెలిపింది. గతేడాదిలో ప్రకటించిన పాకిస్తాన్‌కు ఏడు బిలియన్ డాలర్ల బెయిల్ అవుట్ ప్యాకేజీ విషయంలో సమీక్షించాలని కోరింది. పాక్‌కు నిధులు ఇస్తే ఉగ్రవాదులకు మళ్ళిస్తోందని ఐఏఎఫ్ మెంబర్స్‌కు భారత్ వివరిస్తోంది. మే 9న పాకిస్తాన్‌కు అప్పు ఇచ్చే అంశంపై ఐఎంఎఫ్ బోర్డు చర్చించనుంది. ఈ తరుణంలో పాక్‌కు ఎట్టి పరిస్థితుల్లో అప్పు ఇవ్వొదని భారత్ వాదిస్తోంది. ఇదే అంశంపై భద్రతామండలి నాన్ పర్మినెంట్ మెంబర్స్‌తో భారత విదేశాంగ శాఖ మంత్రి జై శంకర్ చర్చలు జరుపుతున్నారు. పాకిస్తాన్‌కు ఏడు బిలియన్ డాలర్ల బెయిల్ అవుట్ ప్యాకేజీని సమీక్షించాలని కోరనున్నారు

బిజినెస్

## ఇండియాలో 15 శాతం పడిపోయిన పుత్తడి డిమాండ్



ఇండియాలో బంగారం కొనుగోళ్లు పడిపోయాయి. పుత్తడికి డిమాండ్ తగ్గినట్లు తేలింది. జనవరి–మార్చి త్రైమాసికంలో బంగారానికి సుమారు 15 శాతం డిమాండ్ తగ్గినట్లు వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ రిపోర్టు పేర్కొన్నది. ఆ త్రైమాసికంలో గోల్డ్ సేల్స్ 118.1 టన్నులకు పడిపోయినట్లు చెబుతున్నారు. ప్రస్తుతం తులం బంగారం ధరి లక్ష వరకు ఉన్నది. డబ్ల్యూజీసీ అంచనాల ప్రకారం ఈ యేడాది బంగారం డిమాండ్ 700 నుంచి 800 టన్నుల వరకు ఉంటుందని భావిస్తున్నారు. వాస్తవానికి ఈ ఏడాదిలో బంగారం ధర 25 శాతం పెరిగింది. 10 గ్రాముల బంగారానికి లక్ష చేరిందన్న గుబులు కొనుగోలుదార్లకు పట్టుకున్నది. అయితే అక్షయ తృతీయ సందర్భంగా బంగారం సేల్స్ బాగున్నట్లు డబ్ల్యూజీసీ ఇండియా సీఈవో సచిన్ జైన్ తెలిపారు. పుత్తడి ధర పెరగడంతో కొందరు దాన్ని కొనేందుకు వెనుకాడుడ్తున్నారు.

## మార్కెట్లకు స్వల్ప నష్టాలు



ముంబయి: దేశీయ మార్కెట్లు బుధవారం స్వల్ప నష్టాలను చవిచూశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు ఉన్నప్పటికీ.. భారత్–పాక్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు సూచీలపై ప్రభావం చూపించాయి. మదుపర్లు ఆచితూచి వ్యవహరించడంతో ట్రేడింగ్ ఆద్యంతం సూచీలు తీవ్ర ఊగిసలాటకు గురై చివరకు స్వల్పంగా నష్టపోయాయి. ఈ ఉదయం 80,370 పాయింట్ల వద్ద ఉత్సాహంగానే ప్రారంభమైన సెన్సెక్స్ ఆరంభంలో కాసేపు లాభాల్లో పయనించింది. ఇంట్రాడేలో 80,525.61 గరిష్ఠ స్థాయిని తాకింది. అయితే, ఆ జోరు ఎంతో సేపు కొనసాగలేదు. మదుపర్ల లాభాల స్వీకరణతో ఒత్తిడికి గురైన సూచీ.. ఒక దశలో 79,879 కనిష్ఠ స్థాయికి పడిపోయింది. చివరకు కాస్త తేరుకుని 46.14 పాయింట్ల స్వల్ప నష్టంతో 80,242.24 వద్ద ముగిసింది. అటు నిఫ్టీ కూడా అత్యల్పంగా 1.75 పాయింట్లు తగ్గి 24,334.20 వద్ద స్థిరపడింది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 47 పైసలు పెరిగి 84.49గా కొనసాగుతోంది. నిఫ్టీలో మారుతి సుజుకీ, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, భారతీ ఎయిర్‌టెల్, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ షేర్లు రాణించగా.. బజాజ్ ఫిన్‌సర్వ్, బజాజ్ ఫైనాన్స్, ట్రెంట్, టాటా మోటార్స్, ఎస్‌బీఐ షేర్లు ఒత్తిడికి గురయ్యాయి. రియల్టీ సూచీ 2 శాతం పెరగ్గా.. మీడియా, ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ సూచీలు 2శాతం మేర కుంగాయి.

# ఆ టికెట్‌తో ఇక రైలు ఎక్కలేరు!



దేశంలో కోట్లాది మంది రైలు ప్రయాణికులను ప్రభావితం చేసే కొత్త రూల్‌ను భారతీయ రైల్వే ప్రవేశపెడుతోంది. రైళ్లలో ప్రయాణ సౌకర్యాన్ని పెంచడం, రిజర్వ్‌డ్ కోచ్‌లలో రద్దీని నివారించడం లక్ష్యంగా ఇండియన్ రైల్వే మే 1 నుండి కొత్త నిబంధనను అమలు చేస్తోంది. ఈ నిబంధన ప్రకారం వెయిటింగ్ లిస్ట్ టికెట్లు ఉన్న ప్రయాణికులను ఇకపై స్లీపర్, ఏసీ బోగీల్లో అనుమతించరు.

**వీరిపైనే ప్రభావం**

రైల్వే అమలు చేస్తున్న ఈ కొత్త మార్గదర్శకాలు ముఖ్యంగా రైల్వే కౌంటర్ల నుంచి వెయిటింగ్ లిస్ట్ టికెట్లు బుక్ చేసుకునే వారిపై ప్రభావం చూపనున్నాయి. ఐఆర్‌సీటీసీ, ఇతర అధీకృత వెబ్‌సైట్ల ద్వారా ఆన్‌లైన్ చేసుకున్న టికెట్లు కన్‌ఫర్మ్ కాకపోతే ఆటోమేటిక్ అవి రద్దవుతాయి. ఆఫ్‌లైన్‌లో రైల్వే కౌంటర్ల ద్వారా బుక్ చేసుకున్న టికెట్లు కన్‌ఫర్మ్ కాకపోయినప్పటికీ ప్రయాణికులు వాటితో రైలు ఎక్కే అవకాశం ఉండేది. అలా ఎక్కిన ప్రయాణికులు ఎక్కడైనా ఖాళీ ఉంటే టీటీఈ ద్వారా వాటిని పొందే వీలు ఉండేది. అయితే ఇలా ఎక్కువ మంది స్లీపర్ లేదా ఏసీ బోగీల్లోకి ప్రవేశించి అన్ రిజర్వ్ డ్ సీట్లను ఆక్రమించుకోవడం లేదా ఆయా కోచ్‌లలో రద్దీకి కారణమవుతున్నారు.

**టీటీఈలకు అధికారాలు**

కొత్త ఆదేశాల ప్రకారం.. ట్రావెలింగ్ టికెట్ ఎగ్జామినర్లకు (టీటీఈ) భారతీయ రైల్వే కొన్ని అధికారాలు ఇచ్చింది. వెయిటింగ్ లిస్ట్ టికెట్లతో రిజర్వ్‌డ్ స్లీపర్ లేదా ఏసీ సీట్లను ఆక్రమించుకున్న ప్రయాణికులకు జరిమానా విధించవచ్చు. అలాగే అటువంటి ప్రయాణికులను అన్‌రిజర్వ్‌డ్ టికెట్ హోల్డర్లు ప్రయాణించే జనరల్ కోచ్‌కు పంపించే అధికారం టీటీఈలకు ఉంటుంది.

**ఈ నిబంధన ఎందుకంటే..**

ప్రయాణికుల సౌకర్యార్థం ఈ నిబంధనను అమలు చేస్తున్నామని నార్త్ వెస్ట్రన్ రైల్వే చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ కెప్టెన్ శశికిరణ్ వివరించారు. వెయిటింగ్ టికెట్ హోల్డర్లు కోచ్‌లలోకి ప్రవేశించి రిజర్వ్‌డ్ సీట్లను బలవంతంగా ఆక్రమించుకుంటున్నారని, ప్రయాణికులు తిరిగేందుకు కూడా వీలులేకుండా మార్గాలను స్తంభింపజేస్తున్నారని తరచూ ఫిర్యాదులు వస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కొత్త నిబంధనతో రైళ్లలో ఎక్కేందుకు వెయిటింగ్ లిస్ట్ టికెట్లపై ఆధారపడే ప్రయాణికులు తమ ప్రయాణ ప్రణాళికలను పునరాలోచించుకోవాల్సి ఉంటుంది. ఇకపై స్లీపర్, ఏసీ బోగీల్లో ప్రయాణించాలంటే కన్ఫర్మ్ టికెట్ తప్పనిసరి. లేదంటే మీ ట్రిప్ క్యాన్సిల్ చేసుకోవడమో లేదా జనరల్ అన్ రిజర్వ్‌డ్ క్లాస్‌లో ట్రావెల్ చేయడమో చేయాల్సి ఉంటుంది.

# రోజూ 13,698 వాహనాలు అమ్ముతారట!



వార్షిక ప్రాతిపదికన వృద్ధి 2%–%4 శాతానికి పరిమితమైనా.. దేశీ, విదేశీ మార్కెట్లలో అమ్మకాల దన్నుతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ప్యాసింజర్ల వాహనాల విక్రయాలు 50 లక్షల మార్కును తాకే అవకాశం ఉందని క్రిసిల్ రేటింగ్స్ ఒక నివేదికలో వెల్లడించింది. అంటే రోజూ 13,698 వాహనాలు విక్రయిస్తారని అంచనా వేసింది. తద్వారా వరుసగా నాలుగో ఏడాదీ రికార్డు అమ్మకాలు సాధించినట్లవుతుందని క్రిసిల్ రేటింగ్స్ పేర్కొంది. సాధారణం కన్నా మెరుగైన వర్షపాతం ఉంటుందనే అంచనాలతో గ్రామీణ ప్రాంతాలు కోలుకుంటే ఎంట్రీ%–%స్థాయి కార్లకు డిమాండ్ మెరుగుపడొచ్చని వివరించింది. 'ప్యాసింజర్ వాహనాల వృద్ధి ఈ ఆర్థిక సంవత్సరం 2%–%4 శాతానికి పరిమితం కావచ్చు. కానీ, కొత్త ఉత్పత్తులతో యుటిలిటీ వాహనాల (యూవీ) వృద్ధి 10 శాతం స్థాయిలో దూసుకెళ్తుంది. మొత్తం అమ్మకాల పరిమాణంలోను, కొత్తగా వచ్చే మోడల్స్‌లోనూ యూవీల వాటా 68%–%70 శాతంగా ఉండనుంది' అని క్రిసిల్ రేటింగ్స్ సీనియర్ డైరెక్టర్ అనుజ్ సేథి తెలిపారు. గత ఆర్థిక సంవత్సరంలో మొత్తం ప్యాసింజర్ వాహనాల అమ్మకాల్లో దేశీ మార్కెట్ వాటా 85 శాతంగా ఉండగా, మిగతా వాటా ఎగుమతులది ఉంది.

**ఈవీల వృద్ధి 3.5 శాతానికి పరిమితం..**

కొత్త మోడల్స్ ప్రవేశపెట్టినా, బ్యాటరీ ఖరీదు తగ్గినా అధిక రేట్లు, ఒక మోస్తరు చార్జింగ్ మౌలిక సదుపాయాలు, రేంజ్ (మైలేజీ)పరమైన అనుమానాల కారణంగా ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) అమ్మకాల వృద్ధి 3%–%3.5 శాతానికి పరిమితం కావచ్చు. పట్టణ ప్రాంత యూజర్లు దీన్ని రెండో కారు కింద ఒక ఆప్షన్‌గా మాత్రమే పరిగణించవచ్చు. లో బేస్ కారణంగా గతేడాది ఈవీ సెగ్మెంట్ రెట్టింపయినప్పటికీ ఆ తర్వాత వృద్ధి నెమ్మదించింది. టెస్లా సహా గ్లోబల్ ఈవీ మోడల్స్ రావడం వల్ల ప్రీమియం సెగ్మెంట్లో పోటీ తీవ్రతరమవుతుంది. కస్టమర్ల అంచనాలు పెరిగిపోతాయి కాబట్టి దేశీ తయారీ సంస్థలు వేగవంతంగా కొత్త టెక్నాలజీలకు అప్‌గ్రేడ్ కావాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. అయితే, ప్రస్తుతం భారీ టారిఫ్‌లు ఉన్నందున దిగుమతులు వెల్లువెత్తకపోవచ్చు. రాబోయే రోజుల్లో వడ్డీ రేట్ల తగ్గింపు వేగం, ఈవీల వినియోగం, సరఫరావ్యవస్థపరమైన షాక్‌లు మొదలైనవి చిప్‌లు, బ్యాటరీ సెల్స్ లభ్యతపై ప్రభావం చూపే అవకాశం ఉంది. అంతర్జాతీయంగా ప్రతికూల పరిస్థితుల కారణంగా ఎగుమతులు 5–7 శాతానికి నెమ్మదించవచ్చు. మొత్తం ప్యాసింజర్ వాహనాల అమ్మకాల్లో అమెరికా వాటా సుమారు 1 శాతమే కాబట్టి జూన్ నుంచి అమలయ్యే 25 శాతం టారిఫ్‌ల ప్రభావం పరిశ్రమపై పెద్దగా ఉండకపోవచ్చు. భౌగోళికరాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో వాహనాల కంపెనీలు ప్రత్యామ్నాయంగా మెక్సికో, గల్ఫ్ దేశాలు, దక్షిణాఫ్రికా, తూర్పు ఆసియా మార్కెట్లపై దృష్టి పెట్టొచ్చు

# టీమిండియాతో టెస్టులకు ముందు..
# ఇంగ్లండ్ బోర్డు కీలక నిర్ణయం!



సొంతగడ్డపై సమ్మర్ సీజన్ షెడ్యూల్ నేపథ్యంలో ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. న్యూజిలాండ్ మాజీ పేసర్ టిమ్ సౌథీని కోచింగ్ సిబ్బందిలో చేర్చుకునే దిశగా చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. కాగా గతేడాది అంతర్జాతీయ క్రికెట్‌కుఇంగ్లండ్ దిగ్గజ పేసర్ జేమ్స్ ఆండర్సన్ వీడ్కోలు పలికిన విషయం తెలిసిందే. ఆ తర్వాత అతడు ఇంగ్లిష్ జట్టు ఫాస్ట్ బౌలింగ్ కన్సల్టెంట్‌గా అతడు పనిచేశాడు. అయితే, దేశవాళీ క్రికెట్‌లో లంకాషైర్ తరఫున ఆడేందుకు ఆండర్సన్ సిద్ధం కావడంతో ఆ పోస్టు ఖాళీ అయింది. ఈ నేపథ్యంలోనే కివీస్ మాజీ ఆటగాడు టిమ్ సౌథీకి ఇంగ్లండ్ బోర్డు ఆహ్వానం పంపినట్లు తెలుస్తోంది. కాగా ఇంగ్లండ్ టెస్టు, పరిమిత ఓవర్ల క్రికెట్ హెడ్‌కోచ్‌గా న్యూజిలాండ్ దిగ్గజం బ్రెండన్ మెకల్లమ్ పనిచేస్తున్న విషయం తెలిసిందే. రెడ్‌బాల్ క్రికెట్‌లో మెకల్లమ్ 'బజ్‌బాల్'తో సరికొత్త ప్రయోగాలు చేసి సఫలమైనా.. వైట్ బాల్ క్రికెట్‌లో మాత్రం అనుకున్న ఫలితాలు రాబట్టలేకపోతున్నాడు. ఇదిలా ఉంటే.. సౌథీతో మెకల్లమ్‌కు మంచి అనుబంధం ఉంది. అతడి చొరవతోనే ఇంగ్లిష్ జట్టు బోర్డు ఈ కివీస్ పేసర్‌ను కోచింగ్ సిబ్బందిలోకి తీసుకోవాలని భావిస్తున్నట్లు బీబీసీ తన కథనంలో పేర్కొంది. కాగా మెకల్లమ్ జట్టులో ఇప్పటికే న్యూజిలాండ్ నుంచి జీతన్ పటేల్ ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. ఇంగ్లండ్ జట్టు స్పిన్ బౌలింగ్ కోచ్‌గా అతడు సేవలు అందిస్తున్నాడు. ఇక సౌథీ కూడా చేరితే హెడ్‌కోచ్‌తో కలిపి ఈ సంఖ్య ?మూడుకు చేరుతుంది.

**టీమిండియాతో ఐదు టెస్టులు**

ఇక 36 ఏళ్ల టిమ్ సౌథీ గతేడాది డిసెంబరులో రిటైర్మెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే. న్యూజిలాండ్ తరఫున 107 టెస్టులు, 161 వన్డేలు, 125 టీ20 మ్యాచ్‌లు ఆడిన ఈ రైటార్మ్ పేసర్... ఆయా ఫార్మాట్లలో 391, 221, 164 వికెట్లు తీశాడు. కాగా ఇంగ్లండ్ జింబాబ్వేతో ఏకైక టెస్టుతో తమ వేసవి సీజన్‌ను మొదలుపెట్టనుంది. ఆ తర్వాత వెస్టిండీస్‌తో పరిమిత ఓవర్ల సిరీస్ ఆడనుంది. అనంతరం జూన్ 20 నుంచి టీమిండియాతో ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో తలపడనుంది.

## '2025 సీజన్ తర్వాత ఐపీఎల్‌కు ధోనీ రిటైర్మెంట్ ప్రకటించాలి'



ఇంటర్నెట్ డెస్క్: ఐపీఎల్‌లో ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన చెన్నై సూపర్ కింగ్స్ ఈ సారి పేలవ ప్రదర్శన చేస్తోంది. సీఎస్కే అన్ని విభాగాల్లో విఫలమవుతూ ప్లే ఆఫ్స్ రేసులో చాలా వెనుకబడి పోయింది. ఇప్పటివరకు 9 మ్యాచ్‌లు ఆడి రెండే విజయాలు మాత్రమే సాధించింది. మిగిలిన ఐదు మ్యాచ్‌ల్లో గెలిచినా సీఎస్కే పాయింట్ల పట్టికలో టాప్–4లో నిలిచే అవకాశాలు లేవు. గాయం కారణంగా కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ ఐదు మ్యాచ్‌ల తర్వాత సీజన్ మొత్తానికి దూరం కావడం, ఉన్న ఆటగాళ్లు నిలకడగా ఆడకపోవడం వల్ల చెన్నై ఇబ్బందిపడుతోంది. తిరిగి కెప్టెన్సీ పగ్గాలు అందుకున్న ధోనీ కూడా పెద్దగా రాణించట్లేదు. ఈ సీజన్‌లో 98 బంతులు ఎదుర్కొన్న ధోనీ.. 140 పరుగులు మాత్రమే చేశాడు. ఈ నేపథ్యంలో ఆస్ట్రేలియా మాజీ ఆటగాడు ఆడమ్ గిల్‌క్రిస్ట్ ధోనీ గురించి మాట్లాడాడు. 2025 సీజన్ తర్వాత ఐపీఎల్‌కు ధోనీ రిటైర్మెంట్ ప్రకటించాలని సూచించాడు. 'ధోనీ ఇప్పటికే తాను సాధించాల్సిందంతా సాధించేశాడు. ఆటపరంగా అతను ఇంకా నిరూపించుకోవాల్సింది ఏమీ లేదు. అయితే, ఏం చేయాలన్నది మాత్రం అతని ఇష్టమే. కానీ, నా అభిప్రాయం ప్రకారం జట్టు అవసరాల దృష్ట్యా వచ్చే ఏడాది అతను ఆడాల్సిన అవసరం లేదు. ఐ లవ్ యూ ఎం ఎస్. నువ్వొక ఛాంపియన్‌వి. ఐకాన్‌వి' అని గిల్‌క్రిస్ట్ పేర్కొన్నాడు. వచ్చే సీజన్‌కు ముందు జట్టులో మార్పులు చేయాల్సిన అవసరం ఉందన్నాడు. ధోనీతోపాటు షేక్ రషీద్, దేవాన్ కాన్వే, దీపక్ హుడాలను పక్కనపెట్టాలని గిల్‌క్రిస్ట్ సూచించాడు. ఇక, ఐపీఎల్ 2025 సీజన్‌లో దిశ ముగిసేసరికి పాయింట్ల పట్టికలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, ముంబయి ఇండియన్స్ టాప్ 2లో నిలుస్తాయని విశ్వాసం వ్యక్తం చేశాడు.

స్పోర్ట్స్

## 2026 ఏషియన్ గేమ్స్‌లో క్రికెట్.. గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన ఒలింపిక్ కమిటీ



వచ్చే ఏడాది జపాన్‌లో జరుగనున్న 20వ ఆసియా క్రీడల్లో క్రికెట్ చేరికకు గ్రీన్ సిగ్నల్ లభించింది. ఆర్గనైజింగ్ కమిటీతో భేటి అనంతరం ఒలింపిక్ కౌన్సిల్ ఆఫ్ ఆసియా ఈ విషయాన్ని వెల్లడించింది. తదుపరి ఆసియా క్రీడల్లో క్రికెట్‌తో పాటు మిక్సడ్ మార్షల్ ఆర్ట్స్ క్రీడకు కూడా అప్రూవల్ లభించింది. క్రితం ఆసియా క్రీడల్లో (2022 హాంగ్‌ఝౌ గేమ్స్, చైనా) లాగానే ఈసారి కూడా పురుషులు, మహిళల విభాగాల్లో క్రికెట్ పోటీలు జరుగుతాయి. టీ20 ఫార్మాట్‌లో మ్యాచ్‌లు నిర్వహిస్తారు. 14 పురుష జట్లు, 9 మహిళల టీమ్స్ పాల్గొంటాయి. గత ఆసియా క్రీడల్లో టీమిండియా పురుషులు, మహిళల విభాగాల్లో గోల్డ్ మెడల్స్ సాధించింది. ఆసియా క్రీడల్లో క్రికెట్‌ను తొలిసారి 2010లో పరిచయం చేశారు. ఆతర్వాత కేవలం రెండు సార్లు (2014, 2022) మాత్రమే ఆసియా క్రీడల్లో క్రికెట్‌కు అనుమతి లభించింది. 2028 లాస్ ఏంజెలెస్ ఒలింపిక్స్‌లో క్రికెట్‌ను చేర్చుడంతో తదుపరి ఆసియా క్రీడల్లో కూడా క్రికెట్ నిర్వహణకు గ్రీన్ సిగ్నల్ లభించింది. 1900 (పారిస్ ఒలింపిక్స్) తర్వాత ఒలింపిక్స్‌లో క్రికెట్‌ను చేర్చుడం ఇదే మొదటిసారి. కేవలం రెండు క్రికెట్ జట్లు పాల్గొన్న ఆ ఒలింపిక్స్‌లో ఫ్రాన్స్‌పై గ్రేట్ బ్రిటన్ 158 పరుగుల తేడాతో విజయం సాధించి గోల్డ్ మెడల్ గెలుచుకుంది. 2026 ఆసియా క్రీడలు సెప్టెంబర్ 19 నుంచి అక్టోబర్ 4 వరకు జరుగుతాయి. పురుషులు, మహిళల విభాగాల్లో భారత్ డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో బరిలోకి దిగుతుంది. గత ఆసియా క్రీడల్లో రుతురాజ్ గైక్వాడ్ నేతృత్వంలోని భారత పురుషుల టీమ్ అత్యధిక సీడింగ్ (పాయింట్లు) ఆధారంగా గోల్డ్ మెడల్ గెల్చుకోగా.. హర్మన్ నేతృత్వంలోని భారత మహిళల టీమ్ ఫైనల్లో శ్రీలంకపై 19 పరుగుల తేడాతో విజయం సాధించి పసిడి పతకం? కైవసం చేసుకుంది.

# చక్కని ఆరోగ్యం

## ఆ వయసులో ఆరోగ్యానికి వ్యాయామం తప్పనిసరి?



ఆరోగ్యం అనేది ఆహారం, వ్యాయామాల సరైన మిశ్రమం. మనం తినే దాని గురించి జాగ్రత్త తీసుకుంటాం గానీ, శారీరిక వ్యాయామాన్ని విస్మరిస్తాం. కానీ ఆహారం లాగానే వ్యాయామం కూడా నియమితంగా చేయాలి. మీ శరీరాన్ని తీర్చిదిద్దడంలో వ్యాయామం చాలా ముఖ్య పాత్ర పోషిస్తుంది, మీ ఆరోగ్యం స్థాయిని పెంచుతుంది. వివిధ ప్రయోజనాలకు వేర్వేరు వ్యాయామాలు వున్నాయి. కొన్నేమో ఆరోగ్యకరమైన శరీరం కోసమైతే, మరి కొన్ని రోగాలు తగ్గేందుకు. యోగా లాంటి కొన్ని వ్యాయామాలు మానసిక ఆరోగ్యం కోసం చేసేవి. యుక్త వయస్సులో చేసే వ్యాయామం మీ వయస్సు 40 ఏళ్లు దాటిన తర్వాత అది మిమ్మల్ని ఆరోగ్యంగా ఉంచేందుకు దోహదపడుతుంది. యుక్త వయస్సులో రోజువారీ వ్యాయామ దినచర్యను పాటించడం ద్వారా తర్వాతి కాలంలో అధిక రక్తపోటు, చిత్త చాపల్యం తగ్గేందుకు సహాయం చేస్తుందని ఓ అధ్యయనంలో తేలింది. యుక్తవయస్సులో వారానికి కనీసం ఐదు గంటలు వ్యాయామం చేసిన వారు అంతకంటే తక్కువ వ్యాయామం చేసేవారితో పోల్చితే 18 శాతం తక్కువ రక్తపోటుకు గురైతున్నట్లు అధ్యయనం పేర్కొంది. అంతేకాకుండా వ్యాయామ దినచర్యను 60 ఏళ్ల వరకు కొనసాగించే అలవాటు ఉన్నవాళు వీటి భారిన పడే సంభావ్యత చాలా తక్కువని తెలిపింది.ప్రస్తుత మార్గదర్శకాల ప్రకారం.. పెద్దలు ప్రతి వారం కనీసం రెండున్నర గంటలపాటు మితమైన వ్యాయామం కలిగి ఉండాలని సూచిస్తున్నాయి.

అయితే కాలిఫోర్నియా విశ్వవిద్యాలయం నేతృత్వంలోని అధ్యయన బృందం, శాన్ ఫ్రాన్సిస్కో వారంలో ఐదు గంటలపాటు వ్యాయామం చేయడం శ్రేయస్కరమంది. దీని ద్వారా మిడ్ లైఫ్‌లో రక్తపోటు నుంచి రక్షించుకోవచ్చంది. ముఖ్యంగా ఇది ముప్పై, నలభై, యాభైలలో కొనసాగితే మంచిదని తెలిపింది. అమెరికన్ జర్నల్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్‌లో ప్రచురించబడిన ఈ అధ్యయనంలో పరిశోధకులు 18 నుండి 30 సంవత్సరాల వయస్సు గల సుమారు 5 వేల మందిని అనుసరించి పరీక్షించారు. వీరి వ్యాయామ అలవాట్లు, వైద్య చరిత్ర, ధూమపాన స్థితి, మద్యపానం గురించి అడిగి తెలుసుకున్నారు. కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్లతో కలిసి రక్తపోటు, బరువును పరిశీలించారు. వ్యాయామం రక్తపోటును తగ్గిస్తుందని తేలింది. మధ్య వయసుకు వచ్చేసరికి పెద్దలందరిలో రక్తపోటును తగ్గించే మార్గంగా వ్యాయామంపై దృష్టి పెట్టడం చాలా ముఖ్యం అని అధ్యయనం సూచించింది.

## కోడిగుడ్డులోని పచ్చసొన తినడం వల్ల కలిగే ప్రయోజనాలు?

కోడిగుడ్డు అంటే ఎవరికైనా ఇష్టమే. పోషకాల గని అయిన గుడ్డును ఇష్టపడని వారు చాలా తక్కువ సంఖ్యలో ఉంటారు. ఇక కొంతమంది గుడ్డును ఇష్టంగా తిన్నా అందులోని పచ్చసొనను మాత్రం అంతగా ఇష్టపడరు. ఎందుకంటే పచ్చసొన తింటే శరీరంలో కొవ్వు పేరుకుపోతుందని భావిస్తారు. అయితే అది ఉత్త అపోహేనని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. సాధారణంగా 50 గ్రాముల గుడ్డులో కేవలం 5 శాతం మాత్రమే కొవ్వు ఉంటుందని, దానివల్ల పెద్దగా నష్టమేమీ ఉండదని తెలిపారు. కోడిగుడ్డును ప్రతిరోజూ ఆహారంలో తీసుకున్నా రక్తంలో కొలెస్టరాల్ స్థాయిలు ఏమాత్రం పెరుగవని శాస్త్రవేత్తల అధ్యయనంలో తేలింది. అంతేగాక గుడ్డు పచ్చసొనలో కేలరీలు కూడా తక్కువగా ఉంటాయి కాబట్టి ఆ పచ్చసొన తినడంవల్ల బరువు పెరుగుతారనుకోవడం అపోహేనని తెలిపారు. పైగా ఐరన్ పుష్కలంగా ఉండే పచ్చసొనను తినడంవల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని సూచిస్తున్నారు. కోడిగుడ్డు పచ్చసొన అధిక మొత్తంలో



కొవ్వులు కలిగి ఉన్నప్పటికీ దాని ద్వారా రక్తంలో కొలెస్టరాల్ స్థాయిలు మాత్రం పెరుగవని ఆరోగ్య పనిపుణులు చెబుతున్నారు.

పచ్చసొనను తినకపోవడం వల్ల ముఖ్య పోషకాలైన కొలైన్, సెలీనియం, జింక్‌తోపాటు విటమిన్ ఎ, బి, ఇ, డి, కె కూడా కోల్పోతారు. బి కాంప్లెక్స్, విటమిన్ డి లకు ప్రధాన వనరుగా గుడ్డును పేర్కొంటారు.పచ్చసొనలో ఐరన్ శాతం అధికంగా ఉంటుంది. దాన్ని మన శరీరం సులువుగా గ్రహిస్తుంది. అదేవిధంగా గుడ్డులో ఉండే ల్యూటిన్ అనే యాంటీ ఆక్సిడెంట్ కంటి సమస్యలు రాకుండా అడ్డుకుంటుంది.అంతేగాక, పలు జీవక్రియలు సక్రమంగా జరిగేందుకు గుడ్డులోని పోషకాలు సహకరిస్తాయి. పచ్చసొనలో కేలరీలు కూడా తక్కువే ఉంటాయి. కాబట్టి తిన్నా బరువు పెరుగుతారన్న బెంగలేదు. నిశ్చింతగా గుడ్డు మొత్తం తినొచ్చు. గుడ్లు తినడంవల్ల గుండె పనితీరు మెరుగుపడుతుంది. రక్తపోటు అదుపులో ఉంటుంది.పచ్చసొనలో లభించే పోషకాలు శరీరంలో జీవక్రియలు సరిగా జరిగేందుకు తోడ్పడుతాయి

## జాజికాయ పొడితో నోటి దుర్వాసన మాయం



ఇప్పుడున్న ఉరుకుల పరుగుల జీవితంలో సమయం సరిపోక తొందరగా తొందరగా తినేది వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి. ముఖ్యంగా రాత్రిపూట తిన్న ఆహారం వల్ల నోటి దుర్వాసన వస్తూ ఉంటుంది. రాత్రి తిన్న తర్వాత వాటిని శుభ్రం చేసుకోకపోవడం వల్ల దుర్వాసన పెరిగిపోతూ ఉంటుంది. ఈ వాసన పోవడానికి ఎన్ని పేస్టులు వాడిన వాసన మాత్రం అలాగే వస్తూ ఉంటుంది. ఇలాంటి సమయంలో జాజికాయ పొడి వాడటం వల్ల ఈ సమస్య నుంచి ఉపశమనం కలుగుతుంది. అది అనేక వంటల్లో కూడా వాసన కోసం వేస్తుంటారు. అలాగే మంచి రుచి కూడా వస్తుంది. అంతేకాకుండా జాజికాయ వాడటం వల్ల ఇక ఆరోగ్యప్రయోజనాలు కూడా ఉన్నాయి. జాజికాయ పొడి తో సూప్ చేసుకొని తాగడం వల్ల విరేచనాలు, మలబద్ధకం, గ్యాస్ జీర్ణ సంబంధ సమస్యలు తగ్గడమే కాకుండా శరీరంలోని ద్రవాలు సమ్మర్ జిల్లలో ఉండేటట్లు చేస్తాయి. కొలెస్ట్రాల్ తగ్గిపోవడానికి జాజికాయ పొడిని నిత్యం తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ తగ్గడమే కాకుండా రక్తనాళాలలో పేరుకుపోయి నా కొవ్వు కూడా కరిగిపోతుంది. ఫలితంగా గుండె సమస్యలు రాకుండా ఉంటాయి.

జాజికాయ పొడిని వాడడం వల్ల దంతాల సమస్యలు తగ్గుతాయి. నోటి దుర్వాసన కూడా తగ్గుతుంది. అంతేకాకుండా లివర్, కిడ్నీలో పేరుకుపోయిన వెంటనే పదార్థాలను బయటకు పంపిస్తుంది.రోజూ రాత్రి పడుకోబోయే ముందు జాజికాయ పొడిని తీసుకోవడం వల్ల నిద్రలేమి సమస్య తొలగిపోయి. నిద్ర హాయిగా పడుతుంది. కీళ్ల నొప్పులతో బాధపడుతున్న వాళ్ళు జాజికాయ నూనె బాగా ఉపయోగపడుతుంది. ఎందుకంటే జాజి కాయలు క్యాల్షియం, ఐరన్, మాంగనీస్, పొటాషియం, వంటి పోషకాలు అధికంగా ఉంటాయి. కాబట్టి శరీరానికి కావలసిన పోషణ లభించడమే కాకుండా రక్తం సక్రమంగా సరఫరా జరగడానికి బాగా ఉపయోగపడుతుంది.జాజికాయను పొడిగొట్టి, అతి స్వల్ప పరిమాణంలో వాడినట్లయితే, కొన్ని అనారోగ్యాలకు మంచి ఔషధంగా పనిచేస్తుంది. తాంబూలంలో జాజికాయను వేసుకుని సేవిస్తే నోటి దుర్వాసనను పోగొడుతుంది. పంటిమీద నలుపునూ, గారను తొలగించి, పళ్ళు మెరిసేలా చేస్తుంది.

## వ్యాధి నిరోధక శక్తిని పెంచే ఉత్తమమైన ఆహారాలు..

మానవ శరీరంలో ఉండే అవయవాలు బాగా పని చేయాలంటే సరైన ఆహారం అవసరం. అంతేకాకుండా ఆరోగ్యం కూడా ముఖ్యం. అన్ని అవయవాలు అన్ని అవయవాలు ఆరోగ్యంగా ఉండాలంటే వ్యాధి నిరోధక శక్తి అవసరం. రోగనిరోధక శక్తి ఎక్కువగా ఉంటే అనారోగ్యాలు కూడా తక్కువగా వస్తాయి. శరీరంలోని విషాలను బయటకు పంపడానికి మరియు వ్యాధుల మీద పోరాటం తెల్ల రక్త కణాలు చేస్తాయి. అందుకే ఒక నిరోధక శక్తి ఉండాలి. కాబట్టి రోగనిరోధక శక్తి పెరగడానికి కావలసిన ఆహారాలను తినాలి. శరీరంలో రోగ నిరోధక శక్తి పెరగాలంటే ప్రోబయోటిక్స్ ఉన్న ఆహారాలను తీసుకోవాలి. ఇందులో పెరుగు తీసుకోవడం వల్ల దీంట్లో ప్రోబయోటిక్స్ అధికంగా ఉంటుంది. పెరుగు అనేక వ్యాధి లక్షణాలను, మరియు మంటను కూడా తగ్గిస్తుంది. అందుకే ప్రతి రోజూ ఒక కప్పు పెరుగు తీసుకోవడం వల్ల వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది.నిరోధక శక్తి పెరగడానికి గ్రీన్ టీ బాగా ఉపయోగపడుతుంది. ఎందుకంటే శరీరంలోని ప్రతి అవయవము పనిచేయాలంటే రోగ నిరోధక శక్తి చాలా ముఖ్యం. గ్రీన్ టీలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. కాబట్ట ప్రతిరోజు గ్రీన్ టీ తాగడం మంచిది. గ్రీన్ టీ తాగడం ఇష్టం లేని వాళ్ళు అందులోకి నిమ్మరసం తేనె కలుపుకొని తాగవచ్చు. విటమిన్ డి ఉన్న ఆహారాలను తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. విటమిన్-డి సాధారణంగా సూర్యరశ్మి నుండి లభిస్తుంది. అలాగే సల్మాన్ చేపలు, బలవర్ధకమైన పాలలో కూడా విటమిన్ డి ఉంటుంది.పుట్టగొడుగుల్లో విటమిన్ బి,ప్రోటీన్, ఫైబర్, విటమిన్ సీ, క్యాల్షియం, మరియు ఇతర ఖనిజాలు ఉండటంవల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. వివిధ విధానాల వల్ల రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తుంది. యాంటీ ఇన్ఫెక్షన్ కార్యకలాపాల కోసం తెల్ల రక్త కణాలు ఉత్తేజపరుస్తుంది. రోగనిరోధక శక్తి పెరగాలంటే ప్రతి రోజూ ఒక కప్పు పుట్టగొడుగులు తినడం మంచిది. చికెన్ సూప్ తీసుకోవడం వల్ల రోగ నిరోధక శక్తి బాగా పెరుగుతుంది. ప్రతిరోజు ఒక కప్పు చికెన్ సూప్ తాగాలి. ఇంకా మంచి ఫలితాలు కావాలంటే ఈ సూప్ లో రెండు వెల్లుల్లి కలుపుకొని తాగాలి.

## మధుమేహ వ్యాధిని అదుపులో వుంచే యాలకులు


యాలుకలు గురించి తెలియని వారుండరు. కానీ అవి చేసే మేలు గురించి చాలా తక్కువగా తెలుసు. ఈ యాలకులు మధుమేహ వ్యాధిని అదుపులో ఉంచుతాయి. అధిక రక్తపోటును నియంత్రిస్తాయి. రక్తంలోని గడ్డలను నివారించి రక్తప్రసరణ సాఫీగా జరిగేలా చేస్తాయి. గుండె సంబంధిత వ్యాధులు, పక్షవాతం ఛాతీ మంట, చర్మ వ్యాధులు వంటి సమస్యలు నుండి ఉపశమనం కలిగిస్తాయి. ఇవి నోటి దుర్వాసను తొలగిస్తాయి. శ్వాసలో తాజాదనాన్ని నింపుతాయి. ఈ చిన్న పనులతో పాటు ఆరోగ్యపరంగా ఎన్నో ప్రయోజనాలు ఇస్తాయి యాలకులు.

యాలకులు జీర్ణవ్యవస్థను మెరుగుపరచుటకు సహాయపడుతాయి. యాలకులలో యాంటీ ఆక్సిడెంట్స్, విటమిన్స్, ప్రోటీన్స్ వంటి పదార్థాలు చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. పలు రకాల క్యాన్సర్ వ్యాధుల నుండి



కాపాడుతాయి. ఆస్తమా వ్యాధిని నిరోధించుటకు యాలకులు దివ్యౌషధంగా పనిచేస్తాయి. ఊపిరితిత్తుల నిండా గాలిని ధారాళంగా పీల్చుకునేందుకు యాలకులు మంచిగా దోహదపడుతాయి. ఊపిరితిత్తుల్లోని ఇన్‌ఫెక్షన్స్‌ను నివారిస్తాయి. ఒత్తిడిని, అలసటను తగ్గించుటకు యాలకులు చక్కగా పనిచేస్తాయి.

## ఇలా స్నానం చేస్తే అలసట మీ దరిచేరదు..!




సాధారణంగా ప్రతి ఒక్కరూ అలసట తీర్చుకోవడానికి స్నానం చేస్తారు. అయితే అందులోనూ మరీ ముఖ్యంగా ఈ వేసవి కాలంలో అడుగు బయట పెడితే చాలు, సూర్యుడు నడినెత్తిన తాండవం చేస్తున్నాడు.. అధిక వేడి, ఉక్కపోత, చెమట వీటన్నింటి కారణంగా రోజు ముగిసేసరికి అలసిపోవడం ఖాయం.. అయితే ఈ అలసటను దూరం చేసుకొని, తిరిగి తాజాగా, హుషారుగా ఉండాలంటే ఏం చేయాలో తెలుసా..? అయితే వీటన్నింటికి చెక్ పెట్టేందుకు కొన్ని చిట్కాలు పాటిస్తూ, స్నానం చేస్తే సరిపోతుంది అంటున్నారు సౌందర్య నిపుణులు.. ఆ చిట్కాలు ఏమిటి..? వాటి వల్ల మనకు కలిగే సౌందర్యపరమైన ప్రయోజనాలు ఏమిటి..? అన్న విషయాలను ఇప్పుడు ఇక్కడ చదివి తెలుసుకుందాం.. చెమట, ఉక్కపోత, వేడి, అలసట వంటివి తొలగించి, తిరిగి చర్మాన్ని సాధారణ స్థితికి తీసుకు వచ్చే గుణాలు, కొన్ని సహజ సిద్ధమైన పదార్థాలలో చాలా ఎక్కువగా ఉన్నాయి. వాటిని ఉపయోగిస్తే వీటన్నింటికీ చెక్ పెట్టడమే కాదు, రోజంతా ఉత్సాహంగా ఉండవచ్చు.. వీటి కోసం కావలసిన పదార్థాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.. కీరదోస ఒకటి, ఎప్సం సాల్ట్ రెండు కప్పులు, పెప్పర్మెంట్ టీ బ్యాగ్స్ 5. ముందుగా కీరదోస తొక్క తీసి, ముక్కలుగా కోసుకోవాలి. ఇక ఈ ముక్కలను మిక్సీలో వేసి మెత్తటి పేస్టులా తయారు చేసుకోవాలి. దీనిని ఒక పలుచటి వస్త్రంలో వేసి, దాని నుంచి వచ్చే రసాన్ని స్నానానికి సిద్ధం చేసుకున్న బకెట్ నీళ్ళలో వేసి కలపాలి. తర్వాత ఒక మగ్గు నీళ్ళు తీసుకొని, అందులో రెండు కప్పుల ఎప్సం సాల్ట్, అలాగే పెప్పర్మెంట్ టీ బ్యాగ్స్ వేసి బాగా మరిగించాలి. ఇక మరిగేటప్పుడు ఆ నీటి స్థాయి సగం అయ్యేవరకు మరిగించి, ఆ నీటిని కూడా బకెట్లో కలిపేయాలి. ఇక వీటన్నింటినీ బాగా కలిపి, ఆ నీటితో స్నానం చేస్తే చర్మం తిరిగి తాజాగా మారడమే కాకుండా మనలో కొత్త ఉత్సాహం పుట్టుకొస్తుంది.. ఇక ఆసక్తి ఉన్నవారు నచ్చిన ఎసెన్షియల్ ఆయిల్స్ ను కూడా ఇందులో భాగంగా చేసుకోవచ్చు. ఇక మంచి సువాసన మీ వశం అవుతుంది..

## పక్కకు పెట్టకండి

చాలా మంది కూరలో కరివేపాకు కనిపించగానే తీసి తినకుండా పక్కకు పెడతారు. ఈ ఆకులో ఉండే ఔషధ గుణాలు తెలియక ఇలా చేస్తారు. కరివేపాకుతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలేమిటో తెలుసుకుందాం...ఆహారంలో కరివేపాకు వాడడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది.కరివేపాకు ఆకులు శరీరానికి అవసరమైన విటమిన్ ఎ, సి ని సరఫరా చేస్తాయి.ఇది రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గిస్తుంది. బరువు పెరిగే ప్రమాదం కూడా తగ్గుతుంది. కరివేపాకులో ఉన్న ఔషధ లక్షణాలు రక్తహీనత ప్రమాదాన్ని తగ్గించడానికి సహాయపడుతాయి.కరివేపాకుల్లో ఉండే ఫైబర్ ఇన్సులిన్‌ను ప్రభావితం చేయడం ద్వారా రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడానికి సహాయపడుతుంది. కరివేపాకు మలబద్ధకం సమస్యను కూడా తొలగిస్తుంది.హెల్త్ లైన్ నివేదిక ప్రకారం.. కరివేపాకులో మెదడుతో సహా మన నాడీ వ్యవస్థ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సహాయపడే పదార్థాలు ఉంటాయి.కరివేపాకుతో పాటు, దాని నూనె కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది యాంటీబయోటిక్, యాంటీ ఫంగల్ లక్షణాలను కలిగి ఉంది. ఇది అనేక ఇన్ఫెక్షన్లను నివారించడంలో సహాయపడుతుంది.కరివేపాకు చర్మానికి కూడా మేలు చేస్తుంది. ఈ ఆకులను నీటిలో ఉడకబెట్టి ఆ నీటితో దానితో స్నానం చేస్తే ఫంగల్ ఇన్ఫెక్షన్ల సమస్య పరిష్కారమవుతుంది. చాలా మంది కూరలో కరివేపాకు కనిపించగానే తీసి తినకుండా పక్కకు పెడతారు. ఈ ఆకులో ఉండే ఔషధ గుణాలు తెలియక ఇలా చేస్తారు. కరివేపాకుతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలేమిటో తెలుసుకుందాం...ఆహారంలో కరివేపాకు వాడడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. కరివేపాకు ఆకులు శరీరానికి అవసరమైన విటమిన్ ఎ, సి ని సరఫరా చేస్తాయి.ఇది రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గిస్తుంది. బరువు పెరిగే ప్రమాదం కూడా తగ్గుతుంది. కరివేపాకులో ఉన్న ఔషధ లక్షణాలు రక్తహీనత ప్రమాదాన్ని తగ్గించడానికి సహాయపడుతాయి.కరివేపాకుల్లో ఉండే ఫైబర్ ఇన్సులిన్‌ను ప్రభావితం చేయడం ద్వారా రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడానికి సహాయపడుతుంది. కరివేపాకు మలబద్ధకం సమస్యను కూడా తొలగిస్తుంది. హెల్త్ లైన్ నివేదిక ప్రకారం.. కరివేపాకులో మెదడుతో సహా మన నాడీ వ్యవస్థ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సహాయపడే పదార్థాలు ఉంటాయి. కరివేపాకుతో పాటు, దాని నూనె కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది యాంటీబయోటిక్, యాంటీ ఫంగల్ లక్షణాలను కలిగి ఉంది. ఇది అనేక ఇన్ఫెక్షన్లను నివారించడంలో సహాయపడుతుంది. కరివేపాకు చర్మానికి కూడా మేలు చేస్తుంది. ఈ ఆకులను నీటిలో ఉడకబెట్టి ఆ నీటితో దానితో స్నానం చేస్తే ఫంగల్ ఇన్ఫెక్షన్ల సమస్య పరిష్కారమవుతుంది.

## నాయకుడంటే నమ్మదగినవాడు కానీ నమ్మించే వాడు కాదు..!



మనం జీవిస్తున్న ఆధునిక ప్రపంచంలో, ఎప్పటికప్పుడు అభివృద్ధి చెందుతున్న సరికొత్త టెక్నాలజీని మనం చూస్తూనే ఉన్నాము..అలాగే ఎక్కడో ఒకచోట, ఎవరో ఒకరి నోట వింటూనే ఉంటాము.. అయితే ఇవన్నీ మనము కూడా తెలుసుకోవాలంటే అన్ని రంగాలపైనా మనకు అవగాహన ఉండాలి. అప్పుడే ప్రపంచం నలుమూలల ఏం జరుగుతుందో అనే విషయం కూడా మనము తెలుసుకోగలుగుతాం. ఇవన్నీ తెలుసుకోవాలి అంటే మీలో కూడా తెలుసుకోవాలన్న ఆసక్తి ఉండాలి. లేదా ఇవన్నీ తెలియపరచండి ఒక నాయకుడు కావాలి. నాయకుడు ఎప్పటికప్పుడు సరికొత్త మార్గాలను మీకు చూపిస్తూ, మిమ్మల్ని మంచి మార్గంలో నడిపించాలనే నెపంతో, ఎప్పటికప్పుడు మంచి మాటలను మీ ముందుకు తీసుకువస్తాడు .. అందులో భాగంగానే ఈరోజు మంచి మాట ఏమిటంటే.. నాయకుడంటే నమ్మదగినవాడు కానీ నమ్మించే వాడు కాదు..!

నాయకత్వ లక్షణాలలో అనుకూలత ఒకటి. ఒక నాయకుడు జట్టు సభ్యుల సహజ ప్రతిభను కనుకోవాలి. నాయకులలో గొప్పవారు తప్పులు చేస్తారు, కానీ ఆ తప్పుల నుండి నేర్చుకోవాలి, అది ఎదగడానికి ఒక భాగం. వైఫల్యాల నుండి నేర్చుకోవడం మిమ్మల్ని విజయానికి దారి తీస్తుంది.నాయకుడి పాత్ర ఏంటంటే ప్రపంచ మరియు సమగ్ర దృష్టిని ప్రసారం చేయడం, సమూహంలో విశ్వాసం చూపడం, నిర్దేశించిన లక్ష్యాలను సాధించడానికి ప్రజలను మార్గనిర్దేశం చేయడం అలాగే సమీకరించడం. ఇంక పని అంతటా ఎదురయ్యే అవరోధాలు అలాగే సంక్షోభాలు ఉన్నప్పటికీ సమూహం యొక్క ఆసక్తిని ప్రోత్సహించడం మరియు నిర్వహించడం. సంఘటనలను బలోపేతం చేయడం అలాగే అవసరమైనప్పుడు విచలనాలను సరిచేయడం . అదేవిధంగా, నాయకుడు తన సిబ్బంది యొక్క పూర్తి సామర్థ్యాన్ని ఉపయోగించుకోవాలి మరియు ప్రతి ఒక్కరికి విధులను పంపిణీ చేయాలి. ఇవన్నీ ఉన్నప్పుడే ఒక వ్యక్తి ఒక నాయకుడిగా మారుతాడు... కానీ ప్రస్తుత కాలంలో నాయకులు అంటే నమ్మదగినవారు కాదు నమ్మించే వారిగా వ్యవహరిస్తున్నారు. ఆపదలో ఉన్న వారికి సాయం చేస్తామంటూ తిరిగి వారికి ఎలాంటి సహాయం చేయకపోవడం వంటి పనులు చేస్తున్నారు.. ప్రజలు కూడా నాయకులను ఎన్నుకోవడంలో శ్రద్ధ చూపించాలి. నిజమైన నాయకుడు ఎవరో తెలుసుకొని మరీ ఎన్నుకోవడం ఉత్తమం..

## ముఖంపై కాంతి తగ్గి డల్ గా ఉంటే అలోవెరా తో ఇలా చెయ్యండి.....


చాలా మందికి ముఖంలో మెరుపు తగ్గి డల్ గా అయ్యి ముఖం నల్లగా మారుతుంది. అటువంటివారు ఎన్నో రకాల పౌడర్లు క్రీములు వాడుతుంటారు. వాటిలో కెమికల్స్ ఉండటం వలన ఇంకా ముఖం డల్ గా అవుతుంది తప్ప ఎలాంటి ప్రయోజనం అయితే ఉండదు. ఇంకా ముఖం పాడవుతుంది. కాబట్టి నాచురల్ గా ట్రై చెయ్యండి. ఇక ముఖం కాంతివంతంగా వుండాలంటే అలొవెరా జెల్ అప్లయ్ చేస్తే చక్కని ప్రయోజనం కనిపిస్తుంది. మేకప్ వేసుకునే ముందు ప్రైమర్‌గానూ అలొవెరా జెల్ ఉపయోగించొచ్చు. మీ స్కిన్ డల్‌గా కనిపిస్తోందా కొంచెం పంచదారను అలొవెరా జెల్‌లో కలిపి ఫేస్ మాస్క్‌గా వేసుకోండి.. క్షణాల్లో మేని చాయను పొందండి. ఇక కాసింత అలొవెరా జెల్‌ను కొబ్బరి నూనె లేదా బాదం నూనెలో మిక్స్ చేసి హెయిర్ మాస్క్‌గా ఉపయోగిస్తే కేశ సంరక్షణకు ఎంతో మంచిదని ఎక్స్‌పర్ట్స్ చెబుతున్నారు. అంతే కాదు.. సహస సిద్ధమైన అలోవెరా మొక్కను జ్యూస్ చేసుకుని రోజూ తీసుకోవడం వల్ల చర్మం కాంతివంతంగా తయారవుతుంది. ఇక శరీరంలోని కొవ్వు, వేస్ట్ మెటీరియల్ అంతా అలోవెరాతో పోతుంది.దీనిని మాయిశ్చరైజర్‌గా, ఫేస్ మాస్క్‌గా యూజ్ చేయొచ్చు. ఇంటిపట్టునే ఉన్నా.. ఎండలో బయటకు వెళ్లినా... ఇలా ఏ సమయంలోనైనా అప్లయ్ చేయొచ్చు.అలొవెరా జెల్‌లో దాదాపు 98 శాతం నీరే ఉంటుంది. అన్ని రకాల చర్మాలకూ సూట్ అవుతుంది.



పొడిబారినా, ఎక్కువగా జిడ్డు కారినా అలొవెరా చక్కని పరిష్కారం చూపిస్తుంది. ఇక సెన్సిటివ్ స్కిన్ ఉన్నవాళ్లు క్రీములు, జెల్స్ ఉపయోగించేందుకు సంకోచిస్తుంటారు. కానీ.. మృదువైన చర్మాన్ని మరింత మృదువుగా చేసే సామర్థ్యం అలొవెరాకు ఉంది. అలొవెరాలో విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి చర్మానికి ఎంతగానో మేలు చేస్తాయి. కాబట్టి పిచ్చి పిచ్చి క్రీములు వాడే బదులు సహజమైన అలోవెరా జెల్ ని వాడటం చాలా మంచిది.



# సినిమా





## లైక్స్ కోసం ఏదైనా రాసేస్తారు


ఇటీవల తన కొత్త సినిమా ప్రచారంలో భాగంగా జరిగిన ఈవెంట్‌లో నటి మౌనీరాయ్ న్యూలుక్‌లో కనిపించారు. ఈ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఆమె అందం కోసం శస్త్రచికిత్స చేయించుకున్నారని ప్రచారం జరిగింది. ఈ లుక్‌లో కొన్ని ఏఐ వీడియోలను కూడా క్రియేట్ చేసి షేర్ చేశారు. తాజాగా దీనిపై మౌనీరాయ్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. ఇలాంటివి ప్రచారం చేసేవారిని చూస్తే జాలి వేస్తుందన్నారు. "నా లుక్‌పై వచ్చిన ఎన్నో ఏఐ వీడియోలు చూశాను. అవి భయంకరంగా ఉన్నాయి. నా ముఖాన్ని వేరొకరి శరీరానికి అతికించారు. ఆ వీడియోలు చూడడానికి కూడా చాలా అసహ్యంగా ఉన్నాయి. ఇలాంటివి క్రియేట్ చేయడం వల్ల వారికి ఎలాంటి ఆనందం వస్తుందో నాకు ఇప్పటికీ అర్థం కాదు. వారి లక్ష్యం ఏమిటనేది తెలియదు. ఇలాంటివారు ఎవరిలోనూ మంచిని చూడలేరు. నేను సోషల్ మీడియాను ఉపయోగించడం ప్రారంభించిన తొలినాళ్లలో నెగెటివ్ కామెంట్స్ చేసేవారి ప్రొఫైల్ ఓపెన్ చేసి వారి గురించి తెలుసుకొని బ్లాక్ చేసేదాన్ని. ఇప్పుడు ఇలాంటి వారిని చూస్తే జాలి వేస్తోంది. వారికి సరైన బుద్ధిని ఇవ్వాలని భగవంతుడిని ప్రార్థిస్తాను. వారి లైక్‌ల కోసం సెలబ్రిటీలపై చెత్త సమాచారమంతా రాస్తారు" అని అసహనం వ్యక్తం చేశారు.

ప్రస్తుతం మౌనీరాయ్ 'ది భూత్నీ' ప్రచారంలో బిజీగా ఉన్నారు. సంజయ్‌దత్ ప్రధాన పాత్రలో నటించిన ఈ సినిమాకు సిద్ధాంత్ సచ్‌దేవ్ దర్శకత్వం వహించారు. మే1న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సినిమా తనకు చాలా ప్రత్యేకమని మౌనీ ఇటీవల ఓ కార్యక్రమంలో తెలిపారు. ఇందులోని స్టంట్స్ కోసం డూప్స్‌ను ఉపయోగించలేదని.. తానే స్వయంగా చేశానని చెప్పారు.

## పబ్లిసిటీ గురించి అసలు పట్టించుకోను



రజనీకాంత్‌తో తనకున్న అనుబంధాన్ని పంచుకున్నారు స్టార్ హీరో వెంకటేశ్. ఓ తమిళ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తన ఆధ్యాత్మిక ప్రయాణం గురించి చెప్పారు. అలాగే తాను ఇండస్ట్రీకి వచ్చినప్పుడు రజనీకాంత్ ఓ సలహా ఇచ్చారని అప్పటినుంచి ఇప్పటివరకూ ఆ సలహానే పాటిస్తున్నానన్నారు. "రజనీకాంత్‌కు, నాకు ఇద్దరికీ ఆధ్యాత్మిక భావాలు ఎక్కువ. ఆయన నుంచి ఎన్నో విషయాలు నేర్చుకున్నాను. మా నాన్నతో కలిసి ఆయన వర్క్ చేశారు. నేను ఇండస్ట్రీకి వచ్చినప్పుడు ఒక మాట చెప్పారు. సినిమా రిలీజ్ సమయంలో బ్యానర్లు కట్టారా? పోస్టర్‌లలో మన ముఖం బాగా కనిపిస్తుందా? మ్యాగజైన్ ఫ్రంట్ పేజ్‌లో మన ఫొటో వేశారా? ఇలాంటి వాటి గురించి ఆలోచించొద్దన్నారు. మన పని మనం చేసుకుంటూ వెళ్లాలని సూచించారు. అప్పటినుంచి ఇప్పటివరకూ అదే సలహాను పాటిస్తున్నాను. పబ్లిసిటీ గురించి పట్టించుకోను. దేని గురించి ఎక్కువగా ఆలోచించను" అని వెంకటేశ్ చెప్పారు. ఇక ఇదే ఇంటర్వ్యూలో వెంకటేశ్ తనకు అరుణాచలం అంటే ఎంతో ఇష్టమని తెలిపారు. రమణ మహర్షిని ఆరాధిస్తానని తెలిపారు. చిన్నప్పటినుంచి ఆధ్యాత్మిక భావాలు ఎక్కువేనని చెప్పారు. దేవుడంటే భయం ఎక్కువని.. భగవంతుడికి సంబంధించిన ఎన్నో పుస్తకాలు చదివినట్లు తెలిపారు. 'ఘర్షణ' సమయంలో తాను ప్రయాణిస్తున్న పడవ మునిగిపోయిందని దేవుడి దయతోనే ఎలాంటి ప్రమాదం జరగకుండా బయటపడినట్లు చెప్పారు.



## హిట్ 3 సినిమా నా కొడుకుకి చూపించను

నాని హీరోగా నటించిన హిట్ 3 సినిమా మరికొద్ది గంటల్లో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. హిట్ ఫ్రాంచైజీలో వస్తున్న మూడో చిత్రమిది. మొదటి భాగంలో విశ్వక్ సేన్, రెండో భాగంలో అడివి శేష్ హీరోగా నటించారు. ఇక మూడో భాగంలో అర్జున్ సర్కార్‌గా నాని అలరించబోతున్నాడు. అయితే మొదటి రెండు భాగాలు ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్స్ కాగా.. హిట్ 3 మాత్రం యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కింది. ఇందులో రక్తపాతం అధికంగా ఉండబోతుందట. అందుకే సెన్సార్ సభ్యులు 'ఎ' సర్టిఫికెట్ జారీ చేశారు. అలాగే సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీబీఎఫ్‌సీ) కొన్ని మార్పులు చేయాలని చిత్రబృందానికి సూచించింది. ఈ లెక్కన సినిమా వయోలెన్స్ ఏ స్థాయిలో ఉంటుందో ఊహించుకోవచ్చు. హీరో నాని కూడా వయోలెన్స్ ఎక్కువగానే ఉంటుందని చెబుతున్నాడు. అంతేకాదు పిల్లలు ఎవరూ ఈ సినిమా చూడొద్దని విజ్ఞప్తి చేశాడు. తాజాగా ఆయన మీడియాతో ముచ్చటిస్తూ.. 'హిట్ 3లో వయోలెన్స్ ఎక్కువగానే ఉంటుంది. నా పిల్లలకు ఈ చిత్రం చూపించను. టీజర్, ట్రైలర్ కూడా చూపించలేదు. వాళ్లకు హిట్ 3 అనే ఒక సినిమా వస్తుందని తప్పా..అందులో నేను ఎలా నటించాననే విషయం తెలియదు. మీరు(ప్రేక్షకులు) కూడా మీ పిల్లలకు ఈ సినిమా చూపించకండి. 18 ఏళ్లు పైబడిన వాళ్లు మాత్రమే ఈ సినిమాకి రండి. చాలా ఎంజాయ్ చేస్తారు' అని నాని చెప్పారు. శైలేష్ కొలను తెరకెక్కించిన ఈ చిత్రం మే 1న రిలీజ్ కానుంది.



## 'సంక్రాంతికి వస్తున్నాం' బాటలో

# రాబిన్‌హుడ్

నితిన్, శ్రీలీల జంటగా నటించిన చిత్రం రాబిన్‌హుడ్. ఉగాది కానుకగా మార్చి 28న థియేటర్లలోకి వచ్చిన చిత్రం.. ఆశించిన స్థాయిలో అభిమానులను ఆకట్టుకోలేకపోయింది. దీంతో బాక్సాఫీస్ వద్ద వసూళ్లు రాబట్టడంలో తేలిపోయింది. ఈ మూవీ ఆస్ట్రేలియా క్రికెటర్ డేవిడ్ వార్నర్ సైతం కెమియో పాత్రలో మెరిశారు. వార్నర్ కోసమైనా థియేటర్లకు వస్తారనుకున్నప్పటికీ అది కూడా పెద్దగా వర్కవుట్ అవ్వలేదు. ఇప్పటికే ఈ సినిమా విడుదలై నెలరోజులు పూర్తవ్వడంతో ఈ మూవీ ఓటీటీకి ఎప్పుడొస్తుందా అభిమానులు ఎదురు చూస్తున్నారు. గతంలో మే 4న ఓటీటీ వస్తుందని వార్తలొచ్చాయి. కానీ ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ప్రకటనైతే రాలేదు. మరోవైపు వచ్చేనెల 10 నుంచి స్ట్రీమింగ్ కానుందని టాలీవుడ్‌లో టాక్ వినిపిస్తోంది. ఇప్పటికే ఈ మూవీ హక్కులను జీ5 సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే సంక్రాంతికి వస్తున్నాం తరహాలో ఓకేరోజు టీవీలతో పాటు ఓటీటీలో స్ట్రీమింగ్ కానున్నట్లు తెలుస్తోంది.

రాబిన్‌హుడ్ కథేంటంటే..

'రాబిన్ హుడ్' విషయానికొస్తే.. రామ్ (నితిన్) ఓ అనాథ. అనాథ?శ్రమాల కోసం రాబిన్ హుడ్ పేరుతో దొంగతనాలు చేస్తుంటాడు. కొన్ని కారణాల వల్ల ఓ సెక్యూరిటీ ఏజెన్సీలో చేరుతాడు. ఆస్ట?్రలియా నుంచి ఇండియాకు వచ్చిన నీరా (శ్రీలీల)కు సెక్యూరిటీగా ఉంటాడు. ఓరోజు నీరాని ఎవరో కిడ్నాప్ చేస్తారు. మరి రామ్, నీరాని ఎలా రక్షించాడు? చివరకు ఏమైందనేదే మిగతా స్టోరీ.

## మహేష్ పాస్‌పోర్ట్ సీజ్ చేయడం జక్కన్నకి సాధ్యం కావడం లేదుగా.. మళ్లీ వెకేషన్‌కి..!



సూపర్ స్టార్ మహేష్ బాబు ఎంత బిజీగా ఉన్నా కూడా ఫ్యామిలీతో ఏడాదికి రెండు మూడు సార్లు వెకేషన్‌కి వెళ్లడం కామన్. అయితే రాజమౌళితో మహేష్ బాబు సినిమా చేయబోతున్నాడు అనగానే మహేష్ బాబు ఇక మూడేళ్లపాటు పూర్తిగా లాక్ చేయబడతాడా అని అందరు అనుకున్నారు. సూపర్ స్టార్ మహేష్ బాబు పాస్ పోర్ట్ సీజ్ చేసినట్లు దర్శక ధీరుడు ఎస్ఎస్ రాజమౌళి ఆ మధ్య ఒక వీడియో ద్వారా తెలియజేశాడు. దాంతో పాపం మహేష్‌కి కష్టాలు మొదలైనట్టే అని అందరు అనుకున్నారు. కాని మహేష్ బాబు అందరు హీరోల మాదిరిగా రాజమౌళి బోన్‌లో చిక్కలేదు. గతంలో పిల్లలకు హాలిడేస్ ఇచ్చినప్పుడు ఫ్యామిలీతో కలిసి టూర్స్ వేసే అలవాటును మహేష్ బాబు కొనసాగిస్తూనే ఉన్నాడు. ఒకవైపు షూటింగ్‌లో పాల్గొంటూనే మరోవైపు విదేశాలకి టూర్స్ వేస్తున్నాడు. కొద్ది రోజుల క్రితం ఫ్యామిలీతో ఇటలీ వెళ్లిన మహేష్ బాబు త్వరలో మరోసారి ఫారెన్ టూర్ వేయబోతున్నట్టు తెలుస్తుంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో ఎస్ఎస్ఎంబీ 29 మూవీ చిత్రీకరణ జరుపుకుంటుంది. ప్రియాంక చోప్రాతో మహేష్ బాబు కాలు కదుపుతున్నట్టు తెలుస్తుండగా, ఆ పాట చిత్రీకరణ పూర్తి అయిన వెంటనే సమ్మర్ హాలిడేస్ తీసుకుంటున్నారని టాక్. మహేష్ నమ్రత దంపతుల కుమార్తె సితార ఘట్టమనేనికి వేసవి సెలవులు ఇచ్చేశారు. కుమారుడు గౌతమ్ ఇప్పుడు విదేశాలలో చదువుతున్నారు. ఈ క్రమంలో మహేష్, నమ్రత, సితార అతని దగ్గరకి వెళతారని సమాచారం. నెల రోజుల పాటు మహేష్ బాబు ఇండియాలో ఉండరని ఫ్యామిలీతో కలిసి విదేశాలలో విహరిస్తారని సమాచారం.రాజమౌళితో సినిమా చేస్తున్న సమయంలో మహేష్ బాబుకి నెల రోజుల గ్యాప్ దొరికిందంటే మాములు విషయం కాదు. మహేష్ పాస్‌పోర్ట్ సీజ్ చేయడం అంత బిజీ కాదు అంటూ నెటిజన్స్ క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. మహేష్ బాబు ప్రియాంక చోప్రా ప్రధాన పాత్రలలో రాజమౌళి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను దుర్గా ఆర్ట్స్ పతాకంపై కే ఎల్ నారాయణ ప్రొడ్యూస్ చేస్తున్నారు.

# పచ్చి పొటాటో జ్యూస్ తాగడం వలన కలిగే 13 హెల్త్ బెనిఫిట్స్ మిమ్మల్ని ఆశ్చర్యంలో ముంచెత్తుతాయి



హైదరాబాద్ ,(ఏ.ఎం.ఎస్): పచ్చి పొటాటో జ్యూస్ తాగడం వలన కలిగే 13 హెల్త్ బెనిఫిట్స్ మిమ్మల్ని ఆశ్చర్యంలో ముంచెత్తుతాయిమీకు పొటాటోస్ అంటే ఇష్టమేనా? పొటాటోస్ ని రసం రూపములో తీసుకోవాలని మీరెప్పుడైనా అనుకున్నారా? లేదు కదా! అయితే, ఈ ఆర్టికల్ లో అదే విషయం గురించి ప్రస్తావించము. పొటాటో జ్యూస్ గురించి వివరించాము. పొటాటో జ్యూస్ ను తీసుకోవడం వలన కలిగే ప్రయోజనాల గురించి ఇప్పుడు మీకు తెలియచేస్తున్నాము.పచ్చి పొటాటోల నుంచి పొటాటో రసాన్ని తీసుకోవాలి. ఇందులో పోషకాలు పుష్కలంగా లభిస్తాయి. విటమిన్ బి మరియు విటమిన్ సి, ఐరన్, కేల్షియం, పొటాషియం, కాపర్ మరియు ఫాస్ఫరస్ ఇందులో లభ్యమవుతాయి.మిగతా వెజిటబుల్ ఫ్రూట్స్ కు ఉన్నంత క్రేజ్ పొటాటో జ్యూస్ కు లేదు. ఇందులో ముఖ్యమైన విటమిన్స్, పోషకాలు అలాగే ఫైటో కెమికల్స్ లభ్యమవుతాయి. అలాగే, ఇందులో ఆల్కలైన్ కంటెంట్ అధికంగా లభిస్తుంది. తద్వారా, ఏసిడ్ రిఫ్లక్స్ ను తగ్గిస్తుంది. ఉదర సమస్యలను నివారిస్తుంది. 1. విటమిన్ సి లభిస్తుంది:పొటాటోస్ లో విటమిన్ సి పుష్కలంగా లభిస్తుంది. రోజుకు శరీరానికి అందవలసినంత విటమిన్ మోతాదు ఇందులో లభ్యమవుతుంది. విటమిన్ సి అనేది ఐరన్ ని గ్రహించేందుకు శరీరానికి తోడ్పడుతుంది. అలాగే బ్లడ్ వెజిల్స్, కార్టిలేజ్, మజిల్ మరియు బోన్స్ లో కొలాజెన్ ఏర్పడటానికి తోడ్పడుతుంది. విటమిన్ సి లో యాంటీ ఆక్సిడెంట్ ప్రాపర్టీస్ లభిస్తాయి. ఇవి చర్మాన్ని సంరక్షిస్తాయి. ఇరిటేషన్ మరియు కంటి కింద పఫీనెస్ ను తొలగిస్తాయి. 2. బి విటమిన్స్:ఒక కప్పుడు పొటాటోస్ లో రోజువారి తీసుకోవడానికి సిఫార్సు చేయబడిన థయామిన్ మరియు నియాసిన్ లలో 40 శాతం లభిస్తుంది. పొటాటో జ్యూస్ ను తీసుకోవడం ద్వారా శరీరానికి రైబో ఫ్లోవిన్ మరియు విటమిన్ బి6 వంటి ఇతర బి విటమిన్స్ కూడా లభిస్తాయి.కార్బోహైడ్రేట్స్ ను గ్లూకోజ్ గా మార్చి శరీరానికి శక్తినిచ్చేనందుకు బి విటమిన్స్ తోడ్పడతాయి. ఈ విటమిన్స్ అనేవి బ్రెయిన్ కు సపోర్ట్ నిస్తూ నెర్వస్ సిస్టం పనితీరును మెరుగుపరుస్తాయి. అలాగే లివర్ హెల్త్ ను పెంపొందిస్తాయి. జుట్టును ఆరోగ్యంగా ఉంచుతాయి. 3. యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా లభిస్తాయిపొటాటో జ్యూస్ లో యాంటీ ఆక్సిడెంట్స్ మరియు ఫైటో కెమికల్స్ లభ్యమవుతాయి. పొటాటో జ్యూస్ ద్వారా అందే మరొక ముఖ్యమైన ప్రయోజనమిది. ఫైటోకెమికల్స్ మరియు యాంటీ ఆక్సిడెంట్స్ అనేవి వ్యాధులను అరికట్టడానికి తోడ్పడతాయి. ఎర్లీ ఏజింగ్ ను అరికట్టి ఇంఫ్లేమేషన్ ను నియంత్రణలో ఉంచుతాయి. ల్యూటీన్, జిగ్జాంథిన్ మరియు వయోల్యాగ్జాంథిన్ లనే కొన్ని రకాల యాంటీ ఆక్సిడెంట్స్ పొటాటోలో లభ్యమవుతాయి. 4. పొటాషియం పుష్కలంగా లభిస్తుంది:పొటాటోస్ లో పొటాషియం పుష్కలంగా లభిస్తుంది. అంటే, నారింజలో లభించే మోతాదు కంటే ఇది మూడు రెట్లు అధికం. రోజు వారి సిఫార్సు చేయబడిన పొటాషియం కంటెంట్ లో ఇది 31 శాతం. పర్ సెర్వింగ్ లో 1,467 మిల్లీగ్రాములు లభ్యమవుతాయి. పొటాషియం అనేది ఎలెక్ట్రోలైట్ గా పనిచేస్తుంది. శరీరంలోని ఫ్లూయిడ్స్ ను రెగ్యులేట్ చేసి మజిల్ ఫంక్షన్ కు సపోర్ట్ ని అందిస్తుంది. 5. ఆర్థరైటిస్ ను నిరోధిస్తుంది:పొటాటో జ్యూస్ లో అద్భుతమైన యాంటీ ఇంఫ్లేమేటరీ ప్రాపర్టీలు కలవు. ఇవి పెయిన్ తో అనుసంధానమైన వాపు, ఇంఫ్లేమేషన్ మరియు రెడ్ నెస్ వంటి ఎన్నో సమస్యలను తగ్గించేందుకు తోడ్పడతాయి. పొటాటో జ్యూస్ ను తీసుకోవడం వలన ఆర్థరైటిస్ తో పాటు ఇతర జాయింట్ పెయిన్స్ నుంచి విముక్తి లభిస్తుంది. 6. మైగ్రేన్ ను తగ్గిస్తుంది:పొటాటో జ్యూస్ ను తీసుకోవడం లేదా పొటాటో స్లైస్ తో నుదుటిపై రబ్ చేసుకోవడం ద్వారా మైగ్రైన్, ఒత్తిడి మరియు నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. పొటాటో జ్యూస్ ను సాంప్రదాయ మెడిసిన్స్ లో కూడా వాడతారు. అంటే, పొటాటో జ్యూస్ లో అంతటి ఔషధ గుణాలు కలవన్న మాట. 7. బ్లడ్ సర్క్యులేషన్ ని పెంపొందిస్తుంది:పొటాటో జ్యూస్ లో నియాసిన్ పెద్ద మొత్తంలో లభిస్తుంది. ఈ విటమిన్ అనేది ఎనర్జీ లెవల్స్ ని పెంపొందించేందుకు తోడ్పడుతుంది. అలాగే అక్షిజన్ ఉత్పత్తిని మెరుగుపరుస్తుంది. అలాగే శరీరానికి పోషకాలతో పాటు తగినంత అక్షిజన్ అనేది శరీరంలోకి ఇతర అవయవాలకు చేరేలా తోడ్పడుతుంది. అందువలన ఇతర అవయవాలకు రక్త ప్రసరణ సజావుగా జరుగుతుంది. శరీర పనితీరు మెరుగ్గా ఉంటుంది. 8. వెయిట్ లాస్ కు తోడ్పడుతుంది:పొటాటోస్ ను తీసుకోవడం ద్వారా బరువు పెరుగుతారని చాలా మంది భావిస్తారు. అయితే, అధ్యయనాల ప్రకారం ఇది తప్పని తేలింది. పచ్చి పొటాటో జ్యూస్ ను తీసుకోవడం ద్వారా వెయిట్ లాస్ ప్రక్రియ ఆరోగ్యకరంగా జరుగుతుంది. ఇందులో లభించే విటమిన్ సి అనేది మెటాబాలిజాన్ని పెంపొదిస్తుంది. భోజనం తరువాత పొటాటో జ్యూస్ ను తీసుకోవడం వలన ఆకలి హార్మోన్స్ వృద్ధిని ఇది నిరోధిస్తుంది. అందువలన, అతిగా తినే అలవాటు తగ్గుతుంది. తద్వారా, వెయిట్ లాస్ ప్రక్రియ జరుగుతుంది.

9. క్యాన్సర్ రిస్క్ ను తగ్గిస్తుంది:క్యాన్సర్ సెల్స్ అనేవి వేగంగా విభజించబడడాన్ని పొటాటో జ్యూస్ ను తీసుకవడం ద్వారా నిరోధించవచ్చు. పొటాటోస్ లో గ్లైకోల్కాలాయిడ్స్ వంటి కెమికల్ కాంపౌండ్స్ కలవు. వీటిలో యాంటీ ట్యూమర్ ప్రాపర్టీస్ కలవు. అందువలన, పొటాటో జ్యూస్ ను తరచూ తీసుకోవడం ద్వారా క్యాన్సర్ బారిన పడే ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చు.

# డ్రమ్‌స్టిక్ పెప్పర్ చికెన్ ఎలా చేయాలో తేలుసా?



హైదరాబాద్ ,(ఏ.ఎం.ఎస్): డ్రమ్‌స్టిక్ పెప్పర్ చికెన్ మధుమేహ వ్యాధిగ్రస్థులకు ఎంతో సహాయపడుతుంది. ఇంకా పిల్లలు కూడా ఈ వంటకాన్ని ఇష్టపడి తింటారు. మరి డ్రమ్‌స్టిక్ పెప్పర్ చికెన్ ఎలా తయారు చేయాలో చూద్దాం.కావలసిన పదార్థాలు :చికెన్ – పావు కేజీమునక్కాయ ముక్కలు– 1 కప్పుఉల్లి తరుగు – 1/2 కప్పుపచ్చిమిర్చి – 1 స్పూన్అల్లం వెల్లుల్లి పేస్ట్ – 1 స్పూన్జీలకర్ర – 1 స్పూన్మిరపపొడి – 4 స్పూన్స్ఎండు మిర్చి – ఆరుకొత్తి మీర – 1 కప్పునూనె, ఉప్పు – తగినంతపసుపు పొడి – 1/2 స్పూన్తయారీ విధానం:ముందుగా బాణలిలో నూనె పోసి కాగాక జీలకర్ర, కరివేపారు, ఎండుమిర్చి చేర్చి పోపు పెట్టుకోవాలి. ఆ తరువాత ఉల్లిపాయలు వేసి బాగా కలుపుకు ఆ మిశ్రమంలో పచ్చిమిర్చి, మునక్కాయ ముక్కలు, అల్లం వెల్లుల్లి పేస్ట్, చికెన్ ముక్కల్ని చేర్చి తగినంత నీటిలో ఉడికించాలి. కారానికి తగ్గట్టు మిరియాల పొడిని చేర్చుకోవాలి. చికెన్, మునక్కాయలు బాగా ఉడికిన తరువాత కొత్తిమీర వేసి దించుకోవాలి. అంటే ఘుమఘుమలాడే డ్రమ్‌స్టికి పెప్పర్ చికెన్ రెడీ.

# మీల్‌మేకర్ మంచూరియా తయారీ విధానం....




హైదరాబాద్ ,(ఏ.ఎం.ఎస్): మీల్‌మేకర్‌లోని హై ప్రోటీన్స్ మహిళల, పిల్లల ఆరోగ్యానికి ఎంతో మంచిదని పరిశోధనలో వెల్లడైంది. కొలెస్ట్రాల్‌ను అదుపులో ఉంచుటకు సహాయపడుతుంది. ఇందులో విటమిన్స్, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్, క్యాల్షియం, ఐరన్ పుష్కలంగా ఉన్నాయి. అలాంటి మీల్‌మేకర్‌తో మంచూరియా తయారుచేస్తే ఎలా ఉంటుందో తెలుసుకుందాం.కావలసిన పదార్థాలు:మీల్‌మేకర్ – 200 గ్రాములుకొత్తిమీర – 3 కట్టలుసోయాసాస్ – 6 స్పూన్స్ఉల్లికాడలు – 100 గ్రాములువెనిగర్ – 4 స్పూన్స్అజినమెటో – 2 స్పూన్స్కార్న్‌ఫ్లోర్ పౌడర్ – 2 స్పూన్స్అల్లం వెల్లుల్లి – 100 గ్రాములుపచ్చిమిర్చి – 10నూనె – సరిపడాఉప్పు – సరిపడాతయారీ విధానం:ముందుగా ఒక గిన్నెలో మీల్‌మేకర్స్‌ను నీటిలో నానబెట్టి వాటిని 10 నిమిషాల పాటు స్టౌమీద ఉడికించాలి. ఆ తరువాత గిన్నెలోని నీటిని తొలగించి మీల్‌మేకర్స్‌ను దోరగా నూనెలో వేయించుకోవాలి. మరో బాణలిలో నూనెపోసి కాగాక అందులో పచ్చిమిర్చి సన్నని ముక్కలుగా తరుగుకుని వాటితో పాటు అల్లం, వెల్లుల్లి పేస్ట్‌ను కలుపుకోవాలి.ఆ కలిపిన మిశ్రమాన్ని సన్నని మంటపై ఉంచి బాగా వేగాక రెండు గ్లాసుల నీరు పోసి సోయాసాస్, వెనిగర్, అజినమోటో, ఉప్పు వేసి కలుపుకోవాలి. కాసేపయ్యాక కార్న్‌ఫ్లోర్‌ను నీటితో కలిపి ఆ మిశ్రమంలో వేయాలి. నీరు ఇంకే వరకు గరిటెతో కలుపుతూ ఉండాలి. అలా నీరు ఇంకిన తరువాత సన్నగా తరిగిన ఉల్లికాడలు, కొత్తిమీర వేసి పొడిగా వేయించి మంచూరియా తయారు చేసుకోవాలి. అంతే మీల్‌మేకర్ మంచూరియా రెడీ.

# తడిస్తే తలస్నానం తప్పదు



హైదరాబాద్ ,(ఏ.ఎం.ఎస్): ఎండాకాలంలో జుట్టు మీద చూపి నంత శ్రద్ధ వర్షకాలంలో పెట్టం. దానివల్ల జుట్టు ఇంకా పాడయ్యే ప్రమాదం ఉంటుంది. అందుకే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ఎండాకాలంలో జుట్టు జిడ్డుగా మారిందని వారానికి రెండుమూడు సార్లు తలస్నానం చేస్తుంటాం. వాతావరణం కాస్త చల్లబడగానే అది మానుకుంటాం. అలా కాకుండా వర్షకాలంలో కూడా తప్పకుండా వారానికి రెండుసార్లు తలస్నానం చేయాలి. వర్షంలో తడిసినప్పుడు సాధ్యమైనంత వరకు బయటి నుంచి రాగానే షాంపూతో తలస్నానం చేయటం మంచిది. వీలైతే స్నానం చేసే నీళ్లలో వేపాకులు వేసుకుంటే ఫంగల్ ఇన్‌ఫెక్షన్లు రాకుండా ఉంటాయి. వాతావరణం చల్లగా ఉండటం వల్ల జుట్టుకు సరైన పోషణ లేకపోతే ఇంకాస్త పొడిబారే ప్రమాదం ఉంటుంది. కాబట్టి జుట్టుకు తేమ అందించే కండిషనర్లూ, షాంపూలు వాడాలి. అలాగే జుట్టు తడిగా ఉన్నప్పుడు ముడి వేసుకోకూడదు.

# బెండకాయలతో డయాబిటీస్ మాయం !



హైదరాబాద్ ,(ఏ.ఎం.ఎస్): బెండకాయలతో రకరకాలకూరలను తయారుచేసుకుని ఆస్వాదించడం ఎప్పటి నుంచో కొనసాగుతోంది. అయితే మనకు రుచిని ఇవ్వడమే కాకుండా ఆరోగ్యకరమైన ప్రయోజనాలను అందివ్వడంలో బెండకాయ అమోఘంగా పనిచేస్తుంది అని అంటున్నారు. బెండకాయలను తినడం వల్ల మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు అందడమే కాకుండా పలు అనారోగ్య సమస్యలు ఈ బెండకాయల వలన పరిష్కారం అవుతాయి. బెండకాయల్లో ప్రోటీన్, ఫైబర్, క్యాల్షియం, ఐరన్, జింక్ తదితర పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి మన శరీరానికి పోషణను అందిస్తాయి. బెండకాయల్లో సాల్యుబుల్ ఫైబర్స్ ఉంటాయి. ఇవి కడుపు నిండిన భావనను ఎక్కువ సేపు ఉండేలా చేస్తాయి. దీనితో ఆకలిని ఈ బెండకాయలు బాగా తగ్గించడం వలన బరువు తగ్గాలి అని కోరుకునే వారికి ఇది మంచి ఆహారం. బెండకాయల్లో పాలీఫినాల్స్, ఫ్లేవనాయిడ్స్ అనబడే యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి నీరసం, అలసట రాకుండా చూస్తాయి. ముఖ్యంగా డయాబెటిస్ ఉన్నవారికి బెండకాయలు చేసే మేలు అంతాఇంతా కాదు. బెండకాయలను తినడం వల్ల క్లోమగ్రంథిలో ఇన్సులిన్ ఎక్కువగా ఉత్పత్తి అవుతుంది. శరీరం ఇన్సులిన్ ను ఎక్కువగా గ్రహిస్తుంది. దీని వల్ల షుగర్ లెవల్స్ అదుపులో ఉంటాయి అని పరిశోధకులు తెలియచేస్తున్నారు. అంతేకాకుండా శరీరంలో ఉన్న కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గించేందుకు బెండకాయలు దోహదం చేస్తాయి. వీటిని తినడం వల్ల ట్రై గ్లిజరైడ్లు, చెడు కొలెస్ట్రాల్ తగ్గుతాయి. బెండకాయల్లో ఉండే విటమన్ కె ఎముకలను దృఢంగా చేస్తుంది. దీనికితోడు బెండకాయల్లో విటమిన్ ఎ పుష్కలంగా ఉన్నందున వాటిని తింటే శరీర రోగ నిరోధక వ్యవస్థ పటిష్టమవుతుంది అని వైద్యులు కూడ ఒప్పుకుంటున్నారు. ముఖ్యంగా ఈ బెండకాయలు వల్ల మనలను తరుచూ పీడించే గ్యాస్ సమస్యకు పరిష్కారం లభిస్తుంది. నిత్యం ఒత్తిడి ఆందోళనలతో సతమతమయ్యేవారు తమ ఆహారంలో బెండకాయలను చేర్చుకుంటే మానసిక ప్రశాంతత కలుగుతుంది అని అంటున్నారు. ఇలా ఎన్నో ప్రయోజనాలు కలిగి ఉన్న ఈ బెండకాయలను మనం రోజు తీసుకునే ఆహారంలో వీలైనంత ఎక్కువగా తీసుకోవడం అన్ని విధాల మంచిది.

# పొట్ట తగ్గించండిలా...!


హైదరాబాద్ ,(ఏ.ఎం.ఎస్): ఎక్కువగా తినడం, ఎక్కువసేపు కదలకుండా కూర్చోవడం వల్ల పొట్ట చుట్టూ కొవ్వు పేరుకుపోతుంది. మరి దాన్ని తగ్గించాలంటే తక్కువ ఆహారాన్ని ఎక్కువసార్లు తీసుకోవాలి. ముఖ్యంగా చిప్స్, వేపుళ్లూ, శీతలపానీయాల్లాంటివాటిని తగ్గించాలి. తాజా కాయగూరలూ, పండ్లకు ప్రాధాన్యం ఇవ్వాలి. వీటితోపాటూ ప్రతిరోజూ అరగంట సేపు వ్యాయామం తప్పనిసరి. టీనేజీ అమ్మాయిలతో పోలిస్తే మహిళల్లో అధిక బరువు తగ్గడానికి చాలా సమయం పడుతుంది. దీనికి కారణం వారిలో ముప్పయి ఏండ్లు దాటాక జీవక్రియల రేటు తగ్గిపోవడమే. దీనికి తోడు హార్మోన్ల అసమతౌల్యం కూడా ఓ కారణం. కాబట్టి ఈ పరిస్థితి ఎదురుకాక ముందే జాగ్రత్తలు తీసుకోవాలి. ఆఫీస్, ఇంటి వాతావరణం, పెరుగుతున్న పనిగంటలూ, అదనపు బాధ్యతలు... ఇవన్నీ సహజంగానే ఒత్తిడికి గురిచేస్తాయి. ఒత్తిడి వల్ల కూడా కొద్ది మంది ఎక్కువగా, కంటికి కనిపించినవన్నీ తినే స్తుంటారు. దాంతో బరువు పెరుగుతారు. కాబట్టి ఒత్తిడిని తగ్గించుకోవడానికి ప్రయ త్నించాలి. అందులో భాగంలో మీకు నచ్చిన ఏదైనా వ్యాపకం పెట్టుకోవచ్చు. నిద్రలేమి వల్ల కూడా బరువు పెరుగుతారు. నిద్ర తగ్గిపోవడం వల్ల అలసటగా, నీరసంగా ఉంటుంది. దాంతో తక్షణ శక్తి కోసం కాఫీ, టీలు ఎక్కువగా తాగుతారు. వీటినిలోని చక్కరతో కూడా కెలొరీలు పెరుగుతాయి. కాబట్టి వీటిని తగ్గించి ప్రతిరోజూ కంటినిండా నిద్రపోవడానికి ప్రయత్నించాలి.

# దోసకాయ పచ్చడి తయారీ విధానం...




హైదరాబాద్ ,(ఏ.ఎం.ఎస్):మన శరీరం 70 శాతం నీటితో నిండిఉంటుంది. శరీరానికి నీరు సమృద్ధిగా అందకపోతే డిహైడ్రేషన్‌కు గురి అయ్యేప్రమాదం ఉంది. నీరు అందుబాటులో లేనప్పుడు దోసకాయను తీసుకుంటే అది శరీరానికి కావలసిని నీటిని అందిస్తుంది. డీహైడ్రేషన్ వంటి సమస్యలను నివారిస్తుంది. ఇందులో అధిక నీరు, తక్కువ క్యాలరీలు ఉండడం వలన బరువు తగ్గాలనుకునే వారు దోసకాయను తమ డైట్‌లో చేర్చుకుంటే మంచిది. కావాలసిన పదార్థాలు:దోసకాయ – ఒకటిఎండుమిర్చి లేదా పచ్చిమిర్చి – ఆరుమినపప్పు – కొద్దిగాసెనగపప్పు – కొద్దిగానూనె – 2 స్పూన్స్పోపుదినుసులు – సరిపడా ఉప్పు – తగినంతవెల్లుల్లి రేకలు – ఆరుచింతపండు – సరిపడాతయారీ విధానం:ముందుగా దోసకాయకు చెక్కుతీసి ముక్కలుగా కట్ చేసుకోవాలి. ఆ తరువాత బాణలీని తీసుకుని నూనె వేసి వేడయ్యాకా ఎండుమిర్చి, మినపప్పు, సెనగపప్పు వేసి దోరగా వేపాలి. అవి వేగిన తరువాత వాటిని తీసివేసి అదే నూనెలో ముందుగా కట్ చేసుకున్న దోసకాయ ముక్కలను వేసి బాగా మగరనివ్వాలి. ఇక మిక్సీ జార్లో లేదా రోట్లో ముందుగా వేపిన ఆ మిశ్రమాన్ని వేసి అందులో ఉప్పు, వెల్లుల్లి, చింతపండు వేసి మెత్తగా గ్రైండ్ చేసుకోవాలి. ఇప్పుడు దోసముక్కలను వేసి గ్రైండ్ చేయాలి. చివరగా బాణలిలో నూనెవేసి పోపుదినుసులు, కరివేపాకు, వెల్లుల్లి వేసి వేగాక గ్రైండ్ చేసిన మిశ్రమాన్ని వేసి బాగా కలుపుకోవాలి. అంతే ఘుమఘుములాడే దోసకాయ పచ్చడి రెడీ.

# సేమ్యా కర్డ్ బాత్



హైదరాబాద్ ,(ఏ.ఎం.ఎస్): కావలసినవి: సేమ్యా: కప్పు, పెరుగు: 2 కప్పులు, కీరా తురుము: ముప్పావు కప్పు, పచ్చిమిర్చి: 3, మిరియాలు: టీస్పూను, జీడిపప్పు: పది, దానిమ్మగింజలు: అరకప్పు, కొత్తిమీర తురుము: 2 టేబుల్‌స్పూన్లు, నూనె: కొద్దిగా, ఉప్పు: సరిపడా, తాలింపుకోసం: ఆవాలు: అరటీస్పూను, జీలకర్ర: టీస్పూను, సెనగపప్పు: టీస్పూను, మినప్పప్పు: టీస్పూను, కరివేపాకు: రెండు రెబ్బలుతయారుచేసే విధానం: లి ముందుగా నీళ్లు మరిగించి అందులో సేమ్యా వేసి, తరవాత నీళ్లు వంపేయాలి. ఆపై చల్లని నీళ్లతో కడగాలి. సేమ్యా పొడిపొడిగా అవుతుంది. లి ఓ గిన్నెలో పెరుగు, కీరా తురుము, ఉప్పు వేసి బాగా కలపాలి. అందులోకి ఉడికించిన సేమ్యా వేసి కలిపి ఉంచాలి. లి చిన్న బాణలిలో టీస్పూను నూనె వేసి తాలింపుకోసం తీసుకున్నవన్నీ వేసి వేయించాలి. తరవాత పచ్చిమిర్చి, మిరియాలపొడి, జీడిపప్పు కూడా వేసి వేగనివ్వాలి. ఇప్పుడు దీన్ని పెరుగు మిశ్రమంలో కలపాలి. చివరగా దానిమ్మ గింజలు, కొత్తిమీర తురుము వేసి కలిపి అందించాలి.

# రాజ్మా, చిక్కుడు గింజల సూప్



హైదరాబాద్ ,(ఏ.ఎం.ఎస్): కావల్సినవి: రాజ్మా – కప్పు, చిక్కుడు గింజలు – కప్పు, టొమాటోలు– రెండు, ఎండుమిర్చి – రెండు, ఉల్లిపాయ– ఒకటి, నిమ్మరసం – రెండు చెంచాలు, వేయించిన జీలకర్ర పొడి – చెంచా, కొత్తిమీర తరుగు – రెండు చెంచాలు, నూనె– రెండు చెంచాలు, ఉప్పు– తగినంత.తయారీ: రాజ్మా గింజల్ని పన్నెండు గంటలపాటు నానబెట్టుకోవాలి. తరవాత ఉప్పు వేసి కుక్కర్‌లో చిక్కుడు గింజలతో సహా ఐదారు కూతలు వచ్చేవరకూ ఉడికించుకుని తీసుకోవాలి. చల్లారాక ఆ రెండింటినీ ముద్దలా చేసుకోవాలి. అడుగు మందంగా ఉన్న గిన్నెను పొయ్యిమీద పెట్టి నూనె వేయాలి. అది వేడయ్యాక ఎండుమిర్చీ, ఉల్లిపాయ, టొమాటో ముక్కలు వేసి వేయించాలి. అన్నీ బాగా వేగాక రాజ్మా ముద్ద, రెండు కప్పుల నీళ్లు పోసి చిక్కగా అయ్యేవరకూ ఉడికించుకోవాలి. తరవాత జీలకర్రపొడీ, నిమ్మరసం, మరికొంచెం ఉప్పు వేయాలి. ఇది కాస్త చిక్కగా అవుతున్నప్పుడు కొత్తిమీర తరుగు వేసి దింపేయాలి.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-1-12/45/1, P.H.C. Colony, Adilabad - 504001, Telangana. Editor : **SIRIKONDA AUGUSTIN . RNI No.: APTEL/2013/52694.** E-mail: voodayam2007@gmail.com, Cell : 9247698676, 7075458621. Telefax. No. 040-27678676.